ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 253 పేజీలు : 10+4 వెల : 6.50

రాజస్థాన్ ఎన్నికల తేదీని మార్చిన ఇసి
వ్యవసాయ పరిశోధన సంస్థకు స్వామినాథన్ పేరు 5లో

# సిపిలు, కలెక్టర్లపై 'ఎన్నికల' వేటు





## హైదరాబాద్ సిపి ఆనంద్, వరంగల్, నిజామాబాద్ పోలీసు కమిషనర్లు బదిలీ

**పలువురు ఎస్పీలు, ఉన్నతాధికారులకు స్థానచలనం**

**రవాణా కార్యదర్శి, ఎక్సైజ్ డైరెక్టర్, వాణిజ్యపన్నుల కమిషనర్ పైనా ఇసి వేటు**

**సిఎం వద్ద ఉన్న ఎక్సైజ్, వాణిజ్య పన్నుల శాఖలకు విడిగా ముఖ్య కార్యదర్శులు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్11:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ పలు జిల్లాల కలెక్టర్లు,పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో పాటు ఉన్నతాధికారులపై కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ వేటు వేసింది. ఇటీవల హైదరాబాద్‌లో సమీక్ష అనంతరం అధికారుల పనితీరు, వారిపై వచ్చిన పిరాదులు, గత అనుభవాలు,తదితరాలను దృష్టిలో పెట్టుకొని ఈసీ అధికారులను బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణలో పలువురు పలువురు ఐపిఎస్,ఐఎఎస్ అధికారులపై బదిలీ వేటు వేసింది. నలుగురు కలెక్టర్లు,13 మంది ఎస్పీలు, కమిషనర్లు బదిలీ అయ్యారు. రంగారెడ్డి కలెక్టర్ హరీశ్,మేడ్చల్ కలెక్టర్ అమోయ్‌కుమార్,యాదాద్రి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు బదిలీ అయ్యారు. హైదరాబాద్ సీపీ సీవి ఆనంద్, వరంగల్ సీపీ రంగనాథ్,నిజామాబాద్ సీపీ వి.సత్యనారాయణ బదిలీ అయ్యారు. బదిలీ అయిన13 మంది పోలీస్ అధికారుల్లో పాటు 9 జిల్లాల నాన్‌కేడర్ ఎస్పీలు కూడా ఉన్నారు. సంగారెడ్డి ఎస్పీ రమణకుమార్, కామారెడ్డి ఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, జగిత్యాల ఎస్పీ భాస్కర్, మహబూబ్‌నగర్ ఎస్పీ నర్సింహా, ≫2

## ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఆరని యుద్ధ జ్వాలలు

**మూడు వేలు దాటిన మృతులు**

**గాజా సరిహద్దుల్లోని దక్షిణ ఇజ్రాయెల్ తిరిగి స్వాధీనం చేసుకొన్న సైనిక బలగాలు**


గాజాలో శిథిలాలలో చిక్కుకున్న వారిని తరలిస్తున్న స్థానికులు

**జెరూసలేం, అక్టోబరు 11:** ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల మధ్య యుద్ధం ఐదో రోజుకు చేరుకుంది. ఇజ్రాయెల్ గాజాపై వైమానిక దాడులు కొనసాగిస్తోంది. ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ ఇజ్రాయెల్‌లో తన సభ్యులను సమీకరిస్తోంది. భారీ సైనిక సామగ్రితో పాటు రిజర్వ్ దళాలకు చెందిన మరింత మంది సభ్యులను కూడా పిలిపించారు. ఇజ్రాయెల్, హమాస్ ఉగ్రవాదుల యుద్ధంతో మరణించిన వారి సంఖ్య మూడు వేలు దాటినట్లు కొన్ని కథనాలు వెలువడ్డాయి. గాజా సరిహదుద్లఓ ఉన్న దక్షిణ ఇజ్రాయెల్‌ను తిరిగిస్వాధీనం చేసుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ప్రకటించింది. ఇజ్రాయెల్ రాత్రిపూట వైమానిక దాడులు గాజాలోని కిజాన్-అన్-నజ్జర్ పరిసరాల్లోని హమాస్ మిలిటరీ కమాండర్ మొహమ్మద్ దీఫ్ తండ్రి ఇంటిని లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ సైన్యం ఈ ప్రాంతంలోని అనేక ప్రాంతాలు, రహదారులపై నియంత్రణను చేపట్టింది. ఇజ్రాయెల్‌కు యునైటెడ్ స్టేట్స్ నుంచో ఆధునాతన' మందుగుండు సామగ్రితో మొదటి విమానం ఇజ్రాయెల్ నెవాటిమ్ ≫2



## జానారెడ్డికి బుజ్జగింపుల బాధ్యత

**హైదరాబాద్, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికల కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతోన్నది. అభ్యర్థుల ఎంపిక అత్యంత పకడ్బందిగా చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీకి కర్నాటక ఎన్నికల ఫలితాలు జోష్ నింపాయి. దీనితో కాంగ్రెస్ నుంచి పోటీ చేసే ఔత్సాహికుల సంఖ్య పెరిగింది. ఇతర పార్టీల నుంచి వలసలు రావడంతో పార్టీకి ఎన్నోఏళ్ళుగా సేవలు చేసేవారికి అవకాశా లు దక్కకుండాపోతున్నాయి. ≫2

# 'చేతి'లో టిక్కెట్ల కుంపట్లు!

**గాంధీభవన్ వద్ద ఆందోళనలు, నిరసనలు**

**అభ్యర్థుల జాబితా ప్రకటనకు ముందే అశాంతి**

**పిసిసి చీఫ్‌కు నిరసన సెగ**



**హైదరాబాద్, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా ఇంకా టికెట్ల గొడవ తేలడంలేదు. గాంధీభవన్ నివురుకప్పిన నిప్పులా వుంది. ప్యారాచూట్ నేతలకు టికెట్లు ఇస్తుండటంతో ఇన్నాళ్ళు పార్టీని నమ్ముకొని సేవలు చేసిన నేతలు కుతకుతలాడుతున్నారు. టికెట్ల కేటాయింపులో అన్యాయం చేయవద్దని గాంధీభవన్‌కు వచ్చి నిరసనలు చేసే కార్యక్రమాలు ఇప్పటి నుంచి మొదలు పెట్టారు. కాంగ్రెస్ బలంగా ఉన్న దక్షిణ తెలంగాణలోనే నియోజకవర్గం స్థాయిలో రెండు నుంచి మూడు గ్రూపులుగా విడిపోయి ఉప్పు నిప్పులా వ్యవహరిస్తున్నారు.ఏ గ్రూప్‌కు టికెట్టు వచ్చినా మరో గ్రూపు క్షేత్రస్థాయిలో సహకరించని పరిస్థితి నెలకొంది. గాంధీభవన్‌లో టిపిసిసి ఛీఫ్ రేవంత్ రెడ్డిని నాగం జనార్ధన్‌రెడ్డి వర్గీయులు అడ్డుకొని నిరసన తెలిపారు. నాగం జనార్ధన్‌రెడ్డికి టికెట్టు కేటాయించాలని కొత్తగా వచ్చిన వారికి ఇవొద్దని కార్యకర్తలు నినాదాలలతో గాంధీభవన్ మారుమ్రోగింది. నాగర్‌కర్నూల్, ఇబ్రహింపట్నం,కల్వకుర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో టికెట్ల పోరు వీధి పోరాటానికి దారితీసేలా చేస్తున్నది. కల్వకుర్తిలో ప్యారాచూట్ నేత ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయరెడ్డి రాకతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అసంతృప్తితో వున్నారు. నారాయణరెడ్డికి టికెట్టు ఇస్తారనే ప్రచారం జరగడంతో ఆయన అనుచరులు ప్రత్యామ్నయం ఆలోచన చేయాలని నాయకుడిపై ఒత్తిడి పెంచుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి బాగుపడటంతో ఈ అవకాశాలు అందిపుచ్చుకోవడానికి ఇతరపార్టీల నాయకులు రావడంతో వారికే టికెట్లు ప్రకటించడంతో పార్టీశ్రేణులు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు.

భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌లోని ఇబ్రహింపట్నం నియోజకవర్గంకు మర్రి నిరంజన్‌రెడ్డికి టికెట్టు ఇప్పించేందుకు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు. కానీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మల్‌రెడ్డి రంగారెడ్డికోసం తీవ్రంగా పట్టుబడుతున్నారు. ఈ విషయమై ఢిల్లీలో రేవంత్‌రెడ్డితో కోమటిరెడ్డి వెంకటరెడ్డి వాగ్వాదం పెట్టుకొని అలిగి వెళ్ళిపోయినట్లు తెలిసింది. నిరంజన్‌రెడ్డి నీకు టికెట్టుఖాయం నీపని నీవు చేసుకో అని కోమటిరెడ్డి భరోసా కూడా ఇచ్చారు. మరోవైపు ఇబ్రహింపట్నం నుంచి ఇద్దరు బిసి నేతలు కూడా టికెట్టు ఆశిస్తున్నారు. మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి తనకు తానుగా బరిలో నిలిచేది నేనే అని ప్రకటించుకున్నారు. కొందరు పార్టీనేతలు అపోహ సృష్టించడానికి దుష్ప్రచారం చేస్తున్నారని సిపిఐకి కేటాయించరని ఆయన గట్టిగా చెబుతున్నారు. మునుగోడు టికెట్టు కూడా ఎవరికి ఇచ్చినా అసంతృప్తి జ్వాల పెల్లుబికి వస్తుంది. గిరిజన సంఘాల జెఏసి ఖానాపూర్ ఇల్లందు టికెట్టు కావాలని ధర్నా చేశారు. గోషామహల్ టికెట్టు స్థానికేతరులకు ఇవ్వకూడదని ఆ నియోజకవర్గ కార్యకర్తలు ఇప్పటి నుంచే నిరసనలు మొదలు పెట్టారు.

## యువతకు వెలుగునిచ్చే 'మేరా యువ భారత్'

**కేంద్ర కేబినెట్ ఆమోదం: మంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడి**



**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** యువత నైపుణ్యాభివృద్ధి, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యంగా కొత్త కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. మేరా యువ భారత్ పేరిట ఒక స్వయంప్రతిపత్తి కలిగిన వేదిక ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. యువత నైపుణ్యాభివృద్ధికి ఒక డిజిటల్ వేదికను తీసుకురావడమే మై భారత్ ప్రాథమిక లక్ష్యమని అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. యువత తమకు కావాల్సి న అవకాశాలను పొందడంతో పాటు సుసంపన్న భారత్ ఏర్పాటుకు ప్రభుత్వానికి, పౌరులకు మధ్య వారధులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ వేదిక ద్వారా 15,29 మధ్య వయసు ఉన్నవారికి ప్రయెజనం చేకూరుతుందని మంత్రి తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా అక్టోబర్ 31న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. కేబినెట్ భేటీలో కొన్ని ఖనిజాలకు సంబంధించిన రాయల్టీ రేట్లను నిర్ణయించారు. లిథియం, నియోబియం ఖనిజాలకు 3 శాతం. అరుదుగా లభించే ఖ 1 శాతం చొప్పున రాయల్టీ విధించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మూడు ఖనిజాలకు దేశంలోనే తొలిసారిగా కేంద్రం వేలం నిర్వహించబోతోంది.

## సింగరేణి ఎన్నికలు వాయిదా

**డిసెంబరు 27న జరపాలని హైకోర్టు ఆదేశం**

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియ వాయిదా పడింది. డిప్యూటీ లేబర్ కమిషనర్ విడుదల చేసిన నోటిఫికేషన్ మేరకు ఈ నెల 28వ తేదీన గుర్తింపు సంఘానికి ఎన్నికలు జరగాల్సి ఉంది. దీనికి సంబంధించి ఇప్పటికే నామినేషన్లు, ఉపసంహారణల ప్రక్రియ ముగిసింది. అయితే అప్పటికేసింగరేణి యాజమాన్యం, కొన్ని కార్మిక సంఘాలు గుర్తింపు ≫2

## ఆదివాసీల ప్రగతికి ముమ్మర కృషి


బుధవారం సమ్మక్కసారలమ్మకు ప్రత్యేక పూజలు చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**వారి అభివృద్ధికి 10 శాతం రిజర్వేషన్లు**

**పర్యాటక కేంద్రాలుగా 5 ప్రాంతాలు**

**రామప్పకు యునెస్కో గుర్తింపుగా మరిన్ని నిధులు**

**అల్లూరి సీతారామరాజు ఉత్సవాలు భీమవరంలో నిర్వహణ: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి**

**మేడారం, ప్రభాతవార్త:** పేద ప్రజల కోసం ప్రగతి ఫలాలు అందించడం మోడీ పుణ్యమేనని తెలంగాణ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని కేంద్ర మంత్రి కిషన్ అన్నారు. బుధవారం మేడారాన్ని కిషన్‌రెడ్డి సందర్శించారు. బీజేపీ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎండోమెంట్ అధికారులు, పూజారులు ఘనస్వాగతం పలికారు. గద్దెల ప్రాంగణంలో జీవీ మొక్కను నాటారు. మండల కమిటీ అధ్యక్షుడు మల్లెల రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతరను తలపించే విధంగా పార్టీ శ్రేణులు, పార్టీ నాయకులు స్థానికులు రావడం జరిగింది. దీంతో గద్దెల ప్రాంతం అంతా నిండిపోయింది. బీజేపీశ్రేణులు అంతా మొక్కులు సమర్పించుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా నుండి తరలివచ్చిన ఆదివాసీ నాయకులు కిషన్‌రెడ్డి మేడారం రాక సందర్భంగా కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారని హర్షం వ్యక్తం చేశారు. ములుగు జిల్లాలోని ఐదు ప్రాంతాలు పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెందేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసిందన్నారు.తాడ్వాయి,దామెరవాయి, రామప్ప, భోగోత జలపాతం, మల్లూరుగుట్ట ఏరియాలను ≫2

## ప్రాణం తీసిన 10 రూపాయలు


సుధీర్ (ఫైల్)

**ఉపాధ్యాయుల ఉత్సాహమో, తల్లిదండ్రుల పేదరికమో...**

**ఉరితాడుకు వేలాడిన విద్యార్థి**

**చంద్రుగొండ, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో ఆరవ తరగతి చదువుతున్న ఓ పసిబాలుడు నోట్‌బుక్ కోసం పది రూపాయలు ఇవ్వాలని తల్లిని అడుగగా లేవు నాన్న సాయంత్రం ఇస్తాను అన్నందుకు పట్టుమని పదేళ్లు కూడా నిండని పసి బాలుడు ఉరేసుకొని మృతి చెందిన ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామానికి చెందిన కనీతి లక్ష్మణ్‌రావు కుమారిదంపతులకు సుధీర్ కుమార్, శివరాం ఉన్నారు. కాగా సుధీర్‌కుమార్ (10) బుధవారం ఉదయం ఇంట్లో ఉరేసుకొని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం... అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న సుధీర్‌కుమార్‌ను మరో రెండు రోజుల్లో దసరా సెలవులు ఇవ్వనున్న క్రమంలో విద్యార్థులకు హోంవర్కు ఇచ్చే దానిలో భాగంగా విద్యార్థులందరూ నోట్‌బుక్స్ సిద్దంగా చేసుకోవాల్సి ందిగా ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపినట్లు సమాచారం.దానిలోని భాగంగానే సుధీర్‌కుమార్ నోట్‌బుక్ కోసం మంగళవారం బడి నుంచి ఇంటికి వచ్చిన తర్వాత తాత కృష్ణయ్యను నోట్‌బుక్ కోసం మనవడు సుధీర్‌కుమార్ డబ్బులు ≫2

## భారీగా బంగారం, నగదు పట్టివేత


బుధవారం హైదరాబాద్‌లో మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు, ఇతర పోలీసు అధికారులు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబర్ 11, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహిస్తున్న తనిఖీలలో గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా బంగారం డబ్బు పట్టుబడినట్లు సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు బుధవారం రాత్రి దోమలగూడ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఉత్తర్వుల మేరకు వాహనాలు తనిఖీ చస్తుండగా బుధవారం సాయంత్రం బైబిల్‌హౌస్ వద్ద కియా కారును తనిఖీ చేస్తుండగా అందులో ప్రయాణిస్తున్న డి.శ్రీధర్ (52) అనే వ్యక్తి దగ్గర నుండి వంద గ్రాముల బిస్కెట్లు పది మొత్తం కిలో బరువు ఉండే బంగారం పట్టుకున్నారు. సికింద్రాబాద్ నుండి భైంసాకు ఈ బంగారాన్ని తరలించే క్రమంలో పట్టుకోవటం జరిగిందని, ఆ బంగారం విలువ దాదాపు 55 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. బంగారంకు సంబంధించి ఎలాంటి పత్రాలు ఆయన చూపించకపోవటంతో పోలీసులు స్వాధీనం చేసుకోవటం జరిగిందని, రేపు ఉదయం వరకు ఆ వ్యక్తి ఎలాంటి డాక్యుమెంట్లు చూపలేకపోతే ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ వారికి తృటినీ కోసం రాయటం జరుగుతుందని, అదేవిధంగా హైదరాబాద్ రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద ఎక్స్‌పెండించర్ అబ్జర్వర్స్ దృష్టికి తీసుకుపోవటం జరుగుతుందని, వారి ఆదేశాల ప్రకారం నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని వివరించారు. బంగారాన్ని పట్టుకోవటంలో మంచి వర్క్ చేసిన ఏసీపీ రవికుమార్, ఎస్‌హెచ్ఓ రవి కుమార్ లను ఆయన అభినందించారు.


హైదరాబాద్ చైతన్యపురిలో పోలీసులు పట్టుకున్న నగదు

నగదు పట్టివేత: ఎలక్షన్‌ల తనిఖీలలో భాగంగా బుధవారం సాయంత్రం హిమాయత్‌నగర్ వై జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పి. వెంకటరమణ అనే వ్యక్తి నుండి 1,75,000 రూపాయల నగదును గాంధీనగర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ డి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శ్రీచక్ర సిమెంట్స్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేసే ఆ వ్యక్తి ఆ నగదుకు సంబంధించి ఎలాంటి పత్రాలు చూపలేక పోవటం వల్ల నగదును స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు.



బుధవారం శ్రీనగర్‌లో సైనికుల గౌరవ వందనం స్వీకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# సిపిలు, కలెక్టర్లపై 'ఎన్నికల' వేటు

నాగర్‌కర్నూల్ ఎస్పీ మనోహర్, జోగులాంబ గద్వాల ఎస్పీ సృజన, నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎస్పీ చంద్రమోహన్,భూపాలపల్లి ఎస్పీ కరుణాకర్, సూర్యాపేట ఎస్పీ రాజేంద్రప్రసాద్ బదిలీకి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. రవాణాశాఖ కార్యదర్శి శ్రీనివాసరాజు, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ టికె శ్రీదేవి, ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ ముషారఫ్ అలీ బదిలీ అయ్యారు. అటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వద్ద ఉన్న ఎక్సైజ్,వాణిజ్య పన్నుల శాఖలకు విడిగా ముఖ్య కార్యదర్శులను నియమించాలని ఈసీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. బదిలీ అయిన అధికారులు వెంటనే తమ కింది వారికి బాధ్యతలు అప్పగించి విధుల నుంచి రిలీవ్ కావాలని స్పష్టం చేసింది. ఆయా స్థానాల్లో కొత్త అధికారుల నియామకం కోసం గురువారం సాయంత్రం 5 గంటల కల్లా ప్యానల్ పంపాలని ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఒక్క పోస్టుకు ముగ్గురు చొప్పున అధికారుల పేర్లను సీఈఓ ద్వారా ఈసీకి పంపాల్సి ఉంది. కాగా, అందులో ఒకరిని కేంద్ర ఎన్నికల సంఘం నియమిస్తుంది.
ఇటీవల రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు పలువురి పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ప్రతిపక్ష పార్టీలు కూడా కొందరు పోలీసు అధికారుల పనితీరును విమర్శిస్తూ వారిని మార్చాలని వినతిపత్రం సమర్పించిన విషయం తెలిసిందే. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున అధికారులను మార్చే అధికారం కమిషన్‌కు ఉంటుంది. ఈనేపథ్యంలో ఆరోపణలు వచ్చిన వారిపై ఈసీ బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో అక్టోబరు 3 నుంచి 5 వరకు ఎన్నికల కమిషన్ అధికారులు రాష్ట్రంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలపై సమీక్షించారు. పోలీస్ శాఖతో నిర్వహించిన సమావేశంలో కొందరు అధికారుల పనితీరుపై ఈసీ అధికారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇందులో ఎస్పీ స్థాయి అధికారులే ఎక్కువగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కొందరు ఎస్పీలకు స్థానచలనం కల్పిస్తూ ఈసీ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఎసిబి కోర్టు... ఫైబర్‌నెట్ కేసులో పిటి వారెంట్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఏసీబీ కోర్టులో ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌పై విచారణ గురువారానికి వాయిదా పడింది.బుధవారం ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌పై ఏసీబీ కోర్టులో సీఐడీ తరపు న్యాయవాది వివేకానంద సుదీర్ఘ వాదనలు వినిపించారు.ఈ కేసుకు సంబంధించిన వివరాలు,ఎందరిని అరెస్ట్ చేసారనే విషయాలను ఏసీబీ కోర్టు న్యాయమూర్తికి వివరించారు.చంద్రబాబును కోర్టుకు తీసుకుని రావాలని వాదించారు.ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు కోర్టు తెలియవలసి వుందన్నారు.చంద్రబాబు తరపు న్యాయవాదులు ప్రతివాదనలకు సిద్ధమయ్యారు.కాల్‌డేటా పిటిషన్‌పై తమ వాదనలు వినాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు ఏసీబీ కోర్టును అభ్యర్ధించారు.ఈ క్రమంలో పీటీ వారెంటుపై వాదనలు కొనసాగించేందుకు ఏసీబీ కోర్టు సమ్మతించింది.తదుపరి విచారణను గురువారం మధ్యాహ్నం 2.30గంటలకు వాయిదా వేసింది.

# రెండు పిటిషన్లపై మధ్యంతర ఆదేశం

### రెండు కేసుల్లో బెయిలు మంజూరు చేయకపోయినా చంద్రబాబును వెంటనే అరెస్టు చేయొద్దన్న హైకోర్టు

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టులో బుధవారం తాత్కలికంగా ఊరట లభించింది.ఇన్నర్‌రింగ్ రోడ్డు,అంగుళ్ళ కేసులో ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయకున్నా ఈ కేసుల్లో అరెస్ట్ చేయవద్దని తాత్కాలికంగా ఆదేశించింది.అంగుళ్ళ కేసులో 12వ తేది గురువారం వరకు అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది.ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులోను 16వ తేది వరకు అంటే వచ్చే సోమవారం వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశాలు జారీ చేసింది.ఈ రెండు కేసుల్లో ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చింది.అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు,అంగుళ్ళ కేసుల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అమరావతి ఇన్నర్ రింగ్‌రోడ్డు, అంగుళ్ళ కేసులో తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబునాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై బుధవారం విచారణ జరిగింది.ఈ రెండు కేసుల్లోను చంద్రబాబును అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోర్టు కోర్టును ఆయన తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్ కోరారు.ఈ కేసుల్లో విచారణకు సహకరిస్తామని న్యాయస్థానానికి శ్రీనివాస్ తెలిపారు.ఈ కేసులో అరెస్ట్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వకుంటే చంద్రబాబును రాజకీయ దురుద్దేశంతో సీఐడీ అదుపులోకి తీసుకునైఇ ఇబ్బంది పెట్టే అవకాశం ఉందని వాదించారు.తాము అన్ని విధాలు విచారణకు సహకరిస్తామని తెలిపారు.ఈ విషయంపై సీఐడీ, హోంశాఖతో మాట్లాడి తమకు చెప్పాలని హైకోర్టు అడ్వోకేట్ జనరల్‌ను కోరింది.విచారణను లంచ్‌బ్రేక్ తరువాతకు వాయిదా వేసింది.అనంతరం సీఐడీ తరపున ఏజీ శ్రీరామ్ మాట్లాడుతూ ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్ పెండింగ్‌లో ఉందని హైకోర్టుకు తెలిపారు.ఈ దశలో చంద్రబాబుకు ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోరారు.ఉభయ పక్షాల న్యాయవాదుల వాదనలు విన్న తరువాత అంగుళ్ళల కేసులో గురువారం వరకు,ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో ఈ నెల 16వ తేది వరకు అరెస్ట్ట చేయవద్దని హైకోర్టు ఆదేశించింది.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 299362
2nd Prize Rs.7000/- 08074
3rd Prize Rs.3500/-
02359 03270 20840 44813 50878
51473 52450 59165 85722 90010
4th Prize Rs.200/-
0279 3186 3518 3568 3773 4703 5240
6401 8105 8191
5th Prize Rs.100/-
1442 2131 3284 3306 6151 6765 7944
7962 9491 9495
6th Prize Rs.50/-
0040 1602 3555 4529 5694 7756 8932
0151 1697 3581 4682 5797 7826 8944
0184 1774 3621 4718 5892 7969 8984
0196 1903 3727 4738 5900 7976 8985
0322 1912 3782 4841 6123 8268 9212
0372 1942 3802 5016 6429 8330 9337
0419 1992 3806 5078 6538 8347 9442
0519 2007 3909 5152 6815 8504 9514
0634 2215 3989 5213 7049 8525 9569
0850 2216 4052 5407 7136 8543 9925
0854 2496 4225 5463 7201 8552
0990 2514 4320 5536 7294 8674
1222 2739 4358 5548 7330 8725
1286 2769 4458 5605 7344 8896
1580 2842 4517 5666 7416 8931

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 934844
2nd Prize Rs.7000/- 53187
3rd Prize Rs.3500/-
00495 08960 21803 27218 32997
33370 63347 91109 94877 98821
4th Prize Rs.200/-
0528 2201 2667 2785 3615 4560 4591
7563 9065 9625
5th Prize Rs.100/-
0230 4241 4777 5049 5568 6027 7753
7809 7821 9287
6th Prize Rs.50/-
0183 1320 2930 3897 5518 7273 8533
0239 1448 2945 4016 5584 7299 8676
0278 1734 3019 4166 6090 7548 8788
0375 1939 3078 4274 6179 7631 9056
0410 1986 3149 4351 6182 7665 9140
0437 2013 3233 4378 6456 7767 9210
0521 2097 3363 4497 6517 7856 9493
0583 2353 3394 4546 6780 7910 9802
0718 2420 3416 4600 6819 8052 9811
0825 2459 3425 4707 6839 8084 9983
0939 2484 3506 4845 6997 8160
0960 2538 3544 5103 7039 8314
0999 2590 3563 5379 7211 8342
1058 2658 3612 5448 7248 8460
1220 2847 3730 5517 7253 8511

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 311583
2nd Prize Rs.7000/- 05300
3rd Prize Rs.3500/-
11331 25883 42814 44616 56162
60579 60894 66276 84840 87253
4th Prize Rs.200/-
1138 1625 3250 3342 4456 5520 6342
8438 8471 8906
5th Prize Rs.100/-
3713 5125 5816 5878 6085 7095 7616
7933 8773 9099
6th Prize Rs.50/-
0298 2165 3131 4358 5765 7630 8990
0427 2256 3254 4424 5903 7667 9003
0465 2323 3257 4508 5908 7715 9018
0657 2363 3325 4607 6052 7780 9346
0742 2377 3386 4610 6166 7842 9513
0918 2428 3464 5030 6191 7955 9519
1057 2522 3516 5090 6405 8036 9732
1187 2555 3550 5149 6591 8159 9792
1470 2605 3722 5320 6934 8371 9924
1639 2700 3937 5393 7190 8380 9994
1799 2917 4002 5414 7201 8468
1932 2941 4009 5429 7307 8497
2087 2981 4068 5500 7466 8526
2088 3067 4183 5558 7564 8750
2155 3093 4224 5661 7609 8889

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 942627
2nd Prize Rs.7000/- 73031
3rd Prize Rs.3500/-
16801 18982 28978 33095 53830
58267 61514 66451 77737 92364
4th Prize Rs.200/-
0441 1329 1707 3426 6528 6656 7472
7702 9205 9648
5th Prize Rs.100/-
0115 2773 2991 3697 4322 7478 7991
8241 9226 9944
6th Prize Rs.50/-
0149 1937 3255 4677 6336 8091 9010
0280 2196 3326 4772 6522 8200 9160
0327 2316 3512 4923 6566 8211 9251
0598 2603 3517 5026 6595 8269 9343
0753 2610 3522 5073 6602 8423 9612
0865 2720 3826 5216 6766 8447 9738
1044 2727 3833 5464 6774 8499 9784
1249 2816 4016 5591 6790 8525 9948
1264 2823 4086 5807 6812 8569 9971
1380 2857 4183 5814 6947 8585 9981
1465 2877 4227 5954 7391 8733
1610 2984 4327 6016 7614 8762
1679 2994 4351 6076 7747 8919
1809 3030 4525 6179 7779 8939
1860 3161 4668 6218 7802 8984

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 649705
2nd Prize Rs.7000/- 80992
3rd Prize Rs.3500/-
22364 28783 29017 41995 49490
67743 77312 77549 87981 96425
4th Prize Rs.200/-
0393 0505 4919 6593 7192 7494 7713
8195 8254 9605
5th Prize Rs.100/-
0237 0655 0872 1805 1882 2864 3835
6360 7034 9200
6th Prize Rs.50/-
0006 1265 3093 4445 5783 7459 8743
0067 1409 3131 4541 6112 7632 9167
0070 1473 3531 4843 6197 7807 9283
0307 1483 3740 4874 6211 7931 9411
0403 1499 3833 4890 6303 7960 9473
0611 1753 3952 4977 6356 7980 9474
0773 1831 4008 5017 6523 8182 9513
0860 1912 4084 5043 6609 8388 9764
0864 1991 4090 5045 7114 8453 9920
0910 2098 4096 5092 7159 8477 9932
1067 2342 4114 5354 7173 8541
1200 2616 4127 5456 7194 8567
1230 2875 4207 5523 7199 8594
1244 3021 4264 5709 7264 8665
1247 3075 4375 5769 7269 8724

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 494638
2nd Prize Rs.7000/- 06778
3rd Prize Rs.3500/-
16966 25909 33119 33811 43606
49068 64224 71896 71996 84504
4th Prize Rs.200/-
0909 1255 3731 4153 5196 5681 6050
6281 7201 8111
5th Prize Rs.100/-
2325 3947 4017 5867 6320 6779 6858
7597 9145 9350
6th Prize Rs.50/-
0141 1279 2582 4125 5949 7702 9092
0152 1467 3037 4163 6392 7740 9100
0155 1516 3055 4181 6451 7777 9155
0170 1640 3103 4305 6494 7827 9399
0216 1828 3397 4345 6531 7946 9502
0263 1831 3398 4500 6670 8039 9595
0305 2035 3728 4537 6700 8101 9761
0393 2104 3733 4774 7007 8287 9839
0843 2123 3747 4832 7009 8414 9935
0855 2209 3804 4979 7021 8668 9938
0943 2218 3875 5129 7123 8764
1145 2332 3908 5482 7171 8815
1203 2337 3921 5591 7291 8827
1241 2512 4045 5620 7331 8933
1272 2565 4102 5819 7493 9083

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 895921
2nd Prize Rs.7000/- 07176
3rd Prize Rs.3500/-
20277 36960 52367 53300 63270
68896 70801 78454 79503 85953
4th Prize Rs.200/-
1540 2023 5546 5617 5657 5817 6058
6202 7402 8213
5th Prize Rs.100/-
0595 0902 6154 6250 6508 6816 6971
7752 9901 9950
6th Prize Rs.50/-
0116 2032 3561 4410 6604 8298 9363
0234 2105 3614 4835 6624 8303 9378
0321 2138 3634 4999 6691 8547 9416
0340 2201 3715 5151 6809 8584 9485
0521 2308 3737 5417 6842 8591 9549
0714 2408 3746 5481 6957 8597 9555
0723 2413 3764 5565 6969 8634 9591
0779 2480 3840 5594 7025 8644 9614
1020 2803 3849 5672 7523 8651 9723
1077 2831 3870 5710 7693 8739 9888
1224 3234 3972 5751 7903 8773
1467 3353 4260 6168 7915 8950
1625 3502 4304 6295 7917 8999
1690 3517 4348 6322 7930 9144
1730 3532 4380 6423 8103 9222

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 494848
2nd Prize Rs.7000/- 17408
3rd Prize Rs.3500/-
00245 05203 27350 36412 36832
38603 43194 73472 84575 86328
4th Prize Rs.200/-
1574 2009 3121 3533 3990 4094 5696
7161 7687 8036
5th Prize Rs.100/-
0878 1124 1670 3184 5227 5597 5785
6785 8555 8842
6th Prize Rs.50/-
0047 1859 3220 4635 6118 7978 8946
0107 1886 3341 4722 6165 8005 9079
0117 1952 3424 4812 6211 8008 9109
0141 1966 3438 4823 6335 8028 9253
0361 2012 3477 5154 6521 8029 9401
0484 2106 3645 5259 6611 8042 9626
0500 2190 3769 5349 6856 8280 9629
0601 2252 3770 5355 6939 8435 9831
0626 2741 3920 5370 7270 8483 9882
0770 2745 3923 5394 7362 8568 9902
0984 2790 4026 5770 7491 8606
1016 2859 4205 5771 7517 8709
1273 2940 4341 5917 7625 8851
1534 2966 4403 5979 7836 8853
1714 3001 4620 6022 7847 8861

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:11/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 925371
2nd Prize Rs.7000/- 42528
3rd Prize Rs.3500/-
04592 07561 13405 16885 35277
71348 76139 90480 97842 98561
4th Prize Rs.200/-
0379 1227 2608 3696 5044 5180 7331
8288 8666 8914
5th Prize Rs.100/-
2555 5943 6082 6446 6680 6977 7067
8325 8465 9766
6th Prize Rs.50/-
0132 2569 3344 4890 6467 7532 9001
0246 2622 3379 4926 6496 7551 9081
0288 2632 3408 5004 6582 7588 9226
1177 2730 3522 5296 6606 7767 9316
1207 2811 3587 5346 6615 7877 9564
1544 2866 3632 5350 6662 8151 9690
1715 2870 3676 5488 6705 8155 9789
1745 3014 4027 5554 6805 8177 9823
1820 3042 4212 5565 6819 8197 9824
1881 3094 4246 5649 6983 8672 9992
1921 3106 4359 5656 7014 8690
2174 3205 4495 5704 7266 8787
2249 3247 4704 5748 7372 8815
2342 3313 4751 5764 7377 8861
2510 3315 4809 6281 7400 8969

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 945142
2nd Prize Rs.7000/- 38749
3rd Prize Rs.3500/-
17035 32391 35060 42142 50248
64397 65867 68061 71754 90840
4th Prize Rs.200/-
1505 1764 1868 2477 2779 3294 4311
5222 7111 9083
5th Prize Rs.100/-
0425 1423 1469 2537 3832 4986 5239
5570 6202 9051
6th Prize Rs.50/-
0160 1448 3442 5042 5997 7672 9481
0174 1504 3765 5129 6003 7726 9553
0213 1560 3863 5134 6030 7937 9563
0510 1728 3880 5194 6412 8263 9657
0532 2004 4003 5325 6581 8329 9681
0548 2086 4223 5430 6708 8332 9764
0731 2177 4402 5440 6739 8592 9820
0918 2196 4445 5478 6817 8640 9930
1033 2478 4521 5510 6942 8729 9983
1072 2920 4625 5526 6950 8762 9990
1101 3039 4638 5597 7227 8807
1155 3104 4676 5834 7349 8812
1160 3108 4683 5881 7470 8845
1301 3119 4789 5903 7522 8882
1337 3436 4871 5954 7644 9250

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:11/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 449545
2nd Prize Rs.7000/- 73342
3rd Prize Rs.3500/-
16292 16498 38918 49902 51854
62488 73969 84627 84784 95222
4th Prize Rs.200/-
0017 3684 4093 4279 4355 5504 6622
6745 7025 7214
5th Prize Rs.100/-
0192 1243 3140 3397 4798 6362 6710
6722 8293 8611
6th Prize Rs.50/-
0003 1507 2850 3928 5774 7905 9278
0031 1608 3005 3950 5898 7999 9335
0086 1743 3123 3998 6170 8038 9597
0230 1759 3187 4191 6278 8063 9612
0328 1822 3230 4224 6398 8169 9741
0515 1828 3244 4374 6534 8372 9778
0528 1930 3329 4392 6828 8534 9813
0545 1954 3344 4402 7078 8562 9818
0592 2035 3355 4672 7111 8739 9836
0606 2216 3381 4674 7232 8740 9891
0707 2268 3486 4694 7467 8851
0789 2468 3553 4737 7725 8861
0823 2497 3707 5371 7745 8927
1090 2762 3773 5439 7786 9113
1290 2847 3786 5583 7790 9147

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 315432
2nd Prize Rs.7000/- 59156
3rd Prize Rs.3500/-
15138 26657 37764 48661 59576
61664 72377 83164 94469 94882
4th Prize Rs.200/-
2074 2163 2840 3017 3390 3540 4874
6392 8628 9581
5th Prize Rs.100/-
1354 2099 3548 4229 5294 5621 6298
7697 8328 8630
6th Prize Rs.50/-
0188 2244 3247 4731 6599 8378 9494
0190 2294 3276 4855 6697 8389 9587
0244 2330 3513 4997 6721 8550 9665
0245 2376 3541 5021 6762 8596 9681
0289 2429 3545 5108 6975 8613 9775
0336 2509 3663 5256 7079 8660 9798
0510 2589 3673 5328 7321 8677 9811
0535 2757 3835 5544 7579 8682 9875
0637 2866 4217 5636 7583 8751 9932
0872 2892 4330 5817 7586 8996 9984
1213 2980 4343 5870 7649 9160
1356 3008 4355 6053 7681 9175
1517 3022 4429 6346 7758 9188
1772 3120 4625 6406 8087 9229
1817 3240 4657 6586 8353 9231

# ఆదివాసీల ప్రగతికి ముమ్మర కృషి

టూరిజం మినిస్ట్రీ ప్రాంతంగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా ఎస్టీ జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్‌లను 10 శాతం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే రామప్పను యునెస్కో గుర్తించిన సందర్భంగా నిధులు మంజూరు చేసిందన్నారు. అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ఉత్సవాలను భీమవరంలో నిర్వహిస్తున్నట్లు హైద్రాబాద్‌లో గిరిజన మ్యూజియంను ఏర్పాటు చేసి జాతీయ, అంతర్జాతీయంగా పర్యాటకులు సందర్శిస్తారని అన్నారు. విద్యా, ఉపాధి రంగాలలో కేంద్రం అనేక రంగాలుగా ఆదివాసీల ప్రగతికి అభివృద్ధి చెందేందుకు కృషి చేసిందన్నారు.

**కేసిఆర్ పాలన .. మునిగే పడవ**

కేసిఆర్ పరిపాలన మునిగే పడవ వంటిదని కేంద్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్, మాజీ ఎంపీ గరికెపాటి మోహన్‌రావు మాట్లాడారు. బూటకపు వాగ్దానాలతో కేసిఆర్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని ఎద్దేవా చేశారు. ఎన్నికల బూచీని చూపించడంలో కేసిఆర్ మొనగాడని అన్నారు. అంతేకాకుండా కమలాపురం ఎపీ రెహాన్స్ మళ్ళీ తెచ్చేందుకు మోడీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, నిర్వాహకులతో చర్చలు జరిపించి అందుకు కావాల్సిన బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించే విధంగా చర్యలు తీసుకుందని అన్నారు. ఉగాది పండుగ లోగా ఫ్యాక్టరీను చేర్చేందుకు ముందడుగు వేసిందన్నారు. తెలంగాణ ప్రాంతంలో 17 ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసిందని, పిల్లలు చదువుకుని ప్రయోజకులు అవుతున్నారని అన్నారు. ములుగు జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయం నెలకొల్పేందుకు దీనితో ఆదివాసీలను విద్యలో బలోపేతం చేశాయని, మోడీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం కేంద్రం రూ.900ల కోట్ల నిధులను విడుదల చేసిందని, స్థలం పరిశీలించగానే పనులు మొదలు పెట్టేందుకు చొరవ చూపుతుందన్నారు. రాబోయే రోజుల్లో మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి పోరిక జగన్‌నాయక్, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి, జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పొందూరి నరేష్, జిల్లా కిసాన్‌మోర్చా కార్యదర్శి జంగా హనుమంతరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సిద్దబోయిన పాపారావు, జిల్లా నాయకులు బద్దపురం నరేష్, గొప్పస్వామి, చెంచు చిన్న, మల్లెల వెంకట్, మంగపేట, గోవిందరావుపేట, ఏటూరునాగారం, ములుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జానారెడ్డికి బుజ్జగింపుల బాధ్యత

దీనితో అవకాశాలు కోల్పోయిన వారిని బుజ్జగించడానికిఫోర్‌మెన్ కమి టిని జానారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ అధిష్ఠాం వేసింది. బుధవారం గాంధీభవన్‌లో జానారెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావుఠాక్రే, దీపాదాస్ మున్షి, మీ నాక్షి నటరాజన్‌లు సమావేశమైనారు. కాంగ్రెస్‌పార్టీ టికెట్ల ప్రకటన చేయగానే అసంతృప్తులను బుజ్జగించడానికి అనుసరించాల్సిన విధానం సమీక్షచేశారు. నియోజకవర్గాల వారిగి అసంతృప్తులను గుర్తించి అధికారంలోకి రాగానే వారికి ప్రత్యామ్నాయ కీలక పదవులపై స్పష్టమైన హామి ఇవ్వడం అదే విధంగా అదిష్ఠానంతో కూడా చెప్పించడి వారిని ఎన్నికల్లో తమ సహచరుడికి తోడ్పాటుగా వుండేలా ప్రేరేపించే విధానం చర్చించినారు.ప్రశాంతమైన వాతావర్ణంలో ఎన్నికల ప్రచారం చేసేందుకు అన్ని విధాలుగా ఈ ట్రబుల్ షూటర్ కమిటీ వ్యూహాలును రచించి ఆచరిస్తుంది. ఫోర్‌మెన్ కమిటీ సుమారు మూడు గంటలపాటు కొనసాగగా సభ్యులు చెప్పిన విషయాలను ఆయన అవగతం చేసుకొని అసంతృప్తుల బుజ్జగింపు పై జానారెడ్డి కీలకమైన సూచనలు కమిటీసభ్యులకు వివరించారు.

# సింగరేణి ఎన్నికలు వాయిదా

సంఘం ఎన్నికలను వాయదా వేయాలని హైకోర్టులో పిటీషన్లు వేశాయి. సింగిల్ జడ్జి బెంచ్ దీన్ని విచారించి సింగరేణిలో ఎన్నికలు జరపాల్సిందేనని ఆదేశించింది. దీన్ని సవాలు చేస్తూ సింగరేణి యాజమాన్యం డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో సింగరేణి ఎన్నికలను వాయిదా వేయాలంటూ సంస్థ యాజమాన్యం, కార్మిక సంఘాలు హైకోర్టును ఆశ్రయించాయి. అసెంబ్లీ ఎన్నిల నేపథ్యంలో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల్లో 43 వేల మంది కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం దాదాపు 700 మంది ఎన్నికల విధుల్లో అవసరం ఉంటుందని సింగరేణి యాజమాన్యం హైకోర్టుకు తెలిపింది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నందున ప్రభుత్వ సిబ్బంది దానికి సంబంధించిన విధుల్లో బిజీగా ఉంటారని, ఈ పరిస్థితుల్లో సింగరేణిలో గుర్తింపు సంఘానికి ఎన్నికలు నిర్వహించడం పెద్ద సమస్యగా తయారవుతుందని పేర్కొంది. వీటన్నింటిని పరిగణలోకి తీసుకున్న హైకోర్టు ధర్మాసనం డిసెంబరు 27న సింగరేణి గుర్తింపు సంఘానికి ఎన్నికల పోలింగ్ నిర్వహించాలని లేబర్ అధికారులను ఆదేశించింది. ఇందు కోసం నవంబరు 30వ తేదీన ఓటర్ల జాబితాను విడుదల చేయాలని స్పష్టం చేసింది.



జయ్ ప్రకాశ్ నారాయణ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పించేందుకు బుధవారం లక్నోలో జయ్‌ప్రకాశ్ నారాయణ్ ఇంటర్నేషనల్ సెంటర్ లోకి వెళ్లేందుకు గేటు దూకుతున్న అఖిలేశ్ యాదవ్

# ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఆరని యుద్ధ జ్వాలలు

వైమానిక స్థావరంలో దిగినట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ ధృవీకరించింది. యుఎస్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే స్పష్టం చేసింది. బైడెన్ హమాస్ దాడులను' పూర్తి దుర్మార్గపు చర్య' అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నాడు. అవసరమైన అదనపు ఆస్తులను తరలించడానికి మేము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గోలన్ హైట్స్ ప్రాంతంలో రాకెట్లు పేల్చిన తర్వాత ఇజ్రాయెల్ సైన్యం సిరియాలో షెల్లింగ్ దాడి కూడా ప్రారంభించింది. సిరియా భూభాగం నుంచి పాలస్తీనా వర్గం రాకెట్ దాడి చేసిందని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమన్ రైట్స్ పేర్కొంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఇజ్రాయెల్, గాజాలో పౌర మరణాలలో' విపత్తు పెరుగుదల' పట్ల ఆందోళన చెందుతున్నారు. ఇజ్రాయెల్, పాలస్తీనియన్ల మధ్య యుద్ధానికి అమెరికానే కారణమని పుతిన్ ఆరోపించారు.

**ఇజ్రాయెల్‌పై ముప్పేట దాడి..పోరాడుతున్న ఐడిఎఫ్**

ఇజ్రాయెల్ తాజాగా ముప్పేట దాడులను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా గాజా వైపు నుంచి హమాస్ దాడి చేస్తుండగా, మరో రెండు దిశల నుంచి లెబనాన్, సిరియా నుంచి దాడులు మొదలైనట్లు తెలుస్తోంది. వాస్తవానికి హమాస్ దాడి మొదలుపెట్టిన రెండో రోజే లెబనాన్ భూభాగం నుంచి కూడా దాడులు మొదలయ్యాయి. ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా రాకెట్లను ప్రయోగించింది. కానీ తాజాగా ఇజ్రాయెల్ పోస్టులపై లెబనాన్ చెందిన ఈ గ్రూపు యాంటీ ట్యాంక్ క్షిపణిని పేల్చేసింది. దీంతో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయని రక్షణ రంగ నిపుణులు భయపడుతున్నారు. ఈ రెండు దేశాల మధ్య 2006లో తీవ్ర స్థాయిలో పోరు జరిగింది. హెజ్బొల్లా-ఇజ్రాయెల్ సేనలు తీవ్ర స్థాయిలో తలబడ్డాయి. తాజాగా తమ ఆయుధ నిల్వలు ఏ స్థాయిలో ఉంటాయో అంచనా వేయలేరని హెజ్బొల్లా హెచ్చరించింది. మరోవైపు సిరియా నుంచి కూడా ఇజ్రాయెల్‌పై దాడులు మొదలయ్యాయి. తాజాగా శతఘ్ని దాడులు జరుగుతున్నట్లు ఇజ్రాయెల్ సైన్యం చెబుతోంది. ముఖ్యంగా సిరియా నుంచి మోర్టార్లు, శతఘ్ని గుండ్లు వాడుతున్నట్లు తెలుస్తోంది. 1967లో ఇజ్రాయెల్ గోలన్ హైట్స్‌ను స్వాధీనం చేసుకొన్న నాటి నుంచి ఈ రెండు దేశాలతో వివాదం తీవ్రమైంది.

# ఓటుకు కోట్లు కేసు 'సుప్రీం'లో వాయిదా

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఓటుకు కోట్లు కేసును సీబీఐకి అప్పగించాలని,ఏపీ విపక్షనేత చంద్రబాబును నిందితునిగా చేర్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణను భారత అత్యున్నత న్యాయస్థానం(సుప్రీంకోర్టు) వాయిదా వేసింది.2017లో తెలంగాణాలో ఎంఎల్‌సీ ఎన్నికల్లో తమ అభ్యర్ధిగా మద్దతుగా అప్పటి టీడీపీ నేత రెవంత్‌రెడ్డి ద్వారా చంద్రబాబు ఆంగ్లో ఇండియన్ ఎంఎల్‌ఏను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారనే అభియోగం ఉంది. ఈ కేసులో తమకు అనుకూల రీతిలో ఓటు వేస్తే రూ.కోట్లు ఇస్తామని ఆంగ్లో ఇండియన్ ఎంఎల్‌ఏ ఆరోపణ,ఇందుకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్ అప్పట్లో సంచలనం సృష్టించింది.ఈ కేసును తెలంగాణా ఏసీబీ నుంచి సీబీఐకి బదిలీ చేయాలని, చంద్రబాబును నిందితునిగా చేర్చాలంటూ ఎపికి చెందిన అధికార పార్టీ ఎంఎల్‌ఏ ఆళ్ళ రామకృష్ణారెడ్డి సుప్రీం కోర్టు ఆశ్రయించారు.బుధవారం ఈ కేసు విచారణ సందర్భంలో చంద్రబాబు తరపున వాదించే కీలక న్యాయవాది సిద్దార్ధ లూథ్రా అందుబాటులో లేరని,మరో నాలుగువారాలు కేసును వాయిదా వేయాలని అభ్యర్ధనను ఆయన న్యాయవాది సుప్రీం కోర్టును కోరారు.

## వారం - వర్జ్యం

తేది : 12-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
త్రయోదశి రా.7.53
పుబ్బ ఉ.11.36, వ.రా.7.34-9.20,
దు.ఉ.9.56-10.43,
2) మ.2.39-3.26
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** శతృవర్గం బలహీనతలు తెలుసుకుని నేర్పుగా వ్యవహరిస్తారు. పనులు పూర్తి.

**వృషభం :** ఆధ్యాత్మిక ప్రసంగాల పట్ల ఆకర్షితులు అవుతారు. నిదానమే ప్రధానమన్న సూక్తిని గుర్తుంచుకోండి.

**మిథునం :** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఇంటాబయటా మీదే పై చేయిగా ఉంటుంది.

**కర్కాటకం :** ఇరుగుపొరుగు వారితో వివాదాలు తప్పకపోవచ్చు. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి.

**సింహం :** గతంలో మీకు సానుకూల పడని వ్యవహారాలు నేడు సానుకూల పడతాయి. వస్తులాభం.

**కన్య :** రక్త సంబంధీకుల వలన సహాయం లభిస్తుంది. స్థిరాస్తుల వివాదాలు ఓ కొలిక్కి వస్తాయి.

**తుల :** జీవితభాగస్వామితో స్వల్ప విభేదాలు సూచిస్తున్నాయి. వాహన సౌఖ్యం పొందుతారు.

**వృశ్చికం :** గతంలో మీరిచ్చిన ఋణాలు వసూలు అవుతాయి. నిష్కారణ భయం వేధిస్తుంది.

**ధనుస్సు :** శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువగా ఉన్నట్లు తోస్తుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం :** ఆర్థిక పరిస్థితి అనుకూలం. కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు పొందుతారు.

**కుంభం :** చెల్లించవలసిన డబ్బుకై వత్తిడి అధికమవుతుంది. నూతన విద్యావకాశాలు.

**మీనం :** మధ్యవర్తిగా ఉండి మాట్లాడేదానికన్నా మాట్లాడక పోవటం చెప్పదగిన సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ప్రాణం తీసిన 10 రూపాయలు

అడిగినట్లు కృష్ణయ్య తెలిపాడు. రేపు ఇస్తామని చెప్పాడు. మరునాడు అనగా బుధవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో తమ తల్లిని కుమారుడు నోట్ బుక్ కోసం పది రూపాయలు కావాలంటూ అడగటంతో ఆ కుటుంబం కదు పేదరికంలో ఉండటంతో ఇప్పుడు లేవన్న సాయంత్రం ఇస్తానని తల్లి చెప్పి పక్కింటికి వెళ్లి వచ్చే సరికి ఇంట్లో ఉరేసుకొని వేలాడుతున్న అన్నను చూసిన తమ్ముడు శివరాం వెంటనే తల్లికి తెలపడంతో తల్లి వెళ్లి ఉరి తొలగించి భర్త లక్ష్మణ్‌తో హుటాహుటిన చంద్రుగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సుధీర్‌కుమార్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులను వివరణ కోరగా... సుధీర్‌కుమార్ పాఠశాలలో వచ్చిన మాకు గ్రామంలో మృతి చెందినట్లు తెలిపారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయని, మరో రెండు రోజుల్లో దసరా సెలవులు వస్తున్నాయని, విద్యార్థులందరికీ నోట్‌బుక్స్ కావాలని చెప్పలేదంటూ బుకాయిస్తున్నారు. సుధీర్‌కుమార్ క్లాస్ మెంట్ స్నేహితుడు కన్నయ్య మాత్రం నోట్‌బుక్ కోసం వాళ్ల అమ్మని డబ్బులు అడిగినట్లు చెప్తున్నారు. అదేవిధంగా గ్రామంలో మరికొందరు కూడా నోట్‌బుక్ కోసమే తల్లిని డబ్బులు అడిగినట్లు తెలుపుతున్నారు. ఏది ఏమైనా ఉపాధ్యాయుల అత్యుత్సాహమో లేక తల్లిదండ్రుల పేదరికమో తెలియదు కానీ పట్టుమని పది సంవత్సరాలు కూడా నిండని ఆ పసి బాలుడు మనసుకు ఎంత కష్టం అనిపించిందో తెలియదు కానీ మృతి చెందిన ఘటన మండల ప్రజలందరినీ కలచి వేసింది. తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

## కెటిఆర్‌పై కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు

**హైదారబాద్, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోపాటు ఇతర పార్టీల నుంచి డబ్బులు తీసుకోవాలని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రజలను ప్రోత్సహిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు చార్టెడ్అకౌంట్ వేణుగోపాలస్వామి కేంద్ర ఎన్నికల సంఘంకు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఇటీవల బహిరంగ సభల్లో మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు అనేక కుంభకోణాలకు పాల్పడి డబ్బులు సంపాదించారని వాటితో ఓట్లు కొనాలను కుంటున్నారని కెటిఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన డబ్బులిస్తే తీసుకొవాలని ఓటు మాత్రం కారు గుర్తుకే వేయాలని ఓటర్లకు సూచించారు. కెటిఆర్ డబ్బులు తీసుకొని ఓటు వేయాలని ప్రజలను ప్రలోభపెడుతున్నారంటూ సీనియర్ నేత వేణుగోపాల స్వామి సిఈసి ఫిర్యాదు చేశారు. కెటిఆర్ వ్యాఖ్యలు ఎన్నికల నియమావళికి విరుద్దంగా వున్నాయని మూడు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే రిట్‌పి టీషన్ వేస్తామని ఆయన హెచ్చరించారు.


## హనుమంత డాలర్లు పంపిణీ చేసిన టిటిడి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 11 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో టిటిడి వారు తయారు చేసిన హనుమాన్,వెంకటేశ్వరస్వామి డాలర్లను భక్తుడు చేజర్ల హరికృష్ణసారధ్యంలో అందించారు. టిటిడి ధార్మిక పరిషత్ సారధ్యంలో పలు ధార్మిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలను చేపట్టి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్త చేజర్ల హరికృష్ణ ధార్మికతతో ప్రచారం నిర్వహిస్తున్నారు. హనుమాన్ చాలీసా పుస్తకం కరపత్రం, డాలర్‌ను భక్తులకు అందిస్తున్నారు. పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారికి కూడా అందిస్తూ విస్తృత ప్రచారంలో తానూ భాగస్వామి అయ్యారు. బుధవారం శ్రీకాళహస్తికి సమీపంలోని జ్ఞానమ్మకండ్రిగకు చెందిన యువకుడు సుధాకర్‌రెడ్డికి డాలర్‌ను అందించారు.

## నేడు ఎపి వ్యాప్తంగా 5లక్షల ఇళ్లు గృహాప్రవేశానికి శ్రీకారం

### - సామర్లకోట నుండి సిఎం జగన్ ప్రారంభం
### - సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** పేదింటి ఆడపడుచులు సొంత ఇంటి కల సాకారం చేసే బృహత్తర కార్యక్రమాన్ని గురువారం కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజకవర్గం సామర్లకోట పురపాలక సంఘం ఈటీసీ జగనన్న కాలనీలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి శ్రీకారం చుట్టనున్నారని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. నవరత్నాలు పెద్దలందరికీ ఇళ్ళు పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 5లక్షల పైన గృహాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని సామూహిక గృహప్రవేశ కార్య క్రమానికి ఈనెల 12న గురువారం సీఎం సామర్లకోట పర్యటన నేపథ్యంలో బుధవారం రాష్ట్ర



హౌసింగ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి పర్యటన సమన్వయకర్త తలశిల రఘురామ్, హౌసింగ్ జేఎండి శివప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ .సతీష్‌కుమార్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు జగనన్నకు చెబుదాం శిబిరం ఏర్పాటు, హెలిప్యాడ్, ఈటీసీ, జగనన్న కాలనీ, సభా వేదిక వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా రాష్ట్ర డిఐజీ అశోక్ కుమార్, ముఖ్యమంత్రి సెక్యూరిటీ సిబ్బంది పర్య వేక్షణలో జిల్లా ఎస్పి ఎస్. సతీష్‌కుమార్ ముఖ్యమంత్రి కాన్వాయ్‌కి సంబంధించిన ట్రైల్ రన్‌ను హెలిప్యాడ్ నుంచి ఈటీవీ జగనన్న కాలనీలో గృహ సముదాయాలు ప్రారంభం, ఫోటో స్టాల్స్ సందర్శన, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహావిష్కరణ అనంతరం సభా వేదికకు, అక్కడ నుంచి హెలిప్యాడ్ వరకు కాన్వాయ్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పి.శ్రీనివాసు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జే. నరసింహ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ ఎ.రమణారెడ్డి, కాకినాడ,పెద్దాపురం ఆర్డీఓలు ఎన్‌వివి సత్యనారాయణ, జే.సీతారామా రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై సిటీ పోలీసు అధికారులకు కొత్వాల్ దిశా నిర్దేశం



కమాండ్ కంట్రోల్‌లో వీడియో కాన్ఫరెపన్స్‌లో పాల్గొన్న కొత్వాల్ ఆనంద్. చిత్రంలో శాంతి భద్రతల అదనపు కమిషనర్ విక్రం సింగ్ మాన్, ఎస్‌బి అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్ ఉన్నారు.

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 30వ తేదీన ఎన్నికలు జరగనుండడం, దీనికి సంబంధించి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో శాంతి భద్రతల పర్యవేక్షణ, ఎన్నికల విధుల నిర్వహణ సహా ఇత ర అంశాలకు సంబంధించి సిటీ కొత్వాల్ ఆనంద్ క్షేత్రస్థాయిలో వున్న ఎసిపిలు, ఇన్‌స్పెక్టర్లకు వీడియో కా న్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి నివేదికలను రూపొందించడం, పోలీసు బ లగాల మొహరింపు వారికి సమగ్ర శిక్షణ, వివరాల ను తెలపడం వంటి అంశాల గురించి ఆనంద్ అధికారులకు కూలంకుశంగా తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకు ఆకస్మిక తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాని ఆయన ఆదేశించారు. దీంతో పాటు డిసిపిలు, ఎసిపిలు నోడల్ ఎసిపిలు వారి వారి స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి అందరు ఎన్నికల నిబంధనలు పా టించేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. తమ తమ కార్యాల యాలలో 24 గంటల పాటు సిబ్బంది అందు బాటులో వుండేలా ప్రత్యేక సెల్‌లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదనంగా, పాక్షికంగా తమ పరిధుల్లో వచ్చే పోలింగ్ స్టేషన్లలలో విధుల నిర్వహణ సవ్యంగా వుండేందుకు పొరుగు కమిషనరేట్ల అధికారులతో సమన్వ యం చేసుకోవాలని కమిషనర్ సూచించారు. ఎన్నికల వేళ అక్రమ నగదు, మద్యం, మాదకద్రవాద్యులు లేదా ఇతర ప్రలోభాలకు సంబంధించిన ఏ సంఘటన అయినా క ఠిన ఒగా వ్యవహారించాలని ఆనంద్ ఆదేశించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజకీయ పార్టీలు ఎదురెదురుగా తారాసపడకుండా జాగ్రత్త వహించాలని ఆయన కో రారు. ఇందుకు సంబంధించి ముందుగానే రూట్‌మ్యాప్‌ను తయారు చేసుకుని ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆయన ఆదేశించారు. లైసెన్స్ ఆయుధాలను వెంటనే స్వాధీ నం చేసుకోవాలని, ఎన్నికలు ముగిసే వరకు కొత్త లైసెన్స్ లను ఎవరికీ ఇవ్వరాదని కమిషనర్ ఆదేశించారు. స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు తమ తనిఖీలను ముమ్మరం చేయాలని ఆయన కోరారు. ఇం టిగ్రేటెడ్ ఇంటర్ కమిషనరేట్ చెక్‌పోస్టుల సంఖ్యను 11 నుంచి 18కి పె ంచనున్నట్లు ఆయన తెలిపారు. నాన్ బెయిలబుల్ వారంట్లను వెంటనే అమలు చేయాలని, హవాలా నగదు తరలింపుపై నిరంతరం నిఘా వుంచాలని, సమస్యలు సృష్టిం చే వీలున్న వ్యక్తులపై నిఘా వుంచాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు కమిషనర్ విక్రం సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచి అదనపు పో లీసు కమిషనర్ విశ్వప్రసాద్ తదితరులు కమాండ్ కంట్రోల్ రూం నుంచి పాల్గొనగా ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబుతో పాటు హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపి శ్రీనివాసులు వారి కార్యాలయాల నుంచి పాల్గొన్నారు.

## పండుగల వేళ..నేతల ప్రచార జోరు

### దసరా వేడుకల నిర్వహణ ఖర్చు మాదేనంటూ హామీలు
### స్థానికంగా ఓట్లు వేయించే బాధ్యత మీదేనంటూ స్పష్టీకరణ
### ప్రజల్లో గుర్తింపు పొందేందుకు నేతల పాట్లు

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** తెలంగాణలో ఎన్నికల సీజన్ రాజకీయ పార్టీల నేతలకు బాగా కలిసి వచ్చింది. సందర్భం ఏదైనా సరే ఎన్నికల ప్రచారమే లక్ష్యంగా నేతలు ముందుకు సాగుతున్నారు. రాష్ట్రంలో మూడు నెలల ముందు నుంచే ఎన్నికల హడావుడి మొదలైంది. ఇటీవల ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కాక ముందే రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నేతలు తమ నియోజకవర్గాల్లోని నిర్వహణ కమిటీలను తమ అనుచరుల ద్వారా తమ సొంత ఖర్చులతో విగ్రహాలను పంపిణీ చేశారు. ముఖ్యంగా అప్పటికే అధికార బీఆర్‌ఎస్ పార్టీ దాదాపు తమ అభ్యర్థులందరినీ ప్రకటించింది. దీంతో అభ్యర్థులు నియోజక వర్గ వ్యాప్తంగా ప్రత్యేక పూజల పేరుతో అన్ని ప్రాంతాల్లో పర్యటించి ఓటర్ల దృష్టిని ఆకర్శించేందుకు తమ వంతు ప్రయత్నాలు సాగించారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసిన రోజైతే కొందరు నేతలు ఏకంగా తమ పేరు, పార్టీ పేరుతో బ్యానర్లు ఏర్పాటు చేయించారు. ఇలా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను సాధ్యమైనంత ఎక్కువగా తమ ఎన్నికల ప్రచారానికి విజయవంతంగా ఉపయోగించుకున్నారు. ఇక గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఇటీవలే ముగియగా మరో నాలుగు రోజుల్లో దసరా నవరాత్రి ఉత్సవాలు కూడా ప్రారంభం కానున్నాయి. తాజాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ కూడా వెలువడటంతో దుర్గామాత మండపాల నిర్వహణ కమిటీల నిర్వాహకులతో అన్ని ప్రధాన పార్టీల నాయకులు సంప్రదింపులు జరుపుతున్నారు. ఆయా కమిటీల నిర్వాహకులు విగ్రహాల కొనుగోలుకు ఎంత అడిగితే అంత మొత్తాన్ని ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల గణేశ్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన మండపాలలోనే అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేస్తుండగా, 9 రోజుల పాటు జరిగే అమ్మవారి ఉత్సవాల సందర్భంగా యువతను ఆకట్టుకునేందుకు తమ వంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కమిటీలకు స్థానిక ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి తమకు టికెట్ ఖాయమని భావిస్తున్న నేతలు కూడా ఉత్సవాలకు సరిపడా నిధులు ఇస్తామనీ, ఘనంగా ఏర్పాట్లు చేయాలని సూచిస్తున్నారు. అభ్యర్థులు తమ నియోజకవర్గాలలో దసరా ఉత్సవాల నిర్వహణకు ఒక్కో మండపానికి రూ.10 వేలు మొదలుకుని 25 వేల వరకూ విరాళంగా ఇవ్వడానికి సైతం వెనుకాడటం లేదు. ప్రతీ రోజూ బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తూ ఉత్సవాల నిర్వాహకులకు పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇస్తున్నారు. ఇక ఎన్నికల పేరుతో ఉత్సవాల నిర్వహణకు అయ్యే వ్యయం మొత్తాన్ని భరించేందుకు ముందుకు వస్తున్న నేతలు తమ గురించి స్థానికంగా ప్రచారం చేయాలనే నిబంధనను సైతం కమిటీల ముందు పెడుతున్నారు. ఎప్పటికప్పుడు తమ నియోజకవర్గంలో ప్రజలు తమ గురించి, పార్టీ గురించి ఏ విధమైన అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ? పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థి అయితే తనకు విజయావకాశాలు ఏమాత్రం ఉన్నాయి ? అని స్థానిక కమిటీల ద్వారా ఆరా తీస్తున్నారు. ఒకవేళ తన అభ్యర్థిత్వం పట్ల లేదా పార్టీ పట్ల ఏదైనా వ్యతిరేకత ఉన్నట్లు ఫీడ్‌బ్యాక్ వెంటనే సరిదిద్దుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు, టికెట్లు ఆశిస్తున్న నేతలు తమ పేరు నియోజకవర్గంలో ఎంతగా ప్రచారం జరిగితే అధిష్టానం తమ ప్రయత్నాలను గుర్తించి టికెట్ ఇచ్చేందుకు అంతగా అవకాశం ఉంటుందన్న ఆశతో ఎక్కడా తగ్గకుండా తమ వంతు ప్రయత్నాలు సాగిస్తున్నారు.

## ధరణి డొల్లతనం భూబకాసురులకు వరం

### రూ.1000 కోట్ల భూమి రియల్టర్ల పరం, నిరుపయోగంగా మారిన బదలీ నిరోధక(పిఓబి) చట్టం

**హైదరాబాద్, అక్టోబర్ 11,ప్రభాతవార్త :** దొంగలు దొంగలు వూళ్లు పంచుకున్నట్లు అధికారులు రియల్టర్లు కలిసి ప్రభుత్వ భూమలు పంచుకొంటున్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల వేడి గత కొద్దినెలలుగా రాజుకుంటుండటంతో రాజకీయపార్టీల దృష్టిఎన్నికలపై వుంటే అధికారులు రియల్టర్లు సందెట్లో సడేమీయాలా సర్కార్ భూములను ప్రైవేట్ భూములుగా రికార్డుల్లో మార్చేస్తున్నారు. ధరణి డొల్లతనం భూబకాసురులకు వరంగా మారింది. హైదారాబాద్ మహానగరం పరిధిలోని శంషాబాద్ సమీపంలో సుమారు వెయ్యికోట్ల రూపాయల విలువచేసే 150 ఎకరాల భూమి రికార్డులు మార్చిన కుంభకోణం వెలుగులోకి వచ్చింది. శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ శివారులో సర్వేనెంబర్ 99 నుంచి 117 వరకు 190 ఎకాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. 1998లో అప్పటి రాష్ట్రప్రభుత్వం గ్రామానికి చెందిన 103 మంది పేద రైతులకు మూడు నుంచి ఆరు ఎకరాల వరకు గరిష్టంగా పంపిణీ చేసింది. ఈ భూములు శంషాబాద్ విమానశ్రయం, ఔటర్ రింగ్‌రోడ్ సమీపంలో ఉండటంతో ధర కూడా ఇటీవల కోట్ల రూపాయలుగా పెరిగింది. ఎకరాకు కనీసం 7నుంచి 8 కోట్ల రూపాయలు వుంటుందని స్థానికుల అభిప్రాయం. దీనితో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు రైతులకు డబ్బులు ఎరచూపి ఆ భూములు కొనుగోలు చేశారు. మరికొంత మందిని బెదిరించి భూముల్లో పాగా వేశారు. అంతే కాదు రికార్డులు మార్పులు చేసి గుట్టుగా వారిపేర భూములు రాయించుకున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పెద్దగోల్కొండకు చెందిన ఓ మహిళ తనకు ఇరువైఐదేళ్ళ క్రితం ప్రభుత్వం ఇచ్చిన భూమిని అవసరాల నిమిత్తం విక్రయించడానికి వెళ్ళితే ఆ భూమి రికార్డులు మార్పుచేసి వుండటంతో బయటపడింది.

ఆమె భర్త ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. సర్వేనెంబర్ 101లో మూడు ఎకరాల మూడు గుంట భూమి అసైన్డ్ భూమి వారసత్వంగా సంక్రమించింది. ఆమెకు భర్త అనారోగ్యంతో అయిన అప్పును తీర్చడానికి తెలిసిన బంధువులకు భూమిని విక్రయించడానికి ఒప్పందం చేసుకొంది. రిజిస్ట్రేషన్ కోసం తహసిల్ కార్యాలయంకు వెళ్ళడంతో అధికారులు అడ్డుపడ్డారు. అసైన్డ్ భూమి క్రయవిక్రయాలు జరిగితే బదిలీనిరోధక (పిఓబి) చట్టం వెంటనే స్వాధీనం చేసుకోవాలి. నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ కూడా చేయకూడదు. ఈ నిబంధలను పాటించకుండా రిజిస్ట్రేషన్ అధికారులు ఎవరికిపడితే వారికి అమ్మకానికి తోడ్పడు తున్నారు. ధరణిలో కూడా ప్రభుత్వ భూమిని అసైన్డ్‌భూమిని ప్రైవేటు భూములుగా మార్చివేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇప్పటి వరకు 150 ఎకరాలు నాలుగైదు పేర్లతో క్రయవిక్రయాలు చేశారు. రైతుల వద్ద సుమారు 40 ఎకారాల భూమిని కూడా రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కాజేశారు. ఎంతో కొంతకు డబ్బులకు రాజీపడితే పర్వాలేదు. లేదంటే వారి భూముల్లోకి అడుగుపెట్టకుండా బెదరింపులకు పాల్పడు తున్నారు. రికార్డులు మార్పు చేసే సర్కార్ ఉద్యోగులకు రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు యజమాని వేలు ముద్రలు కూడా అవసరంలేనంత నేర్పరితనం నైపుణ్యం ఒంటబట్టించుకొని ధరణినే బురిడీకొట్టిస్తున్నారు,

## పోటీకి సై అంటున్న షర్మిల

### నేడు కార్యకర్తలతో సమావేశం
### 119 నియోజకవర్గాలలో పోటీ!
### పాలేరు, మిర్యాలగూడ బరిలోకి షర్మిల?

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ ఎన్నికలలో పోటీ చేయనున్నట్లు స్పష్టం చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాలలో పోటీ చేసేందుకు సన్నాహకాలు చేసుకుంటున్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలతో పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గురువారం భేటి అవుతున్నారు. ప్రస్తుత పరిస్థితులు, ఎన్నికల వ్యూహాలు తదితర అంశాలపై చర్చించనున్నట్లు సమాచారం. అంతేకాకుండా ఎవరెవరకు పోటీ చేస్తున్నారు? ఎక్కడ పోటీ చేస్తున్నారు తదితర వాటిపై కూడా షర్మిల ఆరా తీయనున్నారు. గురువారం పోటీ చేసే వారు దరఖాస్తు చేసుకోవచ్చునని సంకేతాలు రావడంతో చాలా మంది నేతలు దరఖాస్తు చేసుకోనున్నారు. అయితే గత కొంత కాలంగా వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలంటూ పలు సార్లు ప్రతిపాదనలు చేసినా ఫలితం లేదు. దీంతో ఒంటరిగా పోటీ చేయాలని భావిస్తున్నారు. ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో 119 నియోజకవర్గాలలో అభ్యర్థులను దింపాలని షర్మిల భావిస్తుంది. తెలంగాణలో వైఎస్ఆర్ వారతసత్వపు రాజకీయ ముద్ర చూపించాలనే ఆశతో పార్టీ స్థాపించింది. అయితే ప్రారంభం నాటి నుంచి సిఎం కెసిఆర్‌తో పాటు అన్ని పార్టీలపై దాడికి దిగిన షర్మిల గత కొంత కాలంగా ట్విట్టర్‌లపై పరిమితం అయింది. తానొక్కతే కెసిఆర్‌ను మట్టికరిపిస్తానని, తన పార్టీని అధికారంలోకి తీసుకుని వస్తానంటూ ఆర్భాటపు ప్రకటన చేశారు. తాను అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు కష్టాలుండవని, ఉద్యోగులకు మంచి రోజులని, ఉద్యమకారులను ప్రాధాన్యత ఉంటుందని, వ్యవసాయాన్ని లాభసాటిగా చేస్తానని ఎంతో ఆర్భాటపు ప్రకటనలు చేశారు. పాదయాత్రలు, నిరసన దీక్షలు చేశారు. ఎంతో మంది నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆ తరువాత విలీనం ప్రకటన రావడంతో నేతల్లో ఒక్క సారిగా నిరుత్సాహం మొదలైంది. తాజాగా మళ్లీ పోటీ అంటూ ప్రకటన చేస్తున్నారు. దీంతో నేతలు ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఎలక్షన్ కమిషనర్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో గురువారం పార్టీ నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అయితే షర్మిల పాలేరు, మిర్యాలగూడ నుంచి పోటీ చేయాలని భావిస్తుంది. అంతేకాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ తెలంగాణ తరుపున అన్ని నియోజకవర్గాలలో పోటీ చేయనున్నట్లు తెలిసింది. అయితే 119 నియోజక వర్గాలలో అభ్యర్థులు ఉన్నారా? లేదంటే వెతుక్కోవాల్సిన పరిస్థితా అన్నది మరో రెండు రోజుల్లో తేలిపోనుంది. ఏదీ ఏమైనా షర్మిల మాత్రం ఒంటరిగా పోటీ చేసేందుకు కసరత్తు ప్రారంభించిందని చెప్పొచ్చు.

## వివాహా ముహూర్తాలకు వేళాయె..

### ఈనెలాఖరు నుంచి ఏప్రిల్ వరకే శుభ ముహూర్తాలు
### ఆ తరువాత ఆరు నెలల పాటు నో చాన్స్
### ఫంక్షన్ హాళ్లు, పురోహితులకు ముందస్తు డిమాండ్

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** మూడు ముళ్ల బంధంతో ఒక్కటి కావాలనుకునే యువతీ యువకులకు శుభవార్త. ఈ విజయ దశమి నుంచి వివాహ శుభ ఘడియలు ప్రారంభం కానున్నాయి. అప్పటి నుంచి తెలుగు రాష్ట్రాలు బాజా భజంత్రీలు, పెళ్లి సందడితో మార్మోగనున్నాయి. ఆ తరువాత మరో రెండు నెలల పాటు మాత్రమే వివాహాది శుభ కార్యాలు జరుపుకోవడానికి మంచి ముహూర్తాలు ఉన్నాయని పండితులు పేర్కొంటున్నారు. ఈ సీజన్‌లో ఇవే శుభ ముహూర్తాలనీ, తదుపరి వచ్చే ఏడాది 2023 ఏప్రిల్ దాటితే వివాహ ఘడియల కోసం మరో ఆరు నెలల పాటు అంటే అక్టోబర్ నెల వరకు వేచి చూడక తప్పదని చెబుతున్నారు. ఈనెల 23 న దసరా పర్వదినం తరువాత నుంచి కార్తీక మాసం, మార్గశిర మాసం, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వచ్చే మాఘమాసం వరకు మంచి ముహూర్తాలు ఉన్నాయని పేర్కొంటున్నారు. అందువల్ల ఈ నెలలోనే తల్లిదండ్రులు తమ పిల్లలకు వివాహాలు జరిపించడం మంచిదని వివరిస్తున్నారు. దీంతో యువతీ యువకుల తల్లిదండ్రుల తమ పిల్లలకు వివాహ ఏర్పాట్లు ఇప్పటి నుంచే ప్రారంభిస్తున్నారు. పురోహితులను సంప్రదించి పెళ్లిళ్లు చేయించే బాధ్యతలను వారికి అప్పగిస్తున్నారు. ఇదిలా ఉండగా, తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు కూడా వస్తున్నందున ఫంక్షన్ హాళ్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. రాష్ట్రంలోని ఫంక్షన్ హాళ్లతో పాటు కమ్యూనిటీ హాళ్లు, కుల సంఘాల భవనాలతో పాటు ప్రైవేటు కార్యాలయ భవనాలను సైతం వివాహాల కోసం బుక్ చేసుకుంటున్నారు. ఫంక్షన్ హాళ్లు, కమ్యూనిటీ హాళ్లు సైతం అందుబాటులో లేని పక్షంలో పురోహితులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆ రోజే వివాహ ముహూర్తం పెట్టాలని కోరుతున్నారు. ఫంక్షన్ హాల్ అందుబాటులో ఉన్న సమయంలో వధూవరుల పేరు మీద శుభ లగ్నం కుదరని పక్షంలో పురోహితులను సంప్రదించి వారి పేర్లు మార్చి మరీ తల్లిదండ్రులు ముహూర్తాలు ఖరారు చేస్తున్నారు. మరోవైపు, వివాహ శుభ ముహూర్తాలు కొద్ది రోజులే ఉండటం, ఉన్న కొద్ది రోజుల్లోనూ ఫంక్షన్ హాళ్ల కొరత ఉండటంతో యజమానులు ఒకే సారి రేటును పెంచేస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఆయా ప్రాంతాన్ని బట్టి కన్వెన్షన్, ఫంక్షన్ హాళ్ల యజమానులు 12 గంటల నుంచి 24 వరకు అద్దెలు పెంచి అందినంత సొమ్ము చేసుకుంటున్నారు. శుభ ముహూర్తాలు అంతగా లేని సమయంలో ఏసీ కన్వెన్షన్ హాల్‌కు రోజుకు రూ.2 లక్షల నుంచి 4 లక్షల వరకు ఉండగా, ఇప్పుడు అధిక డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రూ.6 లక్షల నుంచి 8 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఇక ఫంక్షన్ హాళ్ల యజమానులు సైతం వధూవరుల తల్లిదండ్రుల అవసరాన్ని క్యాష్ చేసుకుంటున్నారు. వధూవరులకు వివాహాలు జరిపించడానికి ఫంక్షన్ హాళ్ల కొరత కారణంగా అధిక మొత్తం చెల్లించడానికి సైతం తల్లిదండ్రులు వెనకాడటం లేదని ఓ కన్వెన్షన్ సెంటర్ యజమాని తెలిపారు. మరోవైపు, శుభ ఘడియలు తక్కువగా ఉన్న దృష్ట్యా ఈ సీజన్‌లో పెళ్లి పీటలు ఎక్కాలనుకునే యువతీయువకులు అందుబాటులో ఉన్న పెళ్లి ముహూర్తాలలో ఒక్కటి కావడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

**గురు, శుక్ర మౌఢ్యాలతో శుభ ముహూర్తాల కొరత : గుదిమెళ్ల**

గురు, శుక్ర మౌఢ్యాలు వస్తున్న కారణంగానే ఈ సీజన్‌లో వివాహ శుభకార్యాలకు ముహూర్తాలు అంతగా లేని పరిస్థితి ఏర్పడిందని గుదిమెళ్ల ప్రవణాచార్య సిద్ధాంతి పేర్కొన్నారు. చైత్ర బహుళ దశమి అంటే వచ్చే ఏడాది మే 5 నుంచి జూన్ 6 వరకు గురు మౌఢ్యం వస్తున్నదనీ, అలాగే, చైత్ర బహుళ పంచమి అంటే ఏప్రిల్ 28 నుంచి మే 11 వరకు శుక్ర మౌఢ్యం కారణంగా వివాహ శుభకార్యాలు జరపడానికి పనికి రాదని చెప్పారు. ఈ తేదీలు మినహాయించి ఆ తరువాతి రోజులలో వివాహాలు జరుపుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణలో ఎన్నికల బహిష్కరణకు మావోయిస్టు పార్టీ పిలుపు




**హుస్నాబాద్,అక్టోబరు11,ప్రభాతవార్త:** ఓట్ల కోసం మీ సమస్యలను పరిష్కరించలేని దొంగ ప్రభుత్వాలు ప్రజాక్షేత్రంలో మీదగ్గరకు వస్తున్నాయని వీరిని నిలదీస్తూ సమస్యలు పరిష్కరించే వరకు ఈ బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని తెలంగాణ రాష్ట్రకమిటీ మావోయిస్టుపార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనను ప్రభాతవార్తకు పంపించింది. ఈ లేఖలో ప్రధానంగా విద్యార్థులు, కార్మికులు, మైనార్టీలు,ఆదివాసీలు, ప్రజాస్వామిక వాదులను కోరింది. ఈ విషయాలపై సమగ్రంగా వివరిస్తూ ఈ లేఖలో ప్రస్తావించింది. ఈ ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలను ఏమాత్రం పరిష్క రించకుండా తమ దోపిడీకి బాటలు వెతికాయంటూ మండిపడుతూనే కెజిటుపిజి విద్యయనందించారా అని ప్రశ్నించింది. మతోన్మాదవిద్యను ప్రవేశపెట్టేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ కుట్రపూరిత ప్రయత్నాలను అడ్డుకోవాలని అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కామన్‌స్కూల్ విద్యావిధానాన్ని కొనసాగించాలని కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని మావోయిస్టుపార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలను కల్పించాలని నిరుద్యోగులు డిమాండ్ చేయాలని మావోయిస్టుపార్టీ పిలుపు నిచ్చింది. అలాగే మతంపై జరుగుతున్న హిందూత్వ ఫాసిజంను నిలిపివే యాలని డిమాండ్ చేసింది. సిఎఎ,ఎన్ఆర్సీ, ఎస్పీఆర్ చట్టాలను శాశ్వతంగా రద్దు చేయాలని మావోయిస్టుపార్టీ సూచించింది. ప్రభుత్వ రంగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు మతమైనార్టీలకు కల్పించాలని డిమాండ్ చేసింది. తెలంగాణ లో ఉర్దూభాషను రెండవభాషగా గుర్తించి అన్ని పాఠశాలల్లో బోధన చేయాలని పేర్కొంది. వక్ఫ్‌బోర్డుఆస్తులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసింది. సామాజిక ఆర్థిక సమస్యలను పరిష్కరించే వరకు బూటకపు ఎన్నికలను బహిష్కరించాల్సిన అవసరం ఉందని మావోయిస్టుపార్టీ స్పష్టం చేసింది. సమాజంలో వివక్ష, సాంఘీక అణిచివేతను రూపు మాపడంలో ప్రభుత్వాలు పూర్తి విఫల మవుతున్నాయని ప్రభుత్వ విధానాలను పూర్తిగా ఎండగట్టారు. ఎస్సీల వర్గాల్లో ఎబిసిడిలను వర్గీకరించాలని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఎస్సీలు ఈ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చింది.

## విద్యార్థిని చితక్కొట్టిన ఉపాధ్యాయుడు

### ఒళ్లంతా వాతలు, బొబ్బలు
### అనంతగిరిపల్లి ప్రాథమిక పాఠశాలలో అమానుష ఘటన
### ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్



విద్యార్థిని వీపుపై గాయాల దృశ్యం

**వర్గల్, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** చిన్న విషయానికే ఉపాధ్యాయులు విద్యార్థుల పాలిట యమకింకరులుగా మారుతున్నారు. తాజాగా నాలుగవ తరగతి చదువుతున్న ఓ బాలికను హోంవర్క్ చేయలేదని ఒంటిపై వాతలు పొంగేటట్లు చితకబాదాడు ఓ ఉపాధ్యాయుడు. ఇందేంటని ప్రశ్నించిన తల్లిదండ్రులకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటన ముఖ్య మంత్రి ఇలాకా గజ్వేల్ నియోజకవర్గంలోని వర్గల్ మండలం అనంతగిరిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే స్థానిక ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎల్కంటి వీణ గణితం ఉపాధ్యాయుడు ఇచ్చిన హోంవర్క్ చేయలేదు. ప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పకపోవడంతో ఆగ్రహం చెందిన గణిత ఉపాధ్యాయుడు మల్లికార్జున్ విచక్షణారహితంగా చిన్నారి అని కూడా చూడకుండా తన చేతిలో ఉన్న కర్రతో చితక్కొట్టాడు. దీంతో చిన్నారు వీపు, చేతుల మీద వాతలు తేలడంతో అది చూసిన చిన్నారి తల్లిదండ్రులు ఆందోళనకు గురై ఆసుపత్రిలో చికిత్స చేయిం చారు. అనంతరం విద్యార్థినితో సహా పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయున్ని నిలదీశారు. హోంవర్క్ చేయకపోతే ఇంత దారుణంగా కొడతారా అంటూ బాలిక తల్లిదండ్రులు, బంధువులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిని అమాను షంగా కొట్టిన ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌పై వేటు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలోని అతి పెద్ద మార్కెట్లలో ఒకటైన సికింద్రాబాద్ బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ రేగరి హారికపై రాష్ట్ర సర్కార్ వేటు వేసింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. కొన్ని ఫిర్యాదుల మేరకు చైర్‌పర్సన్ పదవి నుండి తొలగించినట్లు మార్కెటింగ్ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి. హారికను బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుకు చైర్‌పర్సన్‌గా ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రభుత్వం నియమించింది. అయితే రాజకీయ కారణాల వల్లే తనపై రాష్ట్ర ప్రభుత్వం చైర్‌పర్సన్ పదవి నుండి తొలగించిందని హారిక ఆరోపిస్తోంది.

## పిఎం కిసాన్ కింద రైతులకు రూ.2 వేలు పెంపు!

### కేంద్రంపై అదనంగా రూ.20 వేల కోట్ల భారం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** దేశంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. గత ఎన్నికలకు ముందు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద రైతులకు ఏడాదికి 6వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయాన్ని మోదీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే సారి వచ్చే పార్లమెంట్ ఎన్నికల వేళ ఆ మొత్తాన్ని మరో 2 వేల రూపాయలకు పెంచాలనే దాన్ని 8వేల రూపాయలు చేసే ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం ప్రస్తుతం ఇస్తున్న 6 వేల రూపాయలను విడతకు 2 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తోంది. పీఎం కిసాన్ కింద 2 వేల రూపాయలకు పెంచినట్లయితే కేంద్రంపై అదనంగా మరో 20వేల కోట్ల రూపాయల చొప్పున భారం పడుతుందని అంచనా.

## బిఒబి వరల్డ్‌లో కొత్త వారిని చేర్చుకోవద్దు

### బ్యాంక్ ఆఫ్ బరోడాపై ఆర్బీఐ ఆంక్షలు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** దేశీయ రెండో అతి పెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు బ్యాంక్ ఆఫ్ బరోడాపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఆంక్షలు విధించింది. తక్షణమే అమల్లోకి వచ్చేలా బ్యాంక్ మొబైల్ యాప్ బీఓబీ వరల్డ్‌లో కొత్త వినియోగదారులను చేర్చుకునే ప్రక్రియను నిలిపివేయాలని ఆదేశించింది. సెంట్రల్ బ్యాంక్, బ్యాకింగ్ రెగ్యులేషన్ యాక్ట్-1949లోని సెక్షన్ 35ఏ కింద కొన్ని మెటీరియల్ సూపర్‌వైజరీ సమస్యలను గుర్తించిన అనంతరం బ్యాంక్‌పై ఈ చర్యలు తీసుకున్నట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. ఈ ఏడాది జూలై నెలలో బ్యాంక్ ఆఫ్ బరోడా కఠినమైన అన్ బోర్డింగ్ లక్ష్యాలను సాధించేందుకు బ్యాంకు ఖాతాలకు సంబంధం లేని మొబైల్ నెంబర్లను లింక్ చేసినట్లు రిజర్వ్ బ్యాంకు గుర్తించింది. యాప్ రిజిస్ట్రేషన్లను పెంచేందుకు అనధికారిక, అపరిచిత లేదా ఖాతాదారులకు సంబంధం లేని సెల్ నెంబర్లను ఉపయోగించినట్లు గుర్తించింది. ఈ కారణంతోనే బ్యాంక్ ఆఫ్ బరోడాపై ఆంక్షలు విధించింది. కాగా ఇప్పటికే ఈ యాప్‌ను వినియోగిస్తున్న ఖాతాదారులకు ఎలాంటి అంతరాయాలు ఎదుర్కొనకుండా చూసుకోవాలని స్పష్టం చేసింది.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
EXPRESSION OF INTEREST (EOI)
(Rc. No.335/2023/F7/PH/CVO, Dt.09.10.2023)
1. Name of the Work : Private Veterinary Doctors are required for conducting 50,000/- massive ABC surgeries to stray dogs in GVMC Limits at Arilova & Narava centers
2. Sources Provided from GVMC : Shelters at Arilova & Narava centers
3. Document submission starting date : 12.10.2023
4. Last submission date : 25.10.2023
5. Date of opening tenders : 25.10.2023
Sd/- Commissioner, GVMC, VSP

వార్త

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

\- రూసో

# ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చొద్దు

'రా జ్యం వీరభోజ్యం'అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని మన నేతలుమరిచి పోలేక అందుకు అనుసరిస్తున్న మార్గాలు, వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ప్రజాస్వామ్యమనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి.కానీ ఆ ఎన్నికలను రానురాను ఖరీదైన వ్యాపారంగా మార్చి వేస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే సంపన్నులకు గుత్తసొత్తుగా మారిపోయింది. ఖర్చు రాబడి, తిరిగి ఖర్చు మళ్లీ రాబడి .. అన్నట్లుగా ఒక విషవలయంగా తయారైంది. ఇటు పార్టీలు ఎన్నికలపై చేస్తున్న ఖర్చు, చేస్తున్న ఆర్భాటం అన్నీ పరిశీలిస్తే ఆశ్చర్యమే కాదు ఆవేదన కలుగుతుంది. తెలంగాణతోపాటు ఐదు రాష్ట్రాల ఎన్నికలకు సోమవారం నగారా ప్రకటించడంతో అభ్యర్థులు అప్రమత్తమయ్యారు. తమ వ్యూహాలను అమలు చేసేందుకు కొందరు గత నెల రోజుల నుండే ప్రయత్నాలు ఆరంభించారు. సోమవారం నోటిఫికేషన్ ప్రకటించిన మధ్యాహ్నం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు తనిఖీలు ప్రారంభించారు. సోమవారం ఒక్కరోజే తనిఖీల్లో దాదాపు రెండు కోట్ల పదిలక్షల రూపాయల నగదు, పద్నాలుగు కిలోలకుపైగా బంగారం మూడువందల కిలోలకుపైగా వెండి పోలీసులకు పట్టుబడింది. మంగళ, బుధవారాల్లో కోట్లాదిరూపాయలు పట్టుబడింది. కొందరిని అదుపులోకి తీసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే కొందరు అభ్యర్థులు ఆయా నియోజకవర్గాలకు కోట్లాది రూపాయల ధనాన్ని రహస్య ప్రదేశాలకు చేర్చినట్లు చెబుతున్నారు. రాజకీయ నాయకులు పరస్పర ఆరోపణలు కూడా చేసుకుంటు న్నారు. ఈసారి ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డబ్బు పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్నికల కమిషన్‌తోపాటు పోలీసు అధికారులు కూడా హెచ్చరిస్తున్నారు. ఈ హెచ్చరికల దృష్ట్యా ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాకముందే ఆయా ప్రదేశాలకు డబ్బు, మద్యం చేర్చే ఏర్పాటు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏమిచేసి అయినా ఎన్నికల్లో విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలామంది నేతలు ప్రవర్తిస్తుండడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. రాత్రికి రాత్రే పార్టీలు మారడానికి కూడా వెనుకాడడం లేదు. ఎవరితో ఎవరు చేయికలుపుతారో లోపాయికారీగా ఏర్పాట్లు ఏమిటో అంతుబట్టకుండాపోతున్నది. విజయ లక్ష్మి హస్తగతం చేసుకోవడానికి కొందరురాజకీయ నేతలు అనుసరిస్తున్న అక్రమాలు, అడ్డదారులు రాజమార్గాలుగా రూపాంతరం చెందాయి.ఈ అవకాశంపోతే మళ్లీ వస్తుందో లేదో ఐదేళ్లవరకు ఎలా వేచి చూడాలి? పదవిలేకుండా జీవనం సాగించగలమా?అనే మీమాంసలో అదీఇది అని చూడడం లేదు.ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు. ప్రజలు ఏమనుకుంటారు? వారికి ఏమి చెప్పుకోవాలి? అనే విషయాలను పట్టించుకోవడం లేదు. ఎవరు ఏమనుకున్నా చీదరింపులు ఎదురైనా పదవుల ఆరాటంలో అవేమీ కన్పించడం లేదు. చట్టంలోని నిబంధనలు కూడా ఖాతరు చేస్తున్నట్లు కన్పించదు. చట్టమన్నా, అది అమలుచేసే అధికారులన్నా జంకుబొంకు లేకుండాపోతున్నది. పోలీసులు కోట్లాది రూపాయలు ఒకపక్క పట్టుకుంటున్నా మరొకపక్క తరలింపు కార్యక్రమం యథేచ్ఛగా జరుగుతు న్నది. పంపిణీ ఆరంభం కాకపోయినా ఓటర్లను ప్రభావి తం చేసేందుకు చీరలు, ముక్కుపుడకలు లాంటివి పంపిణీ చేసేందుకు సిద్ధంచేసుకొన్నట్లు వార్తలు అందుతున్నాయి. ఇప్పటికే కొందరు అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల ఇవి పెద్దఎత్తున నిల్వలు చేసినట్లు సమాచారం. తెలంగాణ లోనేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. ఇలా పట్టుబడుతున్నవి పంచుతున్నదాంట్లో ఐదుశాతం కూడా ఉండకపోవచ్చునని అంటున్నారు.అయితే ఈసారి ఎలక్షన్ కమిషన్ మరింత కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఎన్నికల సమయంలో అనుసరించాల్సి న విధానాలు, వ్యూహాలు, తనిఖీలపై రాష్ట్రపోలీసు డైరెక్టర్ జనరల్ కమిషనర్లు, జిల్లాపోలీసు సూపరిడెంటెంట్లు ఇతర అధికారులతో సమీక్షలు జరిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇరవైవేలమందికి పైగా పోలీసుసిబ్బందిని రాష్ట్రానికి రప్పిస్తున్నట్లు చెబుతున్నారు. అంతర్‌రాష్ట్ర చెక్ పోస్టులతోపాటు అనేక ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అంతేకాదు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో తనిఖీలసమయంలో లభించేనగదు, మద్యంతో పాటు ఇతర వస్తువుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు ఏర్పాటు చేశారు. శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలన్నట్లు ఈ మద్యం, డబ్బు పంపిణీ చేయకుండా ఎంత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినా ఏదోరకంగా డబ్బును ఓటర్లకు చేర్చేమార్గాలను అన్వేషించి లక్ష్యాన్ని సాధించగలుగుతున్నారు. ఇటీవల తెలంగాణలో మును గోడు అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉపఎన్నికల్లో అందరు అభ్యర్థులు కలిసి దాదాపు ఐదు వందలకోట్ల రూపాయలకుపైగా వెచ్చించినట్లు ప్రచారం జరిగింది. ఓటుకు ఐదు వేలకుపైగా లెక్క కట్టి ఇచ్చినట్లు కూడా చెప్పుకున్నారు. ఇంత విచ్చలవిడిగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంచేస్తూ డబ్బులు, మద్యం పంచడానికి కారణం చట్టంపట్లకానీ, అవి అమలుచేసే అధికారుల పైన భయభక్తులు లేకపోవడమే.ఎన్నికల్లో ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠినచర్యలు ఉంటాయని ఎన్నికల కమిషన్ ఎన్నిహెచ్చరికలు చేసినా ప్రయోజనం కన్పించడం లేదు. ఏదిఏమైనా రాజకీయాల్లో నైతిక విలువ పతనమైపోవడం ఆందోళనకలిగించేఅంశం. ఓటు వెలకట్టిఇచ్చే సంప్రదాయాన్ని పెంచిపోషించి పెద్దదిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చడం ఏమాత్రం ధర్మంకాదు.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

రచయితల సంఖ్య పెరిగే కొద్దీ పాఠకులు సోమరులుగా మారడం సహజం.



గోల్డ్‌స్మిత్

## ప్రజావాక్కు



### టెక్నాలజీ విప్లవం

**ఊహకు** కూడా అందని మాయాజాలం ఈ టెక్నాలజీ ఘనత. రోజురోజుకు తనదైన విప్లవాత్మక పంథాలో కొనసాగుతున్న అసాధ్యాలనుసుసాధ్యంచేస్తున్నది ఈటెక్నాలజీ అనేది మాయల మరాఠి. అంతుచిక్కని మానవ మేధస్సు, చంద్ర మండలంపై కూడా అవసాలు ఏర్పాటుచేసుకునే దిశగా దూసుకుపోతున్నది. ఎన్నెన్నో విస్తుగొలిపే సరికొత్త ఆవిష్కరణలు, ఇక పసిపిల్లల మేధోశక్తి అయితే అబ్బుర పరిచేలా ఉంది.నేడు ప్రతిరంగంలో టెక్నాలజీ తనదైన పాత్రను పోషిస్తూ ఆచరణసాధ్యం కానీ అనేక సవాళ్లను విజయవంతంగా అధిగమిస్తూ, వాయువేగంతో దూసుకుపోతూ విజయానికి మరోప్రతిరూపంగా పర్యాయపదంగా నిలుస్తున్నది అనేది మాట సత్యదూరం కాదు. అంతేకాదు ఈ కంప్యూటర్ యుగంలో ఏపెద్ద,చిన్నసంస్థ అయినా ఆఘమేఘాల మధ్య విజయాన్ని అతి తక్కువ కాలంతో హస్తగతం చేసుకోవాలంటే మాత్రం టెక్నాలజీ అనే ఆయుధాన్ని వజ్రాన్ని ఓ సక్రమమైన పంథాలో ఉపయోగించుకుంటే మాత్రమే ఈ వజ్రాయుధం వంటి టెక్నాలజీ ఏ సంస్థను అయినా ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లగలదు.

\-బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాలజిల్లా

### బకాయిలకు మోక్షం ఎప్పుడు?

**దాదాపు** సంవత్సర కాలంనుండి ఉపాధ్యాయులకు చెల్లించవలసిన సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటటువంటి 90 శాతం నగదు డిఏ మూడు విడతలుగా ఇచ్చే బకాయిలు, సంవత్సరకాలమైన ఇంకా మంజూరుకాలేదు. పిఆర్‌సి బకాయిలు కేవలం నాలుగు విడతలుగానే ఇచ్చారు.దాదాపు అవి కూడా పెండింగ్ ఉద్యోగుల కు ఇచ్చే మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్మెంట్ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. వీటి చెల్లింపులు ఎప్పుడు? అర్థంకాని పరిస్థితిఉంది. ట్రెజరరి అధికారులు కూడా సమాచారం ఇవ్వడం లేదు. ఆర్థికశాఖ నుండి క్లియరెన్స్ వచ్చినా కూడా బిల్లులు చెల్లించడం లేదు.

\-వై. చంద్రకాంత్ గౌడ్, హైదరాబాద్

### మరమ్మతులు చేపట్టాలి

**అనేక** ప్రాంతాల్లో రహదారి విస్తరణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వర్షాకాలం ప్రారంభానికి ముందే పనులు పూర్తి చేయాలన్న ప్రభుత్వం ఆదేశాలు బేఖాతరు అవుతున్నాయి. గతనాలుగేళ్లలో రాష్ట్రంలో కొన్నిరోడ్లు మాత్రమే మరమ్మతులు చేయగా ఇంకా దాదాపు రెండువేలకుపైగా రోడ్లు మరమ్మతులకు నోచుకోవడంలేదు. రోడ్లుగుంతలు, గోతులతోవాహనాలు వెళ్లేందుకు తీవ్రఅసౌకర్యం ఏర్పడుతోంది.

\- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రమాద బీమా కల్పించాలి

**హైదరాబాద్** మహానగరంలో నిత్యం ఎంతో మంది పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుంచే రోడ్లను ఊడ్చిశుభ్రం చేస్తుంటారు.అలాగే చుట్టుపక్కల ప్రాంతంలో ప్రయాణికులు, జనావాసాలు ఉన్న ప్రదేశంలో ఉన్నటువంటి చెత్త, ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను, వస్తువులను ఎప్పటికప్పుడు తొలగిస్తూ నగర సుందరీకరణలో భాగంఅవుతున్నారు. ఇలా పారిశుధ్యం పనులు చేస్తున్న వారిలో అనేకమంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు ఇటీవలనిర్వహించిన ఓ పరిశోధనలోవెల్లడైంది.తమ ఆరోగ్యం, ప్రాణాలను పణంగా పెట్టి చెత్త, మురుగును ఎప్పటికప్పుడు తొలగిస్తూ మనందరికోసం కష్టపడుతున్నారు. వీరికి అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రభుత్వం హెల్త్‌చెకప్ చేసి సరైన వైద్యం ఉచితంగా అందించడం ప్రభుత్వాల కనీస బాధ్యత. పారిశుధ్య కార్మికుల, సేవలను గుర్తించి వీరికి ప్రమాద బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి సదుపాయాలను కల్పించాలి.

\-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### వీడని కులవివక్ష

**బ్రిటిష్** వలస పాలన ముగిసినప్పుడు కులవివక్ష, మహిళల అణచివేత, మతపరమైన హింసతోసహా అన్ని రకాల దోపిడీ, అణచివేత నుండి విముక్తి పొందాలని భారతదేశ ప్రజలు ఆశించారు. కొత్త పాలకులు మనదేశ ప్రజల కన్నీళ్లు తుడుస్తామని హామీ ఇచ్చారు. స్వతంత్ర భారత రాజ్యం సమాజంలోని సభ్యులందరినీ మనుషులుగా, పౌరులుగా సమాన హక్కులతో పరిగణిస్తుందని ప్రజలు ఆశించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా మణిపూర్, హర్యానాలలో ఇటీవల జరిగిన సంఘటనలు దేశంలోని భయంకరమైన పరిస్థితులకు నిదర్శనం. ప్రజలు తమ తమ కులం,జాతి, గిరిజన గుర్తింపు ఆధారంగా హింసాత్మక దాడులకు గురి అవుతున్నారు.

\-కె.రామారావు, నల్గొండ జిల్లా

### ఉనికిని కోల్పోతున్న అడవులు

**మనదేశంలో** చాలా మంది ఆదివాసులు నివసిస్తూ ఉండటం వలన వారికి అడవులు జీవనాధారంగా ఉన్నాయి. అలాగే ఎన్నో వన్యప్రాణులు పక్షులకు ఆవాసయోగ్యంగా ఉన్నాయి. కానీ నేడు అభివృద్ధి పేరుతో బడా కాంట్రాక్టర్లు, పారిశ్రామికవేత్తలు, హైవేలు, రైలు మార్గాలు నిర్మించడం వలన మైనింగ్, చమురు, గ్యాస్ నిక్షేపాల కొరకు ఏకో టూరిజం అని చెప్పి అడవులను ధ్వంసం చేస్తున్నారు. అడవులుఉనికి కోల్పోడం వలన ఆదివాసులతోపాటు వన్యప్రాణుల మనుగడ కూడా ప్రశ్నార్థకంగా ఉంది.

\-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

# యువత భవిష్యత్‌ను కృంగదీస్తున్న ఆర్థిక విధానాలు!

**వ్యవసాయం,పరిశ్రమలు, సేవారంగాల్లో ఎక్కడ చూసినా నిరుద్యోగం, ఉపాధి కొరత విలయతాండవం చేస్తుంది. ఉన్నత చదువులు చదివిన వారికి వృత్తినైపుణ్యాలు కొరవడినాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో నూతన పెట్టుబడులు తిరోగమనంలో ఉన్నాయి. ముఖ్యంగా డీ మానిటైజేషన్ ప్రభావం నేటికీ 65శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయరంగంలో పేలవమైన ఉత్పాదకతను చూపిస్తుంది. ధనికులు మాత్రం విదేశీ బాటపడుతున్నారు.తమకు ఉపాధి దొరకదని నిరాశానిస్పృహాల్లో కృంగిపోయి యువత కనీసం పేపర్లలో వచ్చే ఉద్యోగ ప్రకటనలకు సైతం దరఖాస్తులు కూడా చేసుకోవడం లేదు.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

నేడు మనదేశంలో యువతను పట్టిపీడిస్తున్న రెండు ప్రధాన సమస్యల్లో ఒకటి నిరుద్యోగం, మరొకటి ఉపాధి అవకాశాలు లేకపోవడం. ఈ రెండు సమస్యలు మనిషి గౌరవంగా తలెత్తుకొని బతకడానికి కావాల్సి న కనీస అవసరాలు. ప్రపంచంలో నేడు ఏ దేశానికి లేనంత యువశక్తి భారతదేశానికి వరంగా ఉంది. వారిలో మెడిసిన్, ఇంజినీరింగ్, బిఇడి, యంఇడి, చేసిన వారు ఎంబిఎ, పిహెచ్‌డి, బిఫార్మసీ, యంఫార్మసీ మొదలైన డిగ్రీ, పీజీ, రీసెర్చ్ చేసిన అనేక లక్షలాది మంది ఉన్నత విద్యావంతులు నిరుద్యోగులుగా, ఉపాధి అవకాశాలు లేక బాధపడుతున్నారు. 2023 జులై నాటికి కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2014, 2015లో 5.44 శాతం, 2016లో 5.42 శాతం, 2017లో 5.36 శాతం, 2018లో 5.33 శాతం, 2019లో 5.27 శాతం, 2020లో 8శాతం, 2021లో 5.98 శాతం, 2022లో 7.33 శాతం, 2023 జులై నాటికి 7.95 శాతానికి నిరుద్యోగిత రేటు పెరుగుతూపోతుంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ప్రకారం మొత్తంగా నేటికీ మనదేశంలో నిరుద్యోగితా రేటు 7.95శాతం ఉంది. పట్టణ ప్రాంతంలో 7.93 శాతం, గ్రామీణ ప్రాంతంలో 7.44 శాతం ఉంది. ఇలా అనేక మంది చదువుకున్న యువశక్తి ఒకవైపు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరక, వయసు మీదపడటంతో వివాహాలు చేసుకోవడం లేదు. పెళ్లి అయినవారు కుటుంబాలను పోషించలేక ఇంటా, బయటా చీదరింపులు, యక్షప్రశ్నలు, అవమానాలు ఎదుర్కోలేక నిరాశానిస్పృహాలతో బలవంతపు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వంలోని కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలు, ఆర్‌బిఐ, ప్రైవేట్ పరిశోధనా సంస్థలు, అంతర్జాతీయ సంస్థల నివేదికలు ప్రకటించిన గణాంకాలు మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నాయి. దేశ ఆర్థిక పురోగతికి వెన్నెముక ఉద్యోగ, ఉపాధి రంగాలే కీలకం. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డుస్థాయిలో దేశంలో నిరుద్యోగం 47ఏళ్ల గరిష్టానికి పడిపోయింది. 18-25 ఏళ్లలోపు పట్టభద్రుల్లో నిరుద్యోగిత గణాంకాలు చూస్తే ఏకంగా 42 శాతానికి చేరుకుంది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగాల్లో ఎక్కడ చూసినా నిరుద్యోగం, ఉపాధి కొరత విలయతాండవం చేస్తుంది. ఉన్నత చదువులు చదివిన వారికి వృత్తినైపుణ్యాలు కొరవడినాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో నూతన పెట్టుబడులు తిరోగమనంలో ఉన్నాయి. ముఖ్యంగా డీ మానిటైజేషన్ ప్రభావం నేటికీ 65శాతం జనాభా ఆధారపడిన వ్యవసాయరంగంలో పేలవమైన ఉత్పాదకతను చూపిస్తుంది. ధనికులు మాత్రం విదేశీ బాటపడుతున్నారు. తమకు ఉపాధి దొరకదని నిరాశానిస్పృహాల్లో కృంగిపోయి యువత కనీసం పేపర్లలో వచ్చే ఉద్యోగ ప్రకటనలకు సైతం దరఖాస్తులు కూడా చేసుకోవడం లేదు. అంతగా యువతను మానసిక కుంగుబాటుకు గురి చేస్తుంది.రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా తాను విడుదల చేసిన ప్రకటనలోనూ ఈ సమస్య తీవ్రతను వెల్లడించింది. అయినా కేంద్ర ప్రభుత్వానికి నిరుద్యోగ యువతపై చీమకుట్టినట్లు కూడా స్పందన కనిపించడం లేదు. 2014 ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రభుత్వం ఏర్పడగానే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పింది. ఈ దేశ యువత ఒకటికి రెండు సార్లు విశ్వసించారు. పదేళ్లు అయినా యువతకు అన్యాయమే జరిగింది. యేడాదికి రెండు కోట్ల కొత్త




ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసింది. ఈ లెక్కన ఇప్పటికే 18 కోట్ల ఉద్యోగాలు ఇప్పటికే రావాలి. కానీ ఖాళీగా ఉన్న కోట్లాది మంజూరైన పోస్టులను సైతం కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయలేదు. పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా కోతలు విధించింది. 2014 నాటికి 389 ప్రభుత్వ రంగ సంస్థల్లో 16.9 లక్షల ఉద్యోగులు ఉంటే 2022 నాటికి ఆ సంఖ్య 14.6 లక్షలకు తగ్గింది. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకే కట్టబెట్టడంతో ఉన్న ఉపాధి అవకాశాలు కూడా మాయం అయ్యాయి. కార్పొరేట్ రంగంలో రిజర్వేషన్లకు అవకాశం లేదు. ఉద్యోగాల కల్పనకు కూడా కార్పొరేట్ కల్చర్ వ్యతిరేకం. పరిశ్రమలు అన్నీ ఆటోమేషన్‌తో యాంత్రికంగా నడుస్తాయి. కార్మికులతో ఇతర ఉద్యోగులతో ఆ రంగానికిపెద్దగా పని ఉండదు. అందువల్ల అధిక జనాభా కలిగిన మనదేశంలో సమృద్ధిగా ఉన్న మానవ వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొనే అవకాశం ఉండదు. దానితో నిరుద్యోగిత మరింత పెరుగుతుంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలంటే విదేశీ, స్వదేశీ కంపెనీలు పెట్టుబడులు పెడితే వస్తాయి. చిన్న తరహా పరిశ్రమలు ఎన్ని పెడితే అన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అయితే వాటి కోసం కేంద్ర ప్రభుత్వం చేసిన కృషి శూన్యం. కేంద్ర ప్రభుత్వం వద్ద ఏ విషయానికి సంబంధించిన తాజా గణాంక వివరాలు ఉండవు. మనదేశంలో విద్యావంతులు ఎంతమంది? పేదరికస్థాయి ఎలా ఉది? కొవిడ్ మరణాలు ఎన్ని? ఉపాధి అవకాశాలు ఏ రంగంలో కల్పించారు? పోషకాహారం అందని శిషువులు ఎంతమంది? మొదలైన ఏ ప్రశ్నకైనా ప్రభుత్వ పరంగా సరైన గణాంకాలు దొరకవు. ఈ వివరాలన్నీ ప్రైవేట్ పరిశోధనా సంస్థలు, వరల్డ్ బ్యాంక్, ఐయమ్ఎఫ్, రిపోర్టులు, ఇతర అంతర్జాతీయ సంస్థల నివేదికలలో సూచీలలోనే వివరాలు తెలుసుకోవాలి. ఇప్పటికే మనదేశంలో 2011లో జరిపిన అధికారిక గణాంక వివరాలనే మనం లెక్కలోకి తీసుకోవాల్సి వస్తుంది. ఆ లెక్కలు పక్కాగా కేంద్ర ప్రభుత్వం సకాలంలో సేకరించి వాటిని బయటపెడితే అసలు రంగు తేలిపోతుంది. మనదేశ నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టాలంటే కనీసం యేటా 80 లక్షల చొప్పున కొత్త ఉద్యోగాలు, సృష్టించాల్సి న అవసరం ఉంటుందని ప్రపంచ బ్యాంకు నివేదిక గతంలోనే వెల్లడించింది. దేశంలో ప్రతినెలా 13 లక్షల మంది ప్రభుత్వ, ప్రైవేట్‌రంగాల్లో ఉద్యోగాలకోసం నిరుద్యోగులు పోటీపడుతున్నారు. హోంగార్డులు, బస్‌కండక్టర్లు, కానిస్టేబుళ్లు, తాత్కాలిక సైనిక జవాన్లు లాంటి చిన్నపాటి ఉద్యోగాల కోసం కూడా పిజిలు, పిహెచ్‌డిలు చేసిన వారు ఒక్కో పోస్టుకు వేల సంఖ్యలో పోటీపడుతున్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వరంగ సంస్థల్లో ఖాళీలను భర్తీచేయాలని,ఉపాధి హామీ చట్టానికి నిధులు అధికంగా కేటాయించాలని దేశ,విదేశీ ఆర్థిక రంగనిపుణులు సూచించినా కేంద్ర ప్రభుత్వం లక్ష్య పెట్టదు. కానీ అలా చేయదు. అచ్ఛేదిన్, ఉద్దీపనలు, ఆత్మనిర్భరతా అంటూ కొత్త పదాలు, ఆకర్షణీయమైన నినాదాలు, ప్రకటనలతో ఊదరగొడుతుంది. కోట్ల రూపాయల నిధులను మాత్రం కోట్లకు పడగలెత్తిన పారిశ్రామికవేత్తలకుకుమ్మరిస్తుంది.వారికి ప్రభుత్వరంగ బ్యాంకులు దానోహం అనాలి. వారి రుణాల ఎగవేతలపై ప్రభుత్వపరంగా చర్యలుండవు. ఎగవేతదారులు ఆస్తులను జప్తు చేయరు. పైగా వారి రుణాలను తిరిగిరాని ఖాతాలో చేర్చి, వడ్డీతోసహా లక్షలాది కోట్ల రుణమాఫీ చేస్తారు.ఆ రుణభారం సామాన్య ప్రజలేభరించాలి. తిరిగి ఎగవేతదారునికి బ్యాంకులు రుణాలుఇచ్చి తీరాలని ఆదేశాలు జారీ చేస్తుంది. కొద్దిపాటి రుణాలను రైతులకు మాఫీ చేసే మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలు దుబారా చేస్తున్నారని ఆరోపణలు చేస్తారు. నానాటికి పెరుగుతున్న నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మాత్రం దారి చూపరు. వాటికి కేటాయించిన నిధుల్లో సగమిచ్చినా ఈపాటికి ఎంతోమందికి ఉపాధిదొరికి మనదేశ ఆర్థికవ్యవస్థ బాగుపడేది. మనదేశ ద్రవ్యోల్బణాన్ని ఉంచడానికి ధరలు పెరగకుండా చేయడానికి ఆర్‌బిఐలో పనిచేసని మాజీ గవర్నర్లు, ఆర్థిక నిపుణులు, సలహాలు, సూచనలు కేంద్ర ప్రభుత్వం తీసుకోదు. ఏవేవో కాకిలెక్కలు, కుంటిసాకులు మాత్రం చెపుతుంది. ●

# భారంగా పరిణమించిన 'ట్రూఅప్' ఛార్జీలు!

బి.మధుపాళి

మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన తయారైంది పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి. అసలే కరోనా మొదలైనప్పటి నుంచి అత్యధిక శాతం ప్రజలు ఆదాయాన్ని కోల్పోయి నానాయతన పడుతున్నారు. దీనికితోడు తాజాగా కేంద్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేర సర్వీస్‌కు రూ. 500 మేర కరెంటు బిల్లుల వసూలుకు శ్రీకారంచుట్టడంతో ముఖ్యంగా పేద, మధ్యతరగతి ప్రజానీకం దిక్కుతోచని పరిస్థితుల్లోకి నెట్టివేయబడ్డారు. ఒక విధంగా చెప్పాలంటే వారి పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడిన చందాన తయారైంది అనే మాట సత్యదూరం కాదు. ఈ ట్రూ అప్ ఛార్జీల మోత వడ్డన దాదాపు మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని విద్యుత్ అధికారులు ప్రజలకు తెలియచేయడంతో వారు అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు అనే మాట కాదనలేని వాస్తవం. ఇక విద్యుత్‌ను ఎక్కువగా వాడని గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం ఇప్పుడు ఈ ట్రూ ఆప్ చార్జీలా పుణ్యమా అని కరెంటు బిల్లులు ఆకాశాన్ని అంటడడంతో ఈ దారుణ పరిస్థితిని చూసి వారు కక్కలేక మింగలేక లోలోన దిగాలు పడుతున్నారు అనే మాట కఠోర వాస్తవం. ఇప్పటికే కూరగాయల నుంచి నిత్యావసర వస్తువుల దాకా దాదాపు అన్ని ధరలు చుక్కలను అంటి ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోవడంతో పేద, మధ్యతరగతి వర్గాల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలాగా తయారయింది.దానికి తోడు అగ్గికి వాయువు తోడైనట్లు ఈ ట్రూ అప్ ఛార్జీల దండన వారిని మరింత కృంగుబాటుకు గురి చేస్తున్నది అనడంలో సందేహం లేదు. ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, పేద, సామాన్య ప్రజలకు కొంతలో కొంత ఊరటను ఇస్తున్నప్పటికీ ఈ పన్నుల వడ్డన మాత్రం వీరి ఇబ్బందులను ఏమాత్రం పట్టించుకోకుండా వారు పన్నుల మోతను ప్రజలపై వేయడమే పనిగా



పెట్టుకోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు చేయని నేరానికి శిక్ష అనుభవించినట్లుగా వారు విద్యుత్‌ను అధికంగా వాడుకున్నా కూడా వారి నుంచి ఈ కేంద్ర ప్రభుత్వం ముక్కుపిండి మరీ వసూలు చేస్తుండటంతో చేసేదేమీ లేక వారంతా తమ తలలు బాదుకుంటూ లబోదిబోమంటున్నారు. ఏదిఏమైనా కేంద్ర సర్కారు అమలు చేస్తున్న ఈ పన్నుల మోత వ్యవహారంతో పేద, మధ్యతరగతి వర్గాల జీవితాలు ముందునొయ్యి వెనుక గొయ్యిలా తయారై ఏ మాత్రం సంతృప్తికరంగా ముందుకు సాగడం లేదు అనేది పచ్చి యదార్థం. ఏమైనా ఇప్పటికైనా మన కేంద్ర పాలకులు ఈ పన్నుల పేరుతో పేద,మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే కార్యక్రమాలకు స్వస్తిపలికి వారికి పన్నుల బాదుడు అనే నరక కూపంనుంచి వీలైనంత త్వరగా బయటపడేసే బాధ్యత ముమ్మాటికీ ఈ కేంద్రసర్కారు పెద్దలదే.లేకపోతే ఈ పేద,మధ్యతరగతి వర్గాల నుంచి రానున్న కాలంలో ఈ కేంద్ర సర్కారు తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొనే ప్రమాదం సైతం పొంచి ఉంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇంకా చెప్పుకుంటూపోతే ఈ కేంద్ర సర్కారుకు ముందున్నది ముసళ్ల పండుగ అన్న రీతిన వారు తమ మొండి వైఖరిని మార్చుకోకుండా అయినా దానికి కానీ దానికి ఇలా బలవంతపు పన్నులను పేద, మధ్యతరగతి వర్గాల నుంచి ఇష్టానుసారంగా వసూలు చేస్తూపోతే మాత్రం ఈ కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ రానున్న కాలంలో అగమ్యగోచరంగా తయారై చివరకు వారి పునాదులు సైతం కదిలే పరిస్థితి ఉత్పన్నం కావొచ్చు.తస్మాత్ జాగ్రత్త! ఎందుకంటే ఒక ప్రభుత్వాన్ని కూల్చాలన్నా, నిలబెట్టాలన్నా ఈ ప్రభుత్వాన్ని ఓట్లు వేసి ఎన్నుకున్న ప్రజల చేతుల్లోనే ఉంటుంది. అనే బహిరంగ వాస్తవాన్ని ఈ కేంద్ర ప్రభుత్వం పెద్దలు ఎలాంటి పరిస్థితుల్లో మరువరాదు. పేద, మధ్యతరగతి జీవితాలు ఎలాంటి కష్టనష్టాలకు గురికాకుండా చాలా ఆరోగ్యకరంగా సౌకర్యవంతంగా మరోపది కాలాలపాటు దిగ్విజయంగా సాగిపోవాలి. ●

# విషవాయువులతో ప్రాణాంతకమవుతున్న మొక్కలు



డాక్టర్ నీలం సంపత్

భూమిపై ముప్పైమూడు శాతం అడవులుంటే అవి తగు వర్షపాతంతో భూమండలానికి అవసరమైన జల సంపదను సృష్టించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు వెన్నుదన్నుగా ఉంటాయని అనాదిగా శాస్త్రవేత్తలు ఘోషిస్తున్నాయి. అడవిలో భాగమైన అనేక రకాలైన సాంప్రదాయ మొక్కలు మానవాళి తన జీవన యానంలో భాగంగా సృష్టిస్తున్న అనేక రకాలైన జల,వాయు, కాలుష్యాలను తమ ఆహారంగా స్వీరిస్తూ మనవాళి ఆరోగ్యకరమైన జీవనాన్ని సమకూర్చడానికి అవసరమైన ప్రాణవాయువును వరంగా ప్రసాదించడం ద్వారా ప్రకృతిని దేవతగా మార్చి మనిషికి ప్రకృతికి మధ్య విడదీయలేని సంబంధాన్ని సృష్టించిన వైనం బహిరంగ రహస్యమే. ఈనేపథ్యంలో మనుషులు అడవులను తమ అవసరాలను తీర్చుకోవడానికి కాకుండా వారిలోని అత్యాశను తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో అవి విధ్వంసం పాలవుతుండడం దానికి తోడు మనుషులు భోగ లాలసతతో కూడిన జీవనాన్ని గడపడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో సృష్టించిబడుతున్న అనేక రకాల వాహనాలు, ఎ.సి.లు రిఫ్రిజియేటర్ల వాడకం ఫలితంగా క్లోరోఫ్లోరో విషవాయువులు ఉత్పత్తవడం, తద్వారా సూర్యుడి అణుధార్మిక కిరణాల బారి నుండి రక్షించే బాధ్యతను నిర్వర్తించే ఓజోన్‌పొర దెబ్బతిని భూతాపం పెరిగిపోవడం జరుగుతోంది. అన్ని రకాల కాలుష్యాలను హరించే శక్తి కలిగిన అడవులు అంతరిస్తున్న కారణంగా పర్యావరణం విధ్వంసం పాలవుతోంది. ఐక్యరాజ్యసమితి గోల్డెన్ గోల్స్ రూపంలో రెండువేల ముప్పై వరకు అనివార్యంగా అన్ని ప్రపంచ దేశాలు నెరవేర్చాల్సి న లక్ష్యాలలో పర్యావరణ పరిరక్షణను చేర్చడం ద్వారా సుస్థిరతతో కూడిన మానవాభివృద్ధి తమ లక్ష్యంగా ప్రకటించిన వైనం బహిరంగ రహస్యమే. అందులో భాగంగా మన దేశం సైతం అటవీ రక్షణ, అభివృద్ధికివసరమైన సమగ్ర చర్యలను తీసుకోవడానికి అవసరమైన అటవీ విధానాన్ని రూపొందించడం ద్వారా సామాజిక అడవుల పెంపకం, ఉమ్మడి అటవీ విధానం, వన సంరక్షణ సమితుల ఏర్పాటు ద్వారా అడవుల పునరుద్ధరణ, అడవుల పెంపకంతో దేశంలో అటవీ విస్తీర్ణతను పెంచడానికి తగు చర్యలను తీసుకోవడానికి ప్రయత్నించడం గమనార్హం. 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆనాడు రాష్ట్రంలో భూమిపై ఇరవై నాలుగు శాతంగా ఉన్న అడవిని ముప్పైమూడు శాతంగా మార్చడం కోసంఎంతో ప్రతిష్టాత్మకంగా హరితహారం రూపంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ మొత్తంలో మొక్కలు నాటే కార్యక్రమానికి పూనుకోవడం అభినందనీయమే. అందులో భాగంగానే క్లోనోకార్పస్‌గా పిలవబడే కోన్ అనగా శంకురూపంలోనున్న ఈ దెయ్యపు మొక్క మధ్య ప్రాచ్యదేశాలైన దుబాయి, కువైట్, ఇరాన్‌ల నుండి తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశించిందని చెప్పక తప్పదు. లోతుగా చొచ్చుకుపోయే విస్తృతితో తక్కువ నీటితో



అత్యంత తక్కువ కాలంలోనే ఏపుగా ఎదిగి చూపరులను మైమరిపించే అందంతో ఎంతో గుబురుగా పచ్చగా నిటారుగా పెరిగే ఈ మొక్కలు నేడు పట్టణీకరణలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాలలోని అన్ని ప్రముఖ పట్టణాలు, విశాలమైన ఆవరణలతో కూడిన విశ్వవిద్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ప్రముఖంగా దర్శనమిస్తున్నాయి. ఓవైపు ఐక్యరాజ్యసమితి నిర్దేశాలు మరోవైపు ప్రపంచ బ్యాంకు నిధులతో దేశంలో పెద్దఎత్తున రహదారుల నిర్మాణం జరుగుతోంది. రహదారులకిరువైపున మాత్రమే కాదు సదరు రహదారులను విభజించే డివైడర్లపై సైతం ఈ అందమైన పచ్చనైన మొక్కలను నాటడం ద్వారా రాష్ట్రంలో పట్టణాలకన్నిటికీ అదనపు అందాలను సమకూర్చడంతోపాటు భూమిపై అటవీ విస్తీర్ణతను పెంచవచ్చనే పాలకుల ఆలోచన ఫలితంగా రాష్ట్రంలోని కరీంనగర్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్ లాంటి అన్ని పట్టణాలలో లక్షల సంఖ్యలో ఈ ఏడాకుల చెట్ల మొక్కలు నాటబడిన వైనం మనకు తెలిసిందే. అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని నర్సరీలలో ఈ మొక్కల పెంపకం అనివార్యంగా మారింది. వేలంవెర్రిగా ఈ మొక్కలు పట్టణాల నుండి పల్లె ప్రకృతివనాల ఏర్పాటులో భాగంగా గ్రామ పంచాయతీల వరకు విస్తరించడం కొసమెరుపు.మొక్కల సహజ లక్షణం కార్బన్‌డై యాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, నత్రజని లాంటి అన్ని రకాల విషవాయువులను జీర్ణించుకొని మానవాళికి జీవించడానికి అవసరమైన ఆక్సిజన్‌ను కానుకగా ప్రసాదించడంతోపాటు పూలు, పండ్లతోపాటు రకరకాల ఫలసహాయంతో మానవాళి ఆహారపు అవసరాలను తీర్చడమే కాకుండా పశుసంపద ఆకలిని తీర్చడానికి సైతం ఉపయోగపడడం. కానీ ఈ కోనా కార్బస్ మొక్కలు ఏ రకమైన ఫల సహాయాన్ని అందించకుండా కనీసం జంతువులకు మేతగా కూడా పనికిరాకుండా ఉండడంతోపాటు పుష్పించేకాలంలో సృష్టించబడుతున్న పుప్పొడి రేణువులతో అత్యంత దుర్గంధ పూరితమైన వాసనను వెదజల్లుతూ వాటి పరిసరాలలో అనివార్యంగా తిరుగాడే వాహనదారులను, కాలినడకన సంచరించే పాదచారులను, మరీ ముఖ్యంగా స్థానిక సంస్థల్లో పనిచేసే సానిటరీ, ఉద్యానవన సిబ్బందిని ట్రాఫిక్ పోలీసులను అస్తమా, బ్రాంకైటిస్ లాంటి అనేక శ్వాసకోశ వ్యాధుల బారినపడేటట్లు చేయడంతోపాటు వారి కిడ్నీలపై సైతం దుష్ప్రభావాన్ని కలిగిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో ఈ విషపు మొక్కల బారిన పడి అనారోగ్యం పాలవుతున్న చైతన్యవంతులైన ప్రజల ఆందోళనల నేపథ్యంలో కోనోకార్పస్ మొక్కలు వెదజల్లుతున్న విషవాయువులపై అధ్యయనం చేసి వృక్షశాస్త్రవేత్తలు సదరు మొక్కలునిజంగానే విషవాయువులను సృష్టిస్తున్నాయని ధృవీకరించడం జరిగింది. మరోవైపు ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులైన డాక్టర్లు సైతం సదరు మొక్కలు పుష్పించే పుప్పొడి రేణువులు ఊపిరితిత్తులను పాడు చేస్తున్న నేపథ్యంలో యేటా అక్టోబర్‌నుండి జనవరి మాసం వరకు మొగ్గలుగా ఉన్నప్పుడే వాటిని ప్రూనింగ్ చేయడం ద్వారా కొంత మేరకు సదరు మొక్కలు సృష్టించే దుష్ప్ర భావం నుండి ప్రజలను కాపాడవచ్చని తెలియచేశారు. మరోవైపు తీరప్రాంతాలలో నాటడానికిఅనువైన ఈజాతి మొక్కలు అత్యంత లోతుగాతమ వేర్లను విస్తరించే స్వభావాన్ని కలిగిన కారనంగా ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పైపులైన్ల,డ్రైనేజ్, భూమిలోపల నుండి వేసిన కేబుల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ మొక్కలను సమూలంగా నిర్మూలించే బాధ్యత ప్రభుత్వానిదే.●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాంగ్రెస్ సమావేశంలో క్యాండీక్రష్ ఆడిన సిఎం ఫోటో షేర్ చేసి, బిజెపి విమర్శలు

**రాయ్‌పూర్, అక్టోబరు 11:** అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న ఛత్తీస్‌గఢ్‌లో రాజకీయం మరింత వేడెక్కింది. కీలక సమావేశంలో ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్ తన ఫోన్‌లో క్యాండీక్రష్ ఆడుతున్న ఫోటోను షేర్ చేసిన బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది.



దీనికి బఘేల్ కూడా అంతే ఘాటుగా బదులిచ్చారు. అసలేం జరిగిందంటే.. రాయ్‌పూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాత్రి స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి బఘేల్ తన ఫోన్‌లో గేమ్ ఆడుతూ కనిపించిన ఓ ఫోటోను బిజెపి తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసింది. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక కోసం ఈ సమావేశం జరిగినట్లు తెలుస్తోంది. అలాంటి సమావేశంలో బఘేల్ గేమ్ ఆడుతూ కనిపించడంతో బిజెపి వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. 'ఎంత ప్రయత్నించినా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవదని సిఎం భూపేశ్ బఘేల్‌కు తెలుసు. అందుకే ఆయన రిలాక్స్ అవుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక కోసం జరిగిన ఈ సమావేశంపై దృష్టిపెట్టే బదులు, క్యాండీక్రష్ ఆడుకోవడమే మేలని ఆయన భావించి ఉంటారు' అని బిజెపి ఎద్దేవా చేసింది. దీంతో ఈ ఫోటో కాస్తా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే బిజెపి విమర్శలను సిఎం బఘేల్ స్పందించారు.' అంతకుముందు నేను బైక్ నడిపినప్పుడు, ఛత్తీస్‌గఢ్ సంప్రదాయ ఆటలను ఆడితే బిజెపి అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు సమావేశానికి ముందు నేను క్యాండీక్రష్ ఆడిన ఫోటోను షేర్ చేస్తూ విమర్శలు చేసింది. నిజం చెప్పాలంటే నా ఉనికే వారికి నచ్చట్లేదు. కానీ ఎవరు ఉండాలో? ఎవరు ఉండకూడదో నిర్ణయించేది రాష్ట్ర ప్రజలే. నేను సంప్రదాయ ఆటలు ఆడుతూ క్యాండీక్రష్ కూడా నా ఫేవరెట్ గేమ్. ఇప్పటివరకు అన్ని లెవల్స్ దాటేశాను. ఇక ముందు కూడా ఇదే కొనసాగిస్తా. ఇక వచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో ఛత్తీస్‌గఢ్ మొత్తానికి తెలుసు' అని సిఎం బిజెపిని దుయ్యబట్టారు.

# రాజస్థాన్ ఎన్నికల తేదీ మార్పు : ఇసి కీలక నిర్ణయం

**జైపూర్, అక్టోబర్11:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల తేదీలో మార్పు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీలో మార్పు చేసింది. నవంబర్ 23న జరగాల్సిన పోలింగ్ తేదీని నవంబర్25కి మారుస్తూ బుధవారం మధ్యాహ్నం ఓ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాలకు అక్టోబర్9న కేంద్ర ఎన్నికల సంఘం (ఇ.సి) ఎలక్షన్ షెడ్యూల్‌ను ప్రకారం రాజస్థాన్ అసెంబ్లీ పోలింగ్ నవంబర్23న (గురువారం) జరగాల్సి ఉంది. ఇదే రోజు అక్కడ దేవ్ ఉథాని ఏకాదశి. దాంతో ఆ రాష్ట్రంలో 50వేల కంటే ఎక్కువ వివాహాలు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాంతో మొత్తం 200 అసెంబ్లీ స్థానాల్లో ఓటింగ్ శాతం తగ్గిపోయే అవకాశం ఉందని భావిస్తున్నారు. రాజస్థానీలు దేవ్ ఉథాని ఏకాదశి రోజున వివాహాలు నిర్ణయించుకోవడానికి ఆసక్తి చూపుతుంటారు. ఈ నేపథ్యంలోనే పోలింగ్ తేదీని మార్చాలంటూ పలు రాజకీయ పార్టీలు, సామాజిక సంస్థల నుంచి ఈసీకి విజ్ఞప్తులు వచ్చాయి. అలాగే ఓటర్లు పోలింగ్‌కు దూరమయ్యే అవకాశాలు ఉండొచ్చని. అందువల్ల పోలింగ్ ఏతదీ తేదీని మార్చాలంటూ మీడియా సంస్థల వేదికగా వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఈ మేరకు రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నవంబర్ 25కి మార్పుచేస్తూ కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది.






# 'నాక్ ఆన్ ది రూఫ్' విధానానికి మంగళం

## ఇజ్రాయెల్ కఠిన నిర్ణయం

జెరూసెలం, అక్టోబరు11:హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ విషయంలో ఉగ్రవాదులు ఇజ్రాయెల్ విషయంలో అన్ని రెడ్‌లైన్స్ దాటేశారు. ఫలితంగా ఇప్పుడు ఇజ్రెయెల్ కూడాఎటువంటి దయాదాక్షిణ్యాలు దాడులు చేయాలని నిర్ణయించినట్లు ఈ క్రమంలోనే ఇన్నేళ్లు పాటించిన నాక్ ఆన్‌ది రూఫ్ విధానం అమలు ఆపేసినట్లు తెలుస్తోంది. గాజా పౌరులకు ఇది ప్రాణాంతకంగా మారనుంది. హమాస్ ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదనే పట్టుదలతో ఉన్న ఇజ్రాయెల్ దళాలు(ఐడీఎఫ్) కీలకమైన నాక్ ఆన్ ది రూఫ్ విధానానికి స్వస్తి చెప్పే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే గాజాలో భారీగా రక్తపాతం తప్పదు. దాదాపు పుష్కరకాలం క్రితం తీసుకువచ్చిన ఈ ఎత్తుగడతో గాజాలో చాలామంది పౌరులు ఇజ్రాయెల్ దాడుల కంటే ముందే సురక్షిత ప్రాంతాలకు వెళ్లేవారు కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. తమ మధ్య తిరుగుతూ తలదాచుకున్న హమాస్ మూకలు సృష్టించిన నరమేధం.. గాజావాసులకు ఇప్పుడు ప్రాణాంతకంగా మారింది. 2006లో ఓ సొరంగ మార్గం ద్వారా ఇజ్రాయెల్ సైనికుడు గిలాద్‌ను హమాస్ కిడ్నాప్ చేసింది. తర్వాత ఐడీఎఫ్ బలగాలు గాజాలో ఆ సొరంగం ఉన్న ఇంటిపై దాడిచేసి ముష్కరులను హతమార్చాయి. ఆ తర్వాత సొరంగాన్ని పూడ్చివేశాయి. వెంటనే హమాస్ కస్సం రాకెట్లను ఇజ్రాయెల్‌పై ప్రయోగించడం. దానికి జవాబుగా ఐడీఎఫ్ వైమానికి దాడులను చేయడం జరిగిపోయాయి. ఇజ్రాయెల్ దౌత్యవేత్తలు శాంతికోసం ఈజిప్ట్‌తో చర్చలు జరుపుతుండగానే.. ఐడీఎఫ్ బలగాలు హమాస్‌పై టార్గెట్ చేసుకోదగ్గ లక్ష్యాలను సేకరించడం ఇందులో హమాస్ సాయుధాలకు ఆశ్రయం ఇచ్చే కార్యాలయాలు, ఆయుధ కేంద్రాలు, కమాండ్ పోస్టులు, టన్నెల్స్‌ద్వారాలు, రాకెట్ లాంఛర్లు, ఇళ్ళు, పాఠశాలలు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు వంటివి ఉన్నాయి. ఆ తర్వాత ఆపరేషన్ క్యాస్ట్ లీడ్‌ను ప్రారంభించాయి. భారీ సంఖ్యలో ఫైటర్‌జెట్‌లు, హెలికాప్టర్ గన్‌షిప్‌లు విరుచుకు పడ్డాయి 170 లక్ష్యాలను భస్మీపటలం చేశాయి. కానీ ఈ దాడిలో 200 మంది గాజా వాసులు మరణించారు. దీంతో ఐరాస నిజనిర్ధారణ కమిటీ ఇజ్రాయెల్ యుద్ధనేరాలకు పాల్పడిందని ఆరోపించింది. కానీ ఈ ఆపరేషన్ సమయానికి ఇజ్రాయెల్ అంతర్గత సెక్యూరిటీ సంస్థ షిన్‌బెట్, ఐడీఎఫ్ కలిసి దాడులకు ముందు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించాయి. ఇందుకోసం గాజాలోని భవన యజమానుల ఫోన్ నంబర్లను అతి కష్టం మీద ఐడీఎఫ్ సంపాదించింది. టార్గెట్ భవనానికి చెందిన యజమానులకు ముందు ఫోన్ చేసి చెప్పాని నిర్ణయించుకున్నాయి. ఈ జాబితాను రెండుగా విభజించారు. ఉగ్రవాదులు, వారి సానుభూతిపరులు మాత్రమేనక్కిన టార్గెట్లపై ఎటువంటి హెచ్చరికలు లేకుండా దాడి చేయడం ఒకటికాగా, ఉగ్రవాదులు ఆయుధాలు దాచిన ఇళ్లు, భవనాలు, షాపులు, వైద్యశాలలు వంటి వాటికి ముందే ఫోన్‌చేసి మరో ఐదు నిమిషాల్లో బాంబింగ్ జరుగుతుందని తక్షణమే వెళ్లిపోవాలని అరబిక్ భాషలో హెచ్చరించడం మరొకటి ప్రజలు పారిపోయారని గుర్తించాకే బాంబులు జారవిడిచేవారు, ఈ బాంబులు జారవిడిచేందుకు ప్రత్యేక నిబంధలను ఐడీఎఫ్ పాటించింది. ఈ విధానం సామాన్య పౌరుల మరణాలను గణనీయంగా తగ్గించింది. కొన్నాళ్ల తర్వాత ఈ విధానాన్ని హమాస్ ఉగ్రవాదులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు. ప్రజలు టార్గెట్ ఇళ్ల నుంచి పారిపోతే ఇజ్రాయెల్ వాటిని పేల్చేస్తుందని.. అదే పారిపోకుండా అక్కడే ఉంటే పేల్చదని గాజాలోని ఉగ్రవాలు భావించారు. ఓ ఆపరేషన్ సమయంలో ఇంటిని ఖాళీ చేయడానికి భవన యజమాని నిరాకరించాడు. పైగా డ్రోన్‌కు అసభ్య సంకేతాలు చూపించాడు. దీంతో నాడు ఆ ఇంటిపై దాడిని ఇజ్రాయెల్ ఆపేసింది. ఆ తర్వాత ఐడీఎఫ్ వ్యూహకర్తలు వార్నింగ్ షాట్స్ పద్ధతిని రూపొందించారు. ప్రజలకు హాని జరగకుండా ఆ రక్షిత భవనాన్ని ఖాళీ చేయించేందకు ప్రత్యేక తూటాలు కాల్చేవారు. అక్కడి నుంచి ప్రజలు పారిపోయాక భవంపై దాడిచేసేవారు. దాడుల గోప్యత దెబ్బతిన్నా ఇజ్రెయెల్ దీనిని పాటించింది. తాజాగా ఐడీఎఫ్ ప్రతినిధి రిచర్డ్ హెక్ట్ మాట్లాడుతూ.. మిలటరీ, పౌర లక్ష్యాలను విభజించడం చాలా కష్టంగా మారిందన్నారు. హమాస్ దాడి తర్వాత ఐడీఎఫ్పునాక్ ఆన్ దిరూఫ్ విధానానికి స్వస్తి చెప్పిందనే వార్తలొచ్చాయి. దాడికి ముందు తమకు మెచ్చరికుల అందలేదని గాజా పౌరులు చెబుతునా్ౖరడు. వీటిపై రిచర్డ్ హెక్టె స్పందిస్తూ ..ు హమాస్ కూడా నాక్ ఆన్ దిరూఫ్ పాటించలేదు కదా. వారు వచ్చి మా అంబులెన్స్‌పై గ్రెనేడ్‌లు విసిరేటప్పుడు ముందస్తుగా చెప్పలేదే. ఇది యుద్ధం.. దీని ప్రమాణాలు భిననంనగా ఉంటాయ్ను అని పేర్కొన్నారు. దీంతో ఈ సారి గాజాలో మరణాల సంఖ్య భారీగా ఉంటుందని అంతర్జాతీయ పరిశీలకు ఆందోళన చెందుతున్నారు. ఇటీవల హమాస్ నాయకులు ముందస్తు హెచ్చరికలుతో దాడులు చేయాలంటూ ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేయడం వెనుక కారణం ఇదే.

# 'పిండం గుండె చప్పుడు ఆపాలని' ఏ కోర్టు చెబుతుంది: సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు11:** ఢిల్లీలోని ఓ గర్భవిచ్ఛిత్తి కేసులో భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. 26 వారాల గర్భస్థశిశువు బతికే అవకాశాలు బలంగా ఉన్నాయంటూ వైద్యబృందం ఇచ్చిన తాజా నివేదికపై సుప్రీం కోర్టు స్పందించింది. పిండం గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చేబుతుందని ప్రశ్నించింది. గతంలో గర్భవిచ్ఛిత్తికి అనుమతివ్వగా.. తాజాగా గర్భస్థ శిశువు బతికే అవకాశాలు వైద్యులు చెప్పడంతో సుప్రీం కోర్టు ఇలా వ్యాఖ్యానించింది. తన గర్భవిచ్ఛిత్తికి అనుమతించాలని కోరుతూ ఇద్దరు పిల్లలున్న ఓ వివాహిత ఇటీవల సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తాను కుంగుబాటులో బాధప దుతున్నానని, మూడో చిన్నారిని పెంచేందుకు ఆర్థికంగా, మానసికంగా సిద్ధంగా లేనని పేర్కొన్నారు. వీటిని పరిగణలో తీసుకొని సుప్రీమ్ కోర్టు ఎయిమ్స్ వైద్యుల నివేదిక మేరకు అక్టోబర్ 9న అనుమతిచ్చింది. అయితే అప్పటికే 25 వారాలు దాటటంతో కేంద్రం సుప్రీ కోర్టును ఆశ్రయించిన క్రమంలో ఆ మహిళను పరిశీలించన వైద్యబృందం పిండం బతికి ఉండే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయంటూ తాజా నివేదిక ఇచ్చింది. ఈ నివేదికపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం తాత్కాలికంగా వాయిదా వేయాలని అక్టోబర్10న ఎయిమ్స్ వైద్యులను ఆదేశించింది. ఈ కేసును జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ ఈబీవీ నాగరత్నంలతో కూడిన సుప్రీం ధర్మాసనానికి సిఫార్సు చేయగా, బుధవారం విచారణ చేపట్టింది. గర్భవిచ్ఛిత్తివల్ల మహిళలకు ఎటువంటి సమస్య ఉండదని వైద్య తొలుత ఇచ్చిన నివేదికను సుప్రీం ధర్మాసనం ప్రస్తావించింది. వైద్యులు ఇచ్చిన తాజా నివేదికపై అసహనం వ్యక్తం చేసింది. గర్భస్థ శిశువు బతికుండే అవకాలు ఉంటాయని అప్పుడే ఎందుకు చెప్పలేకపోయారు? అని ప్రభుత్వం తరఫు హాజరైన సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీని ప్రశ్నించింది. జీవం ఉన్నగర్భస్థ శిశువు గుండె చప్పుడు ఆపాలని ఏ కోర్టు చెప్తుంది. ఏ కోర్టు చేస్తుంది? నా విషయానికొస్తే నేనలా చేయను అని జస్టిస్ కోహ్లీ అభిప్రాయ పడ్డారు. తదుపరి ఆ మహిళా ఆమె భర్త తో



మాట్లాడి తుది నిర్ణయాన్ని చెప్పాలని ఆ మహిళకు సూచించారు. అయినా ఆ మహిళ గర్భాన్ని కొనసాగించ డానికి నిరాకరించింది. కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది. దీనిపై ద్విసభ్య ధర్మాసనంలోనూ ఏకాభి ప్రాయం రాలేదు చివరకు ఈ కేసు విస్తృత ధర్మాస నానికి సిఫార్సు చేయాలని సీజేఐకి సూచింది. సుప్రీకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం ముందు ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించండం పట్ల జస్టిస్ నాగరత్న దర్మాసనం అసంతృప్తి వ్యక్తంచేసింది. ఒక దర్మాసనం నిర్ణయం తీసుకునేటప్పుడు ఎటువంటి విజ్ఞప్తి లేకుండా త్రిసభ్య ధర్మాసనంకు ఎలా అప్పీలు చేస్తారని ప్రశ్నించింది. కేంద్రప్రభుత్వమే ఇలా చేస్తే ప్రైవేటు పార్టీలు కూడా ఇదే అనుసరిస్తాయని కేంద్ర ప్రభత్వంపై వ్యాఖ్యానించింది. దేశంలో చట్టపరంగా సురక్షితంగా, 20 నుంచి 24 వారాల్లోపు గర్భస్రావం చేయించుకునే హక్కు ఉందని స్పష్టర్ట చేసింది.



# భారత్, కెనడా విదేశాంగ మంత్రుల రహస్య భేటీ!

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్, కెనడా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్, కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ అమెరికాలో రహస్యంగా సమావేశమైనట్లు సమాచారం. ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ప్రతిష్టంభన నెలకొన్న తరుణంలో కొన్ని రోజుల కిందట వారిద్దరూ భేటీ అయ్యి సంక్షోభాన్ని నివారించడంపై చర్చించినట్లు బ్రిటన్‌కు చెందిన ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. అయితే కెనడా లేదా భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఈ సమావేశాన్ని ధృవీకరించలేదు. కాగా, ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జార్ హత్యలో భారత ఏజెన్సీల ప్రమేయంఉందని కెనడా ఆరోపించింది. ఇందుకు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆ దేశ పార్లమెంట్‌లో అన్నారు. అలాగే భారత్ సీనియర్ దౌత్యాధికారిని కెనడా నుంచి పంపించేశారు. ఈ ఆరోపణలను భారత్‌ఖండించింది. ప్రతిగా కెనడా దౌత్యాధికారిని భారత్ నుంచి బహిష్కరించింది. మరోవైపు ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత దెబ్బతినడంతో కెనడా దౌత్యాధికారుల తరలింపుకు భారత్ ఇటీవల డెడ్‌లైన్ విధించింది. దీంతో సుమారు 30 మంది కెనడా దౌత్యవేత్తలను భారత్ నుంచి మలేషియా, సింగపూర్‌కు ఆ దేశం తరలించింది. ఈ పరిణామాల నేపథ్యంలో దౌత్య సంబంధాల పునరుద్ధరణలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలి అమెరికాలో సమావేశమైనట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసిందని బ్రిటన్ వార్తా పత్రిక ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది.



# వ్యవసాయ పరిశోధనా సంస్థకు స్వామినాథన్ పేరు సిఎం ఎంకె స్టాలిన్

**చెన్నై, సెప్టెంబర్11:** సెప్టెంబర్ 28న ఎం.ఎస్. స్వామినాథన్ చెన్నైలో కన్నుమూశారు. ఆయన ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరితవిప్లవ పితామహుడు ఎం.ఎస్. స్వామినాథన్‌కు మరింత గౌరవం కల్పించేలా తమిళనాడు సీఎం స్టాలిన్ కీలక ప్రకటన చేశారు. తమిళనాడు అసెంబ్లీలో సీఎం ఎంకే స్టాలిన్ కీలక ప్రకటన చేశారు. తంజావూరులోని వ్యవసాయ కళాశాల పరిశోధనా సంస్థకు ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, భారత హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ పేరు పెడుతున్నట్టు తెలిపారు. అలాగే, తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్లాంట్ ప్రొపగేషన్, జెనిటిక్స్ విభాగంల్లో టాపర్లుగా నిలిచిన వారిని సత్కరించేందుకు స్వామినాథన్ పేరిట అవార్డును ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ.. తంజావూరులోని ఈచన్‌కోట్టైలో ఉన్న ఇన్‌స్టిట్యూట్‌ను డాక్టర్ ఎం.ఎస్ స్వామినాథన్ అగ్రికల్చరల్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌ట్యూట్‌గా మారుస్తామని ప్రకటించారు. పద్మవిభూషణ్, మెగసెసే అవార్డులతో పాటు అనేక జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలతో గౌరవం పొంది స్వామినాథన్‌ను గౌరవించుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 1960వ దశకంలో దేశంలో హరిత విప్లవానికి స్వామినాథన్ చేసిన కృషిని స్టాల్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈయన చేసి పనిని ప్రశంసించారు. స్వామినాథన్ 1969లోనే వాతావరణ మార్పుల గురించి మాట్లాడారని ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు.

# గాజాలోని భారతీయుల కోసం ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్ ఏర్పాటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఇజ్రాయెల్ సేనలుర హమాస్ ఉగ్రవాదుల మధ్య భీకర పోరు కొనసాగుతోంది. హమాస్ ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా ఇజ్రాయెల్ గాజా వైపు దూసుకుపోతోంది. దాంతో గాజాలో ఉన్న భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక అత్యవసర హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేసింది. ప్రస్తుతం నెలకొన్న భద్రతాపరిస్థితుల దృష్ట్యా పాలస్తీనాలోని భారతీయులు ఎవరైనా సరే తమకు అత్యవసర పరిస్థితి ఎదురైతే భారతదేశ ప్రతినిధి కార్యాలయాన్ని నేరుగా సంప్రదించవచ్చు. వారికి సహాయం చేయడానికి ఈ అత్యవసర హెల్ప్‌లైన్ 24 గంటలు అందుబాటులో ఉంటుందని పాలస్తీనాలోని భారత రాయబార కార్యాలయం ట్విటర్‌లో ఒక ప్రకటనను పోస్టు చేసింది. ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి చేసిన నేపథ్యంలో ఇజ్రాయెల్ రక్షణ దళం ప్రతీకార దాడిని ప్రారంభించింది. ముఖ్యంగా గాజాలో దాక్కున్న ఉగ్రవాదులను మట్టుపెట్టేందుకు యత్నిస్తోంది. యుద్ధం కారణంగా రెండు దేశాల్లో దాదాపు 3600 మంది మరణించారు. వేల మంది ప్రజలు గాయపడ్డారు. అత్యంతదారుణ స్థితిలో ఉన్న 1200 మృతదేహాలను ఇజ్రాయెల్ ఆర్మీ బృందాలు గుర్తించాయి. వాటిలో అధికశాతం ఆయుధ రహితులైన సామాన్యులవి కావడం గమనార్హం. తమ దేశంలోనూ రద్దీగా ఉండే పాలస్తీనియన్ ఎన్‌క్లేవ్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల కారణంగా 1,055 మంది మరణించినట్లు గాజా అధికారులు వెల్లడించారు. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన దాడిలో గాజాలో వెయ్యికిపైగా భవనాలు నేలమట్టమైనట్లు సమాచారం. సుమారు 23 లక్షల మంది ప్రజలకు నీరు, ఆహారం, విద్యుత్ సరఫరా నిలిచిపోయినట్లు తెలిసింది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే 2.6 లక్షల మంది గాజాను వీడారని ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ వెల్లడించింది. ఇదిలా ఉండగా సామాన్య పౌరులు ఎన్‌క్లేవ్ నుంచి తప్పించుకోవడానికి వీలుగా మానవతా కారిడార్‌ను ఏర్పాటు చేయాలని యూరోపియన్ యూనియన్ పిలుపునిచ్చింది.

# మారియన్ బయోటెక్‌లో తయారీకి యుపి అనుమతి

**ఉజ్బెకిస్థాన్, అక్టోబరు 11:** ఉజ్బెకిస్థాన్‌లో 65 మంది చిన్నారుల ప్రాణాలు పోవడానికి కారణమైన భారత ఫార్మా కంపెనీ మారియన్ బయోటెక్ ఉదంతం గుర్తుండే ఉంటుంది. మారియన్ తయారు చేసిన దగ్గు మందులో హానికారకాలు అధిక పరిమాణంలో ఉన్నట్లు, వీటి కారణంగానే చిన్నారులు ప్రాణాలు కోల్పోయినట్లు ఉజ్బెకిస్థాన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ గతేడాది ప్రకటించడం విశేషం. ఈ పరిణామం తర్వాత మారియన్ బయోటెక్ ప్లాంట్‌లో తయారీ కార్యకలాపాలు నిలిపివేయాలంటూ యుపి ప్రభుత్వం ఆదేశించింది. ఈ యేడాది మార్చి నుంచి మారియన్ బయోటెక్ యుపి ప్లాంట్ మూతపడి ఉంది. డైఎథిలీన్ గ్లైకాల్, ఎథిలిన్ గ్లైకాల్ ఆమోదనీయం కానా స్థాయిల్లో ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైంది. ఈ ఇంగ్రేడియంట్స్‌ను సాధారణంగా మనుషులకు సంబంధించి ఔషధాల్లో వినియోగించరు. మారియన్ తయారు చేసిన సిరప్‌లో కల్తీ ఉన్నట్లు భారత ప్రభుత్వం లేబరేటరీ పరీక్షల్లోనూ తేలినట్లు యుపి డ్రగ్ కంట్రోలర్ ఈ యేడాది మార్చిలో ప్రకటించారు. మరి ఇంతలో ఏమైందో తిరిగి అనుమతులు మంజూరు అయ్యాయి. మారియన్ తయారు చేసే ఇతర ఔషధాల్లో నాణ్యత లేదంటూ ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదని, దీంతో మారియన్‌అప్పీల్‌ను పాక్షికంగా ఆమోదిస్తున్నట్లు డ్రగ్‌కంట్రోలర్ తెలిపారు.

# న్యూస్‌క్లిక్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** చైనా నుంచి నిధులు అందుతున్నాయన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆన్‌లైన్ వార్తా పోర్టల్‌లో న్యూస్‌క్లిక్' పై దర్యాప్తు సంస్థల ఉచ్చు బిగుస్తోంది. ఈ సంస్థపై తాజాగా సిబిఐ కేసు నమోదు చేసింది. విదేశీ విరాళాల నియంత్రణ చట్టం నిబంధనలను ఉల్లంఘించిందని ఆరోపించిన సిబిఐ, న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పురకాయస్థ ఇల్లు, ఆఫీసులో బుధవారం సోదాలు చేపట్టింది. బుధవారం ఉదయం ప్రబీర్ నివాసానికి, కార్యాలయానికి చేసుకున్న సిబిఐ అధికారులు ఏకకాలంలో తనిఖీలు కొనసాగిస్తున్నారు. ఇటీవల ప్రబీర్‌ను ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందాయన్న ఆరోపణలపై ఉగ్రవాద వ్యతిరేక చట్టం కింద కేసు నమోదు చేసిన ఢిల్లీ పోలీసులు, ఇటీవల ప్రబీర్ నివాసం సహా ఆ సంస్థ కార్యాలయం, అందులో పనిచేసే సీనియర్ జర్నలిస్టు ఇళ్లల్లో విస్తృత సోదాలు చేపట్టాయి. అనంతరం ప్రబీర్‌ను, సంస్థ హెచ్‌ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిని అరెస్టు చేశారు. వీరికి కోర్టు పోలీసు కస్టడీ విధించింది. భారత్ వ్యతిరేక ప్రచారం కోసం, దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి భారీ మొత్తాల్లో నిధులు వచ్చాయంటూ ఢిల్లీ పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కొంత మంది వ్యక్తులతో కలిసి 2019 లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు వీరు ప్రయత్నించారని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలను న్యూస్‌క్లిక్ తోసిపుచ్చింది. హింస, వేర్పాటువాదం, మరే విధమైన చట్టవ్యతిరేక కార్యకలాపాలకు తామెన్నడూ పాల్పడలేదని, తమ వార్తా కథనాల్ని చూసినా ఈ విషయం తెలుస్తుందని పేర్కొంది.



# మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్ట్ దారుణ హత్య

**ఇస్లామాబాద్, అక్టోబరు 11:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న దేశంగా గుర్తింపు పొందిన పాకిస్థాన్ అనూహ్య సంఘటన చోటు చేసుకుంది. కరడుగట్టిన ఉగ్రవాది ఒకరు దారుణ హత్యకు గురయ్యాడు. గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని హతమార్చారు. పాకిస్థాన్ పంజాబ్ ప్రావిన్స్‌లోని సియాల్ కోట్‌లో ఈ ఘటన సంభవించింది. ఆ ఉగ్రవాది పేరు షాహిద్ లతీఫ్. భారత్ విడుదల చేసిన మోస్ట్ వాంటెండ్ టెర్రరిస్టుల జాబితాలో అతని పేరుంది. 2016 జనవరిలో పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడికి మాస్టర్ మైండ్ అతనే. ఆ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు అమరవీరులయ్యారు. అయిదు మంది ఉగ్రవాదులు హతం అయ్యారు. జమ్మూకశ్మీర్‌లోనూ అనేక అసాంఘిక కార్యకలాపాల్లో అతని ప్రమేయం ఉంది. పోలీసులు, భద్రత సిబ్బంది, జవాన్లపై దాడులను పాల్పడ్డాడు. వాటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం లతీఫ్‌ను మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుగా గుర్తించింది. ఈ మేరకు జాతీయ దర్యాప్తు సంస్థ గతంలో ఓ ప్రకటన జారీ చేసింది. అవాంఛనీయ సంఘటన నిరోధక చట్టం కింద అతనిపై కేసులనూ నమోదు చేసింది ఎన్ఐఎ. అతణ్ని బంధించడానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రయత్నాలు సాగించింది. డ్రగ్స్ సరఫరా కేసులో 1994లో జమ్మూలో నార్కొటిక్స్ అండ్ టెర్రరిజం నిరోధక విభాగం, లతీఫ్ పాకిస్థాన్‌లో జిహాదీ ఆర్మీలో చేరినట్లు ఎన్ఐఎ నిర్ధారించింది అప్పట్లో. 1999లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఐసి 814ను ఉగ్రవాదులు హైజాక్ చేసి, ఆఫ్ఘనిస్థాన్‌లోని కాందహార్‌కు తీసుకెళ్లిన ఉదంతం తెలిసింది. విమానం, ప్రయాణికులను విడిచిపెట్టడానికి ఉగ్రవాదులు డిమాండ్ చేసిన వారిలో షాహిద్ లతీఫ్ ఒకడు. ప్రస్తుతం సియాల్‌కోట్‌లో ఉంటోన్నాడు లతీఫ్. బుధవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు అతణ్ని కాల్చి చంపారు. దీనిపై ప్రత్యేక కథనం వెలువడింది. షాహిద్ లతీఫ్ హత్యోదంతాన్ని స్థానిక మీడియా నిర్ధారించింది. ఎవరు చంపారనేది ఇంకా తెలియరావట్లేదని తెలిపింది. దీంతో జాతీయ దర్యాప్తు అతడిని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితాలో చేర్చింది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాదానికి సంబంధించిన కేసుల్లో లతీఫ్ 1994 నవంబరులో జమ్మూకశ్మీర్‌లో అరెస్టయ్యాడు. 16యేళ్ల పాటు భారత జైల్లో శిక్ష అనుభవించిన అతడిని 2010లో వాఘా సరిహద్దు వద్ద పాకిస్థాన్‌కు అప్పగించారు. కాగా 199లో భారత విమానాన్ని హైజాక్ చేసి అఫ్ఘానిస్థాన్‌లోని కాందహార్‌కు తీసుకెళ్లిన ఘటనలో లతీఫ్ నిందితుడిగా ఉన్నాడు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్ వేదికగా ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్న టాప్ కమాండర్ ఇలా దుండగుల కాల్పుల్లో మరణించడం ఈ యేడాది చోటు చేసుకున్న ఐదో ఘటన కావడం విశేషం. గత నెల పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో లష్కరే తోయిబా టాప్ కమాండర్ రియాజ్ అహ్మద్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. ఈ యేడాది మార్చిలో రావల్పిండిలో నిషేధిత హిజ్బుల్ ముజాహిదీన్ టాప్ కమాండర్ బషీర్ అహ్మద్ పీర్‌ను దుండగులు హత్య చేశారు అంతకుముందు. ఈ యేడాది ఫిబ్రవరిలో అల్ బదర్ ముజాహిదీన్ మాజీ కమాండర్ సయ్యద్ ఖాలిద్ రజాను కరాచీలో గుర్తుతెలియని వ్యక్తులు చంపేశారు. ఇక ఇస్లామిక్ స్టేట్ టాప్ కమాండర్ అయిజాన్ అహ్మద్ అహంగర్ ఈ యేడాది ఆరంభంలో అఫ్గాన్‌లో అనుమానాస్పద రీతిలో మరణించాడు.

# దేశంలో కరోనా తాజా కేసులు - 46

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 26 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,392కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,020మంది కోలుకోగా 337 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,035కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,737కి చేరగా, 80,23,080మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,350కి చేరింది. అందులో 68,35,277మంది కోలుకున్నారు. 72, 043మంది మరణించారు.

# నాందేడ్ ఆసుపత్రిలో ఆగని మృత్యుఘోష.. ఎనిమిది రోజుల్లో 108 మరణాలు

**ముంబయి,అక్టోబరు11:** నాందేడ్ ఆసుపత్రిలో గత ఎనిమిది రోజుల్లో మరో 108 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఆసుపత్రిలో వరుసగా రోగులుమరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. మహారాష్ట్రలోని నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల మృత్యుఘోష కొనసాగుతోంది. ఇటీవల ఈ ఆసుపత్రిలో కేవలం 48 గంటల వ్యవధిలోనే 31 మంది మృతి చెందడం తీవ్ర దూమారం రేపిన విషం తెలిసిందే. ఇప్పుడు గడిచిన ఎనిమిది రోజుల్లో ఈ హాస్పిటల్‌లో మరో 108 మరణాలు సంభవించాయి. గత 24 గంట్లోనే 11 మంది రోగులు మరణించగా.. వీరిలో ఓ పసికందు కూడా ఉండటం విచారకరం. అక్టోబరు నెల ఆరంభంలో ఈ ఆసుపత్రిలో 24 గంటల్లో 24 మంది మరణించిన విషయం తెలిసిందే. వారిలో 12 మంది శిశువులున్నారు. అయితే ఔషధాల కొరత వైద్య సిబ్బంద నిర్లక్ష్యం కారణంగా ఆసుపత్రిలో రోగులు మృతిచెందుతున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. వీటిని ఆసుపత్రి యాజమాన్యం తీవ్రంగా ఖండిచింది. వారు అత్యంత విషయ మరిస్థితుల్లోనే తమ ఆసుపత్రికి వస్తున్నారని తెలిపింది.



వీరిలో కొందరు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొంది. ఈ వరుస మరణాలపై తాజాగా ఆసుపరతి డీన్ శ్యామ్ వాకోడే మరోసారి స్పందిస్తూ ఔషధాల కొరత ఆఒపణలను తోసిపుచ్చారు. మా హాస్పిటల్‌లో ఔషధ నిల్వలు సరిపడా ఉన్నాయి. మేం మూడు నెలలకు సరిపడా మందులను అందుబాటులో ఉంచుతా సిబ్బంది కూడా రోగులకు న్నివేళలా చికిత్స అందిస్తున్నారు. ఔషధాల కొరత కారణంగా ఏరోగీ ప్రాణాలు కోల్పోవట్లేదు. వారి ఆరోగ్యపరిస్థితి మించడంతోనే చనిపోతున్నారు. ఇక మరణించిన చిన్నారుల్లో కొంతమందికి పుట్టుకతో వచ్చిన ఆరోగ్యసమస్యలున్నాయ్ను అని తెలిపారు. నాందేడ్ ఆసుపత్రిలో నవజాత శిశువులు, రోగుల మృత్యువాత పడటం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది.

# పట్టణాల్లో జీవించే నిరుద్యోగి తలిదండ్రుల ఆవేదన ఆలకించు

## ఎక్స్ వేదికపై రేవంత్‌రెడ్డి ట్వీట్

**హైదరాబాద్, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** ఉపాధికోసం పట్టణంలో బ్రతకడానికి వచ్చి అవస్థలు పడే నిరుద్యోగ కొడుకుల ఆవేదన ఓ సారి ఆలకించు ఆ తలి తండ్రుల ఆవేదన నీలా కాదనుకున్నావా అంటూ టిపిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి 'ఎక్' వేదికపై కెటిఆర్‌కు ట్వీట్ చేశారు. దూరంగా ఉన్న బిడ్డ గుర్తుకొచ్చి గుండె బరువెక్కుతోందా కెటిఆర్ కొద్ది రోజుల ఎడబాటుకే ప్రాణం తల్లడిల్లిపోతోంది కదా అని రేవంత్ ప్రశ్నించారు. ఉద్యోగం కోసం ఏండ్ల తరబడి ఇంటి మొఖం చూడని లక్షలాదిమంది నిరుద్యోగుల తలితండ్రుల ఆవేదన నీలా కాదనుకున్నావా ? సర్కార్ హాస్టళ్ళలో మీరు పెట్టే తిండి తినలేక ఏడుస్తున్నారని తెలిసి అమ్మానాన్నలు పడే ఆవేదన నీలా కాదనుకున్నావా;? కొడుకు తిరిగిరాక పదేళ్ళుగా ఏసాయానికి నోచుకోక కుమికుమిలి ఏడుస్తున్న అమరవీరుడి కుటుంబం యాతన నీలా కాదనుకున్నావా? మీ గ్లోబరీనా కంపెనీ ఉసురు తీసిన 30 మంది ఇంటర్ విద్యార్థుల కన్నపేగుల ఆక్రందన నీలా కాదనుకున్నావా? తిండి పెట్టక చిన్నారులని ఏడిపించి, ఫీజు బకాయిలివ్వక యువతను గోసపెట్టి ఉద్యోగాలు ఇవ్వక నిరుద్యోగులను వంచించిన మీ సర్కార్‌కు తల్లిదండ్రుల శాపం తగిలి తీరుతుందని ఆయన శాపనార్థలు పెట్టారు.

# హైదరాబాద్‌లో రూ.468 కోట్ల మాదకద్రవ్యాల దహనం

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో కస్టమ్స్, డైరక్టరేట్ ఆఫ్ ఇంటెలిజెన్స్ విభాగాలు ఆయా సందర్భాలలో పట్టుకున్న 468.02 కోట్ల రూపాయల విలువచేసే పలురకాల మాదకద్రవ్యాలను రెండు విభాగాల అధికారులు శివార్లలోని దుండిగల్‌లోగల వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులో కాల్చివేశారు. కేవలం మాదకద్రవ్యాలను కాల్చేందుకే ఈ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టును నిర్మించారు. కాల్చివేసిన మాదకద్రవ్యాలు 216.59 కిలోలుగా అధికారులు తెలిపారు. కాల్చివేసిన డ్రగ్స్‌లో 195.37 కోట్ల రూపాయల విలువచేసే 27.91 కిలోల హెరాయిన్, 272.55 కోట్ల రూపాయల విలువచేసే 136.28 కిలోల మెపిడ్రిన్, 50లక్షల రూపాయల విలువచేసే 52.50 కిలోల గంజాయి వుంది. దుండిగల్‌లోని వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులో ఇంత భారీ మొత్తంలో మాదకద్రవ్యాలను దహనం చేయడం ఇదే తొలిసారిగా అధికారులు తెలిపారు. దీంతోపాటు వివిధదేశాల నుంచి అక్రమంగా దిగుమతి అయిన 40 లక్షల రూపాయల విలువచేసే విదేశీ సిగరెట్లు కూడా కాల్చివేసినట్లు కస్టమ్స్ విభాగం అధికారులు తెలిపారు. కాగా గత జూన్ నెలలో 295 కోట్ల రూపాయల విలువ చేసే 8946 కిలోల మాదకద్రవ్యాలను దహనం చేయడం తెలిసిందే.

## సుదూర ప్రాంతాలకు టిఎస్‌ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు

# డిసెంబర్ నుంచి అందుబాటులోకి

## నిర్మాణాన్ని పరిశీలించిన ఎండి సజ్జన్నార్

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** సుదూర ప్రాంతాలకు త్వరలోనే ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెట్టబో తున్నాయి. ప్రస్తుతం విజయవాడ మార్గంలో మాత్రమే 10 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు నడుస్తుండగా,మొదటిసారిగా మిగతా రూట్లలోనూ ఈ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకు రావాలని టీఎస్‌ఆర్టీసీ నిర్ణయించింది. ఇప్పటికే 1860 ఎలక్ట్రిక్ బస్సుల తయారీకి ఆర్డర్ ఇచ్చిన సంస్థ వాటిలో కొన్నింటిని డిసెంబర్‌లో వాడకంలోకి తేవాలని యోచిస్తోంది. అందులో భాగంగానే హరియాణా పల్వాల్‌లో జేబీఎం గ్రూప్ సంస్థలో తయారువుతున్న కొత్త ఎలక్ట్రిక్ బస్సుల నిర్మాణాన్ని బుధవారం ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ పరిశీలించారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ బస్సులను ఆయన తనిఖీ చేశారు. టీఎస్‌ఆర్టీసీకి అందిస్తోన్న రెండు నమూనా బస్సులను పరిశీలించారు. ఈ బస్సుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి టీఎస్‌ఆర్టీసీకి అందించాలని వారిని ఎండి సజ్జన్నార్ కోరారు. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ జేబీఎం గ్రూప్ 500 ఎలక్ట్రిక్ బస్సులను ఒప్పందం ప్రకారం విడతల వారీగా అందించనుందని చెప్పారు. డిసెంబర్‌లో కొన్ని బస్సులు అందుబాటులోకి రానున్నాయనీ, ప్రయాణికుల సౌకర్యాల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా అత్యాధునిక హంగులతో ఈ బస్సులను సంస్థ వాడకంలోకి తీసుకు వస్తుందని వివరించారు.ఈ బస్సుల్లో ప్రయాణికులను లెక్కించే సదుపాయంతో పాటు భద్రతకు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామనీ, అగ్ని ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు బస్సుల్లో ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా కెమెరా కూడా ఉంటుందనీ, గమ్యస్థానాల వివరాల కోసం బస్సులో ఎల్ఈడీ బోర్డులు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్‌జోన్ ఈడీ వెంకటేశ్వర్లు, రంగారెడ్డి ఆర్ఎం శ్రీధర్, సికింద్రాబాద్ డిప్యూటీ ఆర్ఎం భీంరెడ్డి, ప్రత్యేకాధికారి భానుప్రసాద్, జేబీఎంగ్రూప్ ప్రతినిధులు నిఖిల్ ఓజా, అమిత్ వర్మ, మనోహర్‌లాల్ పాల్గొన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో అభివాదం చేస్తున్న కొండా దేవయ్య, హరికృష్ణ, బాలకృష్ణ, మహేందర్ తదితరులు

# 20అసెంబ్లీ సీట్లు కేటాయించిన పార్టీకే మద్దతు

## తెలంగాణ మున్నూరుకాపు సంఘం

**హైదరాబాద్, అక్టోబరు 11,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు జనాభా దామాషా ప్రకారం అసెంబ్లీసీట్లు కేటాయించాలని ఏపార్టీ మున్నూరుకాపులకు 20సీట్లు కేటాయిస్తుందో ఆపార్టీకి మద్దతిచ్చి గెలిపించుకుంటామని తెలంగాణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్‌రాకముందు మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని బిఆర్‌ఎస్ నేతలు నమ్మబలికారని దీంతో మున్నూరుకాపులంతా అందుకు ఎదురుచూశారన్నారు. కాని కార్పొరేషన్ ఏర్పాటు చేయకపోవడం జాతిమొత్తం నిరాశ చెందిదన్నారు.కావున కాంగ్రెస్,బిజెపి పార్టీలు మున్నూరుకాపులకు అత్యధిక సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏపార్టీ అత్యధిక సీట్లు ఇస్తే వారికి మద్దతిచ్చి గెలిపిచ్చు కుంటామన్నారు. అలాగే మున్నూరుకాపు భవన నిర్మాణపనులకు నిధులను కేటాయించాలని బిఆర్‌ఎస్ గోషామహాల్ టికెట్‌ను సీనియర్‌నేత ఆర్.మహేందర్‌కు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి తెల్ల హరి కృష్ణపటేల్, కార్యనిర్వాహక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు దేశెట్టి శివ, ఆర్‌వి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిట్ కరెంట్ రూ.4.99 కొనుగోలు

## టిఎస్ విద్యుత్ నియంత్రణ కమిషన్ కీలక నిర్ణయం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** పవర్ ఎక్స్చేంజ్‌లోని వివిధ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుండి తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు టిఎస్ డిస్కంలు కొనుగోలు చేసే కరెంట్ రేటు ఖరారు అయింది. ఈ మేరకు వివిధ విద్యుత్ ఉత్పత్తి సంస్థలైన జెన్‌కోల నుండి ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో కొనుగోలు చేస్తున్న కరెంట్ ధర యూనిట్‌కు రూ.4.99 పైసలుగా తెలంగాణ రాష్ట్ర విద్యుతన నియంత్రణ కమిషన్ (టిఎస్‌ఈఆర్సీ) కీలక నిర్ణయం తీసుకుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుండి యూనిట్ కరెంట్ కొనుగోలు ధర రూ.4.78 పైసలు కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దానికి మరో 21 పైసలను పెంచింది. ఈ మేరకు విద్యుత్ నియంత్రణ కమిషన్ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# అక్రమ నగదు, మద్యంపై పటిష్ట నిఘా

## ప్రలోభాలపై అప్రమత్తంగా ఉండాలి

### ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వెలెన్స్ టీంలకు శిక్షణ కార్యక్రమంలో ఎంసిసి నోడల్ అధికారి, ఇవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లా పరిధిలోని 15 నియోకవర్గాలకు సంబందించిన ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, వీడియో సర్వెలెన్స్ టీంలకు ఎంసిసి నోడల్ అధికారి, ఈవిడిఎం డైరక్టర్ ప్రకాష్‌రెడ్డి ప్రధాన కార్యాలయంలో శిక్షణను ఇచ్చారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందన్నారు. ఎంసిసిలో ఎఫ్ఎస్‌టి, విఎస్‌టిలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంగించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారి నివేదిక అందించాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వారిని జిపిఎస్ ట్రాకింగ్‌తో నిరంతర పరిశీలిస్తామన్నారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడిన సమయంలో ఫ్లైయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డు తప్పనిసరిగా చేయాలన్నారు. రాజకీయ పార్టీల మీటింగ్స్, బ్యానర్స్ మొదలైన సామాగ్రిపై వీడియో సర్వెలెన్స్ టీంలు రికార్డు చేయాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లు సీజ్ చేసిన నగదును కోర్టుకు సమర్పించాలని, ఎఫ్ఐఆర్ నమోదు కానీ నగదును డిస్ట్రిక్ట్ గ్రివెన్స్ సెల్‌కు సమర్పించాలన్నారు. ఈ సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదును సంబంధిత వ్యక్తులకు అందజేస్తారన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం నగర ప్రజలు 50వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు తమ ఖర్చులను రూ.40లక్షలలోపు ఉండే విధంగా చూసుకోవాలన్నారు.

ఎన్నికల వ్యవయ మానిటరింగ్ అధికారి శరత్ చంద్ర మాట్లాడుతూ ఎన్నికల అభ్యర్థులు తమ ఎన్నికల వ్యయాన్ని చూపించకపోతే సెక్షన్ 10ఎ కింద డిస్‌మిస్ చేసే అవకాశం ఉందన్నారు. రూల్.88 అనుసరించఇన పబ్లిక్ కూడా ఎన్నికల ఖర్చును లెక్కించే అధికారం ఉందన్నారు. అకౌంటింగ్ టీమంలు ప్రత్యేకంగా ఎస్ఓఆర్, ఎఫ్‌సి ఎప్పటికప్పుడు పొందుపరచడం జుగుతుందన్నారు. అనుకూల, విమర్శనాత్మక వార్తలపై ఆర్ 96 గంటలలోపు ఎన్నికల అభ్యర్థికి నోటీసు ఇస్తే 48గంటలలోపు సమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. లేకపోతే ఆ ఖర్చును అభ్యర్థి ఖాతాలోకి పోతుందన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌లు కూడా ఫిర్యాదులను సి విజిల్‌లో పొందుపరుచుకోవచ్చునన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమంలు సి విజిల్ ఇన్వెస్టిగేటర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

# రాష్ట్రంలో భారీగా పెరగనున్న ఉష్ణోగ్రతలు

## 33 నుండి 36 డిగ్రీలకు చేరే అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా వేడి వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో వచ్చే పది రోజుల పాటు పగటి పూట ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. బంగాళాఖాతంపైన గంటకు 17 నుండి 25 కిలో మీటర్ల వేగంతో, అరేబియా సముద్రంపై గంటకు 11 కిలో మీటర్ల వేగంతో గాలులు వీయడమే కారణమని తెలిపింది. ఇందువల్లే రాష్ట్రంలో వచ్చే పది రోజులు పగటి పూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మించి భారీగా పెరుగుతాయని అంచనా వేస్తున్నట్లు వెల్లడించింది. మధ్యాహ్న సమయంలో 33 నుండి 36 డిగ్రీల సెల్సియస్ వరకూ ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉందని చెప్పింది. ఇక రాత్రి సమయాల్లో 19 నుండి 22 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యే వీలుందని వివరించింది. ప్రస్తుతం రాష్ట్రం మొత్తం మీద పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మించి నమోదవుతున్నాయి. కాగా రాష్ట్రంలో గడచిన 24 గంటల్లో ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో కనిష్టంగా 21.5 డిగ్రీల సెల్సియస్ కాగా, గరిష్టంగా 35.8 డిగ్రీల సెల్సియస్ రికార్డయింది. అలాగే భద్రాచలంలో కనిష్టంగా 26.5 డిగ్రీలు, గరిష్టంగా 36 డిగ్రీలు, హకీంపేట్‌లో 21.8 డిగ్రీలు నుండి 32.3 డిగ్రీలు, దుండిగల్‌లో 23.5 డిగ్రీలు నుండి 33.2 డిగ్రీలు, హన్మకొండలో 23.5 డిగ్రీల నుండి 34 డిగ్రీలు, హైదరాబాద్‌లో 22.3 డిగ్రీల నుండి 33.2 డిగ్రీలు, ఖమ్మంలో 26.2 డిగ్రీల నుండి 36 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 24.6 డిగ్రీల నుండి 31.7 డిగ్రీలు, మెదక్‌లో 20.3 డిగ్రీల నుండి 33.2 డిగ్రీలు, నల్లగొండలో 24.8 డిగ్రీల నుండి 34 డిగ్రీలు, నిజామాబాద్‌లో 23.4 డిగ్రీల నుండి 34.5 డిగ్రీలు, రామగుండంలో కనిష్టంగా 24.1 డిగ్రీల సెల్సియస్ కాగా, గరిష్టంగా 34.6 డిగ్రీల సెల్సియస్ మేర ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

# 76వ నిరంకారీ సంత్ సమాగం

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ఈ నెల 28 నుండి మూడు రోజుల పాటు సమల్ఖాలోని సంత్ నిరంకారీ స్పిరిచ్యువల్ కాంప్లెక్స్‌లో సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్ ఆధ్వర్యంలో 76వ వార్షిక సంత్ సమాగాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచం నలుమూలల నుండి భక్తులు రానున్నారని బుధవారం ఒక ప్రకటనలో సంస్థ వెల్లడించింది. ఇక్కడ అన్ని భాషలు, మతాలు, జాతులకు చెందిన వారు ఒక కుటుం బంలా కలసి మెలసి ఆమె దివ్య బోధనలను వింటారు. నృత్యం చేయడం, పాడడం, ఆనందంగా విధులను నిర్వర్తించడం ఇవన్నీ ఐక్యత, సోదర భావాన్ని ప్రతిబింబిస్తుంది. పిల్లలు, యువకులు, వృద్ధులు అందరూ ఈ సేవలో ఉత్సాహంతో చురుగ్గా సహకరిస్తారు. శరీరం, మనస్సు, సంపదతో నిర్వార్థంగా సేవ చేయడం అందరి శ్రేయసునకు దారితీసే అత్యున్నత సేవ అని ఆమె తరచూ తన ప్రసంగంలో నొక్కి చెబుతుంది. ఈ సమాగానికి వచ్చే వారికి స్వాగతం పలికేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. సేవాదళ్ సభ్యులు రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, విమానాశ్రయాల్లో యూనిఫాంతో స్వాగతం చెప్పడం, వారికి వసతి సౌకర్యాలను సమకూర్చుతారని ప్రకటనలో తెలిపింది.



# టాంజానియాతో రెయిన్‌బో హాస్పిటల్ ఒప్పందం

## రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సిఎండి రమేష్ కంచర్ల



**హైదరాబాద్,అక్టోబర్11,ప్రభాతవార్త :** యునైటెడ్ రిపబ్లిక్ టాంజానియా ప్రభుత్వంతో రెయిన్‌బో హాస్పిటల్ పిల్లలకు చికిత్స చేయడానికి అవగాహన ఒప్పొందం కుదుర్చుకుందని రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్ చైర్మన్, మేనిజింగ్ డైరక్టర్ కంచర్ల రమేష్ తెలిపారు. బుధవారం ఇండియా టాంజానియా ఇన్వెస్ట్‌మెంట్ ఫోరం భారతదేశంలోని ప్రముఖ పిడియాట్రిక్ మల్టీస్పె షాలిటీ మరియు పెరినాటల్ కేర్ హాస్పిటల్ చైను రేయిన్‌బో " చిల్డ్రన్స్ మెడికేర్ లిమిటెడ్ సమగ్ర ఇంటర్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏర్పాటు చేయడానికి టాంజానియాతతో అవగాహన ఒప్పందం పై సంతాకాలు చేయడం జరిగింది. రెయిన్‌బో ఆసుపత్రి వారధిగా భారతదేశం టాంజానియా మధ్య సాంకేతిక సమార్థ్యం పరస్పరం మార్పిడికి దోహదపడుతుందని రమేష్ తెలిపారు. పిడియాట్రిక్ హార్ట్‌సర్జరీ, న్యూరోలాజికల్ సర్జరీ,క్నిడి మార్పిడి వంటిరంగాల్లో అనుభవం, జ్ఞానం,నైపుణ్యం, సామర్థ్యాలు సాంకేతికలో పర్పస్పర మార్పిడికి ముడేళ్ళ కాలపరిమితితో ఒప్పందం చేసుకున్నామని కె.రమేష్ తెలిపారు. భార తప్రభుత్వం ఆరోగ్య మంత్రిత్వశాఖ చొరవతో రెండు దేశాల మధ్యపిల్లల వైద్యరంగం బలోపేతంకు ఉపయోగపడుతుంది.రెయిన్‌బో చిల్డ్రన్ ఆసుపత్రి సంస్థ పిల్లలకు వైద్య చికిత్స చేయడమే కాకుండా వైద్యులకు సాంకేతిక శిక్షణ మౌళిక వసతుల వినియోగం పై కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా వారి పిల్లల వైద్యం తీరును పరిశీలించి అక్కడి మంచి మెళకువలు కూడా మనం అన్వయిం చుకోవడానికి కూడా దోహదప డుతుందని అన్నారు. ప్రభుత్వం పేషంట్ల రిజిస్ట్రేషన్‌కు ఓపిడి సైట్ బ ఏర్పాటుకు, ఆర్థికంగా వనరుల సమకూర్పుకు ముందుకు వచ్చి రెయిన్‌బో ఆసుపత్రిని పోత్సహిస్తు నందుకు కృతజ్ఞతలు రమేష్ తెలిపారు. రెయిన్ బో ఆసుపత్రి 1999లో ఏర్పాటు అయినది. దేశంలోనే ఆరు నగరాలలో 16 యూనిట్లతో 3 క్లినిక్‌లతో 1655 పడకలతో విస్తరించింది. పిడి యాట్రిక్స్, ప్రశూతి, సమగ్రశిశువైద్యంలో మూడు ప్రధానఅంశాలపై చిత్తశుద్ధితో అంకితభావంతో వైద్యం చేస్తుంది. 24గంటలు అత్యవసరసేవలు అందిస్తూనే వుంటుంది. పిల్లలతో స్నేహపూర్వకమైన వైద్యవిధానం ఆచరిస్తూ వారి మానసిక ఆరోగ్యంపై ఏలాంటి దుష్ప్రభావం పడకుండా చూస్తుంది. బహుళసాంకేతిక విధా నాలతో ఆధునిక వైద్యసేవలు విస్తరించామని తెలిపారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ బంజారాహిల్స్, బర్త్ రైట్ ఫెర్టిలిటి కొండాపూర్ జాయింట్ కమీషన్ ఇంటర్‌నేషనల్ గుర్తింపు పొందినాయి. ఎన్ఎబిహెచ్ గుర్తింపు 11రెయిన్‌బో ఆసుపత్రులకు లభించింది అని రమేష్ తెలిపారు.

## అధికారులు ఇప్పటికైనా తీరు మార్చుకోండి: నిరంజన్

**హైదరాబాద్,అక్టోబర్ 11,ప్రభాతవార్త :** తెలంగాణ అధికారులు ఇప్పటికైనా నిష్పక్షపాతంగా వ్యవహరించేలావారి వైఖరి మార్చుకోవాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ ఒకప్రకటనలో కోరారు. ఎన్నికల సంఘం కొరడా వేయడం స్వాగతించదగిన పరిణామమని ఆయన అన్నారు. కొంత మంది ఎస్పీలు, కలెక్టర్లు ఇతర అధికారులు అతిగా వ్యవహరించాలని కోరారు. ఎన్నికల సంఘం కొరడా విదిలించడం స్వాగతించదగ్గ చర్యగా ఆయన అభివర్ణించారు. ఇక వారి పనితీరు మార్చుకోవాలి అని కోరారు.



బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## కాంగ్రెస్‌తోనే ఉద్యమ ఆకాంక్షలు సాకారం

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బహిరంగ లేఖ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** దళితులను,బిసిలను,మైనార్టీలను మోసం చేసిన టిఆర్ఎస్ పార్టీని ప్రజలు వచ్చే ఎన్నికల్లో నమ్మవద్దని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాలజిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ వెలువడేంత వరకు దళితబంధు, బిసిబంధు,మైనార్టీ బంధు,గృహలక్ష్మి అంటూ హడావిడి చేశారని అన్నారు. దశాబ్ద కాలం అనంతరం కెసిఆర్ శకం ముగియ బోతుందని, బిఆర్ఎస్ కథ ముగిసిందని జోస్యం చెప్పారు.ఏ ప్రభుత్వమైన ప్రజలకు ఇచ్చే హామీలు కనీసం 50 శాతమైన అమలుచేయాలని,కేంద్ర, రాష్ట్రాల్లో జాతీయ స్థాయిలో ప్రాధాన్యత అంశంగా నిరుపేద వర్గాలకు ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగే ప్రక్రియఅని అన్నారు.తెలుగుదేశం పాలనలో కూడా నియోజకవర్గానికి 1000 ఇళ్ల నిర్మాణం చేపట్టారని గుర్తుచేశారు.2004లో ముఖ్యమంత్రి వైఎస్సార్ పాలనలో ప్రజాప్రతినిధుల జోక్యం లేకుండా కేవలం అర్హత ప్రాతిపదికన నిరుపేదలకు ఇల్లు కేటాయించామన్నారు. 2022-23లో ఒక్కో ఇంటికి రూ.3 లక్షల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల ఇళ్ల నిర్మా ణం చేపట్టేందుకు బడ్జెట్లో రూ.12వేల కోట్లు ఆమోదం పొందినా,నిర్మాణాలు చేపట్టలేదన్నారు.2023-24 బడ్జెట్‌లో మరోసారి 4లక్షల ఇళ్ల నిర్మాణం చేపడతామంటూ రూ.12 వేల కోట్లు కేటాయించి,ఆరు మాసాలు గడుస్తుందని కనీసం ఆరు ఇళ్లు అయినా నిర్మించారా అన్నారు.ఎన్నికల కోడ్ వస్తుందని గృహలక్ష్మికింద మంజూరుపత్రం ఇచ్చి చేతులు దులుపుకోవడం తప్పా ఒక్క రూపాయైనా సాయం చేశారా అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌నాయకులు గిరినాగభూషణం, బండ శంకర్, రాజేందర్,కొత్తమోహన్, దుర్గయ్య,చాంద్‌పాషా, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మధుయాష్కీగౌడ్, కోదండరాం తదితరులు

# బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎంలు ఒకతాను ముక్కలే...

## టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్

**హైదరాబాద్, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** బిజెపి,బిఆర్ఎస్‌పార్టీలు ఎప్పటి నుంచో కలిసే ఉన్నాయని ఎంఐఎం పార్టీ వారికి తొత్తులా వ్యవహరిస్తుందని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ యూత్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన యూత్ డిక్లరేషన్ మేనిఫెస్టో కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా మధుయాష్కీమ మాట్లాడుతూ సోనియా గాంధీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుని తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రం ఏర్పడకముందు జనం మనం అని ఏర్పాటు అయ్యాక ధనం మనం అని తెలంగాణ అస్థిత్వాన్ని కొల్లగొట్టిన కెసిఆర్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని తెలంగాణ ప్రజలు ఈఒక్కసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించి యువత ఈసారి ఓటు వేసేముందు ఆలోచించి ఓటువేయాలని పిలుపునిచ్చారు. జేపీసీ రాష్ట్ర చైర్మన్ మద్దిశెట్టి అజయ్‌బాబు, అధ్యక్షులు సద్దిసందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో కోచైర్మన్ మారెపల్లి కుమార్, మద్దిశెట్టి సామేల్, మహ్మద్ ఫయాజ్, సలీం పాషా, నిర్మల్ అశోక్ ముదిరాజ్, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ మోసపూరిత వాగ్దానాలు ప్రజలు తిప్పికొట్టాలి

## ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ ఎన్నికల కమిటీ చైర్మన్ కటకం మృత్యుంజయం



సమావేశంలో మాట్లాడుతున్న మృత్యుంజయం తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 11,ప్రభాతవార్త:** రెండుసార్లు అధికారం కట్టబెట్టినా ఎక్కడి సమస్యలు అక్కడే ఎదురు చూస్తుంగా మూడోసారి అధికారం కోసం అర్రులు చాస్తూ, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమవుతన్న కెసిఆర్ కుతంత్రాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్‌బ్లాక్ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయ పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావవేశంలో కెసిఆర్ వైఫల్యాలను ఎండగట్టారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానాలు, ఉద్యోగులు, నిరుద్యోగులు అన్నివర్గాల ప్రజలు రాష్ట్రంకోసం కొట్లాడగా కేవలం కెసిఆర్ వల్లే తెలంగాణ వచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఇప్పటివరకు చేసిన వాగ్దానాల్లో ఒక్కటీ పూర్తి చేయలేదని విమర్శించారు. పార్టీ అధ్యక్షులు ప్రసాదరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్‌చంద్రబోస్ స్థాపించిన పార్టీని బలోపేతం చేయాలని తద్వారా నిస్వార్థ రాజకీయాలకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. రాజకీయాలల్లో నిజాయితీ లోపించిన కారణంగా ప్రజలు రాజకీయ పార్టీల చేతుల్లో మోసపోతున్నారన్నారు.ఈసమావేశంలో జాతీయ కమిటీసభ్యులు రామరాజు, మురళీ ధర్ దేష్‌పాండే తదితరులు పాల్గొన్నారు.

# పత్రికాస్వేచ్ఛతోనే ప్రజాస్వామ్యానికి మనుగడ: హార్యానా గవర్నరు బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), అక్టోబరు 11 ప్రభాతవార్త :** పాత్రికేయరంగం కత్తిమీద సామువంటిదేనైనా బాధ్యతాయుతమైనదని, ప్రజాస్వామ్యానికే మూలస్తంభమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉంటున్న పత్రికలకు యదార్థంగా వార్తలను చేరవేయడంలో సంపూర్ణ స్వేచ్ఛ కల్పించాల్సిన బాధ్యత ఆయా ప్రభుత్వాలదేనని, పత్రికా స్వేచ్ఛతోనే ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందన్న హర్యానా రాష్ట్ర గవర్నరు బండారు దత్తాత్రేయ అయితే పత్రికలు కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడడమే ధ్యేయంగా యదార్థంగా వార్తలను తగినరీతిలో ప్రజాజీవితాలకు, ప్రశాం తతకు అనువుగా, సమైక్యతకు భంగం కలుగకుండా చేరవేస్తూనే అవస రమైన సంయమనం పాటిస్తూ సుహృత్‌భావ వాతావరణాన్ని కొనసా గించాల్సిన భాధ్యతా పత్రికలపై ఉందని స్పష్టం చేశారు. భారత స్వాతంత్ర్య ఆజాదికా అమృత్ మహోత్సవ్, నైజాం విముక్త అమృతోత్సవాలను పురస్కరించుకొని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బిఎంఎస్ తెలంగాణ అధ్యక్షుడు రవీంద్రరాజువర్మ సభాధ్యక్షతన జరిగిన పాత్రికేయ, సాహితీ సమాగమం జాతీయ పురస్కార ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బండారు దత్తాత్రేయ, విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, రాజ్యసభ సభ్యుడు డా. కె.లక్ష్మణ్, ఆచార్య కసిరెడ్డి నారాయణరెడ్డి, డా. పి.భాస్కరయోగి, డబ్ల్యుజెఐ రాష్ట్ర కన్వీనర్ రాణాప్రతాప్, అనిల్‌రావు, మురహరి తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రసంగిస్తూ భారత స్వాతంత్ర్య పోరాటం, తెలంగాణ రాష్ట్ర ఉద్యమం తోపాటు ప్రపంచ దేశాల జీ20 వరకు, ప్రజాస్వామ్యం సరైన దిశలో నడవాలంటే పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. నేటి అత్యాధునిక సాంకేతిక యుగంలో పరిశోధనాత్మక జర్నలిజం ఎంతో అవసరమని, ఎట్టిపరిస్థితుల్లోనూ జర్నలిస్టులపై దాడులు జరుగకుండా సంపూర్ణ రక్షణ కల్పించాల్సిన గురుతరబాధ్యత ప్రభుత్వాలదేనని, జర్నలిస్టుల కోసం సంక్షేమ పథకాలను ఏర్పాటుచేసి అమలుచేయాలని కోరారు. డా. కె.లక్ష్మణ్ మాట్లాడుతూ పాత్రికేయరంగంలో యాజమాన్యాలు తమ భావాలను ప్రజల భావాలుగా చిత్రీకరించరాదన్నారు. నవభారత్ నిర్మాణం కోసం పాత్రికేయులు అహర్నిశలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడంలో ప్రజల సానుభూతిని కూడగట్టడానికి పాత్రికేయులు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని, ప్రజాస్వామ్యంలో విభిన్న పాశ్వాల్లో పనిచేస్తున్న పాత్రికేయులందరినీ గుర్తించాలని, పాత్రికేయులను సన్మానించుకొంటూ ప్రజాస్వామ్యాన్ని సన్మానించినట్టేనని స్పష్టం చేశారు. చివరిగా బండారు దత్తాత్రేయ, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కె.లక్ష్మణ్ తదితరులతో కలిసి పలువురికి పాత్రికేయ సాహితీ సమా గమం జాతీయ పురస్కారాలను ప్రదానంచేసి ఎంతగానో అభినందించారు.



పాత్రికేయులకు జాతీయ పురస్కారాలను అందజేస్తున్న దత్తాత్రేయ, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కె.లక్ష్మణ్ తదితర అతిథులు

# మా వాటా మాకు దక్కాల్సిందే..

### రాయితీలతో రాజీ పడే ప్రసక్తే లేదు..

### రాజ్యాధికారమే మా లక్ష్యం..

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** పోరాటం పటిమను కలిగిన వారసత్వం నుంచి వచ్చిన బీసీలను నాటి నుంచి నేటి వరకు అణిచివేతకు గురి చేస్తూ ఆర్థిక, రాజ్యాధికారానికి దూరం చేస్తున్న అధిపత్య పెత్తందారులపై మా పూర్వీకుల ఆశయ సాధనతో పోరాటాన్ని సాగించి పెత్తందారులు పెట్టే బిక్షను ఆశించడం కాదు అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కుతో మా హక్కులను సాధించుకొని శాసించే స్థాయికి ఎదుగుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం వంగూరు మండల పరిధిలోని వంగూరు గేటు వద్ద ఉన్న వైవీ ఫంక్షన్‌హాల్‌లో బీసీ సంక్షేమ సంఘం విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన బీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వంగూరు మండల బీసీ సంక్షేమ సంఘం నాయకులు శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం వంగూరు గేటు నుంచి వంగూరు గ్రామం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి గ్రామంలో ఉన్న అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండల కేంద్రంలోని శ్రీ గెల్వాలంబ మాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బీసీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తరాలు మారిన మా బీసీల తలరాతలు మారలేదని, నాటి నుంచి నేటి వరకు బానిసలుగానే చూస్తూ బీసీలను ఓటు యంత్రాలుగా బ్యానర్, జెండాలు కట్టే కార్యకర్తలుగానే చూస్తూ గద్దెనెక్కేందుకు మాత్రం అధిపత్యం చెలాయిస్తున్న అగ్రవర్ణాల నాయకులకు, పార్టీలకు బీసీల్లో చైతన్యం తీసుకొచ్చి రానున్న రోజుల్లో చరమగీతం పాడుతామని ఆయన హెచ్చరించారు. 65శాతం ఉన్న బీసీలకు దక్కాల్సిన వాటాను ఇవ్వకుండా 2,3 శాతం నుంచి 12 శాతం ఉన్న అగ్రవర్ణాల కులాలకు రిజర్వేషన్లు కల్పించి ఎక్కడ చూసిన అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లను కేటాయించి బీసీలకు మాత్రం 23 సీట్లు కేటాయించి చేతులు దులుపుకొని తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బీసీలకు రాజ్యాధికారం దక్కేందుకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని బీసీలకు ఓట్లు వేసి ప్రజా ప్రతినిధులుగా గెలిపించుకొని పాలన కొనసాగించే వరకు మా ఉద్యమాన్ని ఆపమని ఆయన సూచించారు. ప్రభుత్వాలు అందించే రాయితీలతో రాజీపడకుండా రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతూ గ్రామాల్లో అగ్రవర్ణాల చేతిలో నలిగిపోతూ హింసలకు గురవుతున్న బీసీల్లో చైతన్యం కల్పించి చట్టసభలకు పంపించే వరకు మా ఉద్యమాన్ని ఆపమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్‌గౌడ్, బీసీ జనసైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్‌గౌడ్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అఖనమోని కాశన్నయాదవ్, పెద్దయ్యయాదవ్, బీఎస్పీ కల్వకుర్తి ఇన్‌చార్జి కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ద్యాగ అనిల్‌కుమార్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు క్యామ మల్లయ్య, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవోలు వెంకటేష్ ముదిరాజ్,బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జువ్వ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి పుల్లయ్యయాదవ్ తదితరులు ఉన్నారు.

## హైదరాబాద్ కమిషనర్ రేసులో ముగ్గురు సీనియర్ అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్11:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం రాత్రి ఐఎఎస్,ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ తీసుకున్న నిర్ణయం రాజకీయ వర్గాలు,బ్యూరోక్రసీ వర్గాల్లో సంచలనం రేపింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 22 నెలల క్రితం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్‌పై కూడా బదిలీ వేటు పడింది. ఆయన స్థానంలో హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న 1992 అధికారి జితేందర్, పోలీస్ అకాడమీ డైరెక్టర్‌గా ఉన్న 1993 బ్యాచ్ అధికారి సందీప్ శాండిల్య, తెలంగాణ రైల్వే పోలీస్ విభాగం అదనపు డీజీగా ఉన్న 1994 బ్యాచ్ అధికారి బి.శివధర్‌రెడ్డి పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ ముగ్గురిలో ఒకరిని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమించే అవకాశం ఉంది.

## ఐవోక్యూయమ్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

**హైదరాబాద్, అక్టోబర్ 11,ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా మేథమాటిక్స్ టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇండియన్ ఇండియన్ ఒలంపియాడ్ క్వాలిఫయర్ ఇన్ మేథమాటిక్స్ ఫలితాలను ఇటీవల ప్రకటించగా అందులో అత్యధికంగా 365 సెలక్షన్లు ఒక్క శ్రీచైతన్యనే సాధించిందని శ్రీచైతన్య డైరెక్టర్ సీమ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అత్యధికంగా 167 మంది విద్యార్థులు తెలంగాణ నుంచి 47మంది, కర్నాటక నుంచి 63మంది తమిళనాడు నుంచి 28మంది, ఉత్తర భారత దేశం నుంచి 60మంది విద్యార్థులు ఎంపికైనారని సీమ వివరించారు, దక్షిణ భారత దేశంలో అన్ని రాష్ట్రావారిగా మదింపు చేసి చూసినా రాష్ట్రాల సెలక్షన్‌లను మదింపు చేసి చూసినా అత్యధికంగా శ్రీచైతన్య నుంచి సెలక్షన్లు ఎక్కువ సంఖ్యలో జరిగాయని ఆమె ప్రకటించారు. శ్రీచైతన్య బ్రాండ్‌ను విజయకేతనంగా ఎగురవేసిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఆమె అభినందనలు తెలిపారు. ప్రతివిద్యార్థి వ్యక్తిగత శ్రద్ధ,రిసెర్చ్ ఓరియంటేషన్ టీచింగ్ మెథడాలజీ, సి ఓ- ఐపియల్,సి-ఐపియల్, ఐకాన్‌వంటి పటిష్టమైన అకడమిక్ ప్రోగ్రామ్స్ వలన మాత్రమే ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమని శ్రీచైతన్య స్కూల్స్ డైరెక్టర్ సీమ తెలిపారు.

# దొడ్డు వరి పైనే మక్కువ

### వానాకాలంలో 25 శాతమే సన్నాలు, రాయితీ లేక భారంగా విత్తనాలు

### దొడ్డుకన్నా సన్నాలకు రెట్టింపు పెట్టుబడి

### మద్దతు ధరలో రూ.20 రూపాయలే తేడా

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలో దొడ్డు రకం వరిని సాగు చేసేందుకే రైతాంగం మక్కువ చూపుతోంది. సన్న రకం వరి వంగడాలను సాగు చేసేందుకు రైతాంగం పెద్దగా ఆసక్తి చూపడం లేదు. సన్న రకాలను సాగుకు ప్రోత్సాహాన్ని ఇవ్వకపోవడంతోనే రైతులందరూ దొడ్డు రకాలనే సాగు చేస్తున్నారు. దేశ, విదేశాల్లో అత్యధికంగా సన్న రకం వరినే వినియోగిస్తుండడంతో వీటికి పెద్ద ఎత్తున డిమాండ్ ఉంది. అయితే తెలంగాణలో మాత్రం సన్న రకాల వరి వంగడాల సాగు రైతాంగానికి భారంగా తయారైంది. ప్రధానంగా సన్న రకాలకు విత్తన రాయితీని రద్దు చేయడం, అధిక ధరలకు ప్రైవేటు సంస్థలు అమ్మడం, మద్దతు ధరలకు కొనుగోలు చేయకపోవడం, సన్న రకాలకు బోనస్ ఇస్తామని గతంలో హామీ ఇచ్చినా వాటిని అమలు చేయకపోవడం వంటి వాటితో రైతులు ప్రస్తుత వానాకాలం సీజనులో సన్న రకాల ఆసక్తి చూపడం లేదు. అంతేకాకుండా గత రెండేళ్ల క్రితం వానాకాలం సీజనులో సన్న రకం వరి ధాన్యాం కొనుగోలు చేయడంలో పౌరసరఫరాలు, మార్కెటింగ్ అధికారులు రైతాంగాన్ని ముప్పు తిప్పులు పెట్టడంతో వాటితో విసుగెత్తిన రైతులు తదుపరి వానాకాలం సీజనులో సన్నాలు సాగు చేసేందుకు ముందుకు రాలేదు. వీటితోపాటు ధాన్యం మద్దతు ధర దొడ్డు రకాలకు, సన్నాలకు మధ్య పెద్ద తేడా లేకుండా ఉంది. సాధారణరకానికి క్వింటాలు 2,183 రూపాయలు కాగా, ఏ గ్రేడ్‌కు 2,203 రూపాయలుగా ఉంది. ఈ లెక్కన దొడ్డు, సన్న రకాలకు మధ్య ధరలో కేవలం 20 రూపాయలు మాత్రమే తేడా ఉండటం విశేషం. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత వానాకాలం సీజనులో రైతులు దొడ్డు రకం వరినే సాగు చేశారు. కాగా తెలంగాణలో సన్న రకాల వరి సాగు పట్ల వ్యవసాయ శాఖ తీవ్ర నిర్లక్ష్యం చూపుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో వ్యవసాయ శాఖ రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు క్వింటాకు 1,000 రూపాయల మేర సబ్సిడీగా భరించగా, ప్రస్తుతం దాన్ని పూర్తిగా రద్దు చేసింది. దీంతో సన్న రకాల విత్తనాలను ప్రైవేటు సంస్థలు ఇష్టా రాజ్యాంగా ధరలను వసూలు చేస్తున్నాయి. వీటిని నియంత్రించాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. వరిలో సన్న రకాల సాగు తెరముందుకు రావడంతో కిలోకు 25 నుండి 30 రూపాయలకు లభించే విత్తనం ధరను 60 రూపాయలకు పైగా వరకూ పెంచేశారు. 25 కిలోల బస్తా ఒక రైతు కొనుగోలు చేయాలంటే కనీసం 1,600 రూపాయల వరకూ చెల్లించాల్సి వస్తోందని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవసరాన్ని బట్టి సన్న రకాల వరి వంగడాల ధరలను వసూలు చేస్తుండటంతో రైతులకు అది భారంగా తయారైంది. ఇక దొడ్డు రకం వరిని సాగు చేస్తే ఎకరానికి 20 వేల రూపాయలు వరకూ పెట్టుబడి అవుతుండగా, సన్నరకాలకు ఎకారానికి దాదాపు 40 వేల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. అలాగే దొడ్డు రకాలతో పోలిస్తే సన్నరకాలకు పంట కాలం ఎక్కువ. దొడ్డు రకాలు 3 నుండి 4 నెలల్లో కోతకు వస్తే, సన్న రకాలు 5 నెలలు గడిస్తే కాని చేతికి రావు. కాగా అధిక వర్షాలకు సన్న రకాలను చీడపీడలు ఎక్కువగా ఆశిస్తున్నాయి. వరి పొట్ట దశ నుంచే కంకి నల్లి లాంటి తెగుళ్లు, దోమపోటు వంటివి సోకడంతో కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి లాంటి జిల్లాల్లో ఒక్కో ఎకరానికి పురుగు మందులపైనే 10 వేల రూపాయల వరకూ అదనంగా ఖర్చు చేస్తున్నారు. ప్రస్తుత వానాకాలం సీజనులో అన్ని పంటల కంటే 130.37 శాతంతో వరి అగ్రస్థానంలో నిలిచింది. వరి సాధారణ విస్తీర్ణం 49.98 లక్షల ఎకరాలకు గాను 65 లక్షల ఎకరాల్లో నాట్లు పడ్డాయి. ఇది గత ఏడాదికి కంటే 54 వేల ఎకరాలు ఎక్కువ. గత ఏడాది 64.47 లక్షల ఎకరాల్లో వరిని సాగు చేశారు. ప్రస్తుత వానాకాలంలో సాగైన 65 లక్షల ఎకరాల వరిలో దాదాపు 25 లక్షల ఎకరాల్లో సన్నాలు వేయగా మిగిలిన 40 లక్షల ఎకరాల్లో దొడ్డు రకాలను సాగు చేసినట్లు అంచనా. సన్న రకాలకు రాయితీలు, సబ్సిడీలు కల్పించి వాటిని సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సహం కల్పించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## గతంలో ఓటుకు నోటు, ఇప్పుడు సీటుకు నోటు

### రేవంత్‌పై మంత్రి కెటిఆర్ విమర్శలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్11:** గతంలో ఓటుకు నోటు అయితే, ఇప్పుడు సీటుకు నోటు అని, ఇప్పుడు రేవంత్‌ను రేవంత్ అనడం లేదని, రేటెంత..రేటెంతరెడ్డి అంటున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. కొడంగల్‌లో ఓడిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మళ్లీ పోటీ చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. బుధవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో దేవరకొండ బిల్యానాయక్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు మంత్రి కెటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ వాళ్లకు ఎన్నికలంటే ఏటీఎం అని విమర్శించారు. నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకుని ప్రజలను ఓట్లు అడుగుతుందని, 60 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్... ఫ్లోరోసిస్ తప్ప ఏమిచ్చిందని ప్రశ్నించారు. సిఎం కెసిఆర్ తొమ్మిదేళ్లలో తెలంగాణను నంబర్ వన్‌గా తీర్చిదిద్దారని,దేవరకొండ నియోజకవర్గంలో ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు రూ.600 కోట్లతో జరుగుతున్నాయన్నారు. అవన్నీ రాబోయే ఏడాది కాలంలో పూర్తవుతాయని మంత్రి కెటిఆర్ తెలిపారు. డిండి ఎత్తిపోతల పథకాన్ని పట్టించుకోలేదని, రాబోయే సంవత్సర కాలంలో డిండి నీళ్లు తీసుకొచ్చి దేవరకొండ ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో బాలిక కిడ్నాప్

### రెండున్నర నెలల తరువాత ఒడిశాలో నిందితుడిని అరెస్టు చేసిన డబ్ల్యుఎస్‌డబ్ల్యు

**హైదరాబాద్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ప్రేమ పేరుతో 15 ఏళ్ల మైనర్ బాలికను ఓ యువకుడు కిడ్నాప్ చేయగా రెండున్నర నెలల తరువాత బాధిత బాలికను రక్షించ డంతో పాటు నిందితుడిని మహిళా భద్రత విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) అధికారులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను డబ్ల్యుఎస్‌డబ్ల్యు అదనపు డిజిపి శి ఖా గోయల్ బుధవారం మీడియాకు వెల్లడించారు. వికారాబాద్‌లోని పరిగి మండలం ఇబ్రహీంపూర్‌కు చెందిన 15 ఏళ్ల బాలికను అదే ప్రాంతానికి చెందిన మస్తీ సురేష్ (21) అనే యువకుడు గత జూలై నెల 21వ తేదీన ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేశాడు. దీనిపై బాలిక తల్లిదండ్రులు వెంటనే పరిగి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా గర్ల్ మిస్సింగ్ కింద కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు. అయితే నెల రోజులు గడిచినా తమ కూతురు ఆచూకీ తెలియక పోవడంతో వారు వెంట నే డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధికారులను కలిసి తమ కూతురు కిడ్నాప్ గురించి తెలిపారు. దీనిపై వెంటనే రంగంలో దిగిన డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఎస్పి పద్మజ, ఇన్‌స్పెక్టర్ ముత్యాలు ఇతర సిబ్బంది సాంకేతిక సహాయంతో బాలిక ఆచూకీ గురించి ఆమెను కిడ్నాప్ చేసిన నిందితుడి గురించి ఆరా తీశారు. చివరకు డబ్ల్యుఎస్‌డబ్ల్యు కృషి ఫలించి కిడ్నాప్‌కు గురైన బాలికతో పాటు నిందితుడు ఒడిషాలోని భువనేశ్వర్‌లోని లింగరాజు రైల్వే స్టేషన్ వద్ద వున్నట్లు గుర్తించారు. దీనిపై డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధికారులు భువనేశ్వర్ పోలీ సులకు సమాచారం అందించగా వారు రంగంలో దిగారు. ఇదే సమయంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధికారులు రెండు రోజుల క్రితం హైదరాబాద్ నుంచి భువనేశ్వర్ వెళ్లి బా లికను కాపాడి ఆమెను కిడ్నాప్ చేసిన నిందితుడు సురేష్‌ను అరెస్టు చేశారు. నిందితుడిపై ఫోక్సో చట్టంతో పాటు మైనర్ బాలిక ను వివాహం చేసుకున్నందుకు మరో కే సు నమోదు చేశారు. నిం దితుడిని హైదరాబాద్‌కు తరలించి కోర్టులో హాజరు పరిచి జైలుకు తరలించారు. బాధిత బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె తల్లిదండ్రులకు అప్పగించారు.

## 8 మంది వ్యవసాయ అధికారులు, ఉద్యోగులపై వేటు

### రికార్డుల్లో నిల్వలు ఉన్నా ఎరువుల కొరత

### వెబ్‌సైట్‌లో నమోదు చేయని క్రయ, విక్రయాలు

**హైదరాబాద్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో గత నెలలో ఎరువుల కొరత ఏర్పడ్డ రైతాంగం తీవ్ర ఇక్కట్ల పాలయ్యారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని నల్లగొండ జిల్లాలో ఎరువులకు ప్రధానంగా యూరియాకు కృత్రిమ కొరత సృష్టించారన్న విషయంలో వ్యవసాయ శాఖకు చెందిన 8 మంది అధికారులు, ఉద్యోగులపై వేటు పడింది. వీరిలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ), ఐదుగురు వ్యవసాయ అధికారులు (ఏఓ), ఇద్దరు ఉద్యోగులు ఉండగా, వీరందరినీ సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ నిర్ణయం తీసుకున్నారు. కాగా సెప్టెంబరు నెలలో ఎరువులు దొరకక ప్రధానంగా నల్లగొండ జిల్లాలో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. సాగు సమయం ముంచుకొచ్చిన తరుణంలో ఎరువులు దొరకక పోవడంతో రైతులు ఆందోళనలు చేశారు. రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియచేశారు.

దీంతో జిల్లా కలెక్టరు జిల్లాలో ఎరువుల కొరతను గూర్చి హైదరాబాద్‌లోని వ్యవసాయ శాఖ కమిషనరేట్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ శాఖలో ఎరువుల నిల్వలకు సంబంధించిన రికార్డులను కమిషనరేట్ అధికారులు పరిశీలించారు. వీటి ప్రకారం నల్లగొండ జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, సరిపడా నిల్వలు ఉన్నాయని తేల్చారు. ఈ క్రమంలో రోజుకు సగటున 12 వేల టన్నుల యూరియాను నల్లగొండ జిల్లాకు సరఫరా చేసినట్లు జిల్లా కలెక్టరుకు సమాచారం పంపించారు. దీంతో జిల్లా కలెక్టరు ప్రత్యేకంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసి జిల్లాల్లోని వివిధ ఎరువుల షాపుల్లో తనిఖీలు నిర్వహింపచేశారు. కలెక్టరు కూడా స్వయంగా జిల్లాలోని దేవరకొండలోని పలు షాపులను తనిఖీ చేశారు. అక్కడ రికార్డులను పరిశీలించి, ఎరువుల నిల్వలతో సరిచూశారు.

అయితే సెప్టెంబరు నెలలో వివిధ ఫెర్టిలైజర్స్ షాపులు, డీలర్లు పూర్తిగా ఎరువుల అమ్మకాలు, కొనుగోళ్ల వివరాలను ఈ పాస్ వెబ్‌సైట్‌లో నమోదు చేయలేదని ఈ తనిఖీల్లో బయటపడింది. వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం చూపించారని గుర్తించారు. ఈ నేపథ్యంలో అందుకు బాధ్యులైన వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలిన జిల్లా కలెక్టరు రాష్ట్ర కమిషనరేట్‌కు నివేదిక పంపారు.

దీనికి స్పందించిన వ్యవసాయ శాఖ కమిషనర్ నల్లగొండ జిల్లా ఏడీఏ వీరప్ప, వ్యవసాయ శాఖ టెక్నికల్ ఏఓ గిరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్‌తో పాటు, నల్లగొండ, చింతపల్లి, హాలియా, చండూరు, చందంపేట్ మండలాల ఏఓలను సస్పెండ్ చేశారు. ఏఓలను మహబూబ్ నగర్ జిల్లాకు అటాచ్ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జాతీ చేశారు.

## అధిష్ఠానం నుంచి పిలుపు..ఢిల్లీకి కిషన్‌రెడ్డి

### 15 లేదా 16న 50మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్11:** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతో హుటాహుటిన ఢిల్లీకి బయలుదేరారు. ఎన్నికల అభ్యర్థిల జాబితాపై చర్చించేందుకు కిషన్‌రెడ్డికి పిలుపు అందింది. ఈ క్రమంలో ఆయన ఢిల్లీ బయలుదేరారు. ఎన్నికల అభ్యర్థుల జాబితాపై చర్చించేందుకు కిషన్‌రెడ్డికి పిలుపు అందింది. ఈ క్రమంలో ఆయన ఢిల్లీ బయలుదేరారు. 2023 అక్టోబర్ 15 లేదా 16న అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. 50 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను బిజెపి వెల్లడించే అవకాశం ఉంది. ఇప్పటికే తెలంగాణలో ఎన్నికల ప్రచారాన్ని బిజెపి ప్రారంభించింది. ప్రధాని మోదీ రెండుసార్లు అమిత్‌షా ఒకసారి రాష్ట్రంలో పర్యటించారు. కాగా, రాష్ట్రంలో 119 అసెంబ్లీ నియోజకవర్గాలకుగాను పలు సెగ్మెంట్లలో బరిలో నిలిచే కమలనాథుల ఎంపికకు సంబంధించి ఇప్పటికే పార్టీ నాయకత్వం కసరత్తును ముమ్మరం చేసింది.కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎన్నికల కమిటీ అధ్యక్షుడు ప్రకాశ్ జవడేకర్, రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జులు సునీల్ బన్సల్, తరుణ్‌చుగ్,ఎంపీలు లక్ష్మణ్,బండి సంజయ్...ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్ ఈ జాబితాపై చర్చించారు.

**బిజెపీలోకి ఆరెపల్లి మోహన్‌** మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ గురువారం బిజెపిలో చేరనున్నారు. బిజెపి జాతీయ కార్యదర్శి బండి సంజయ్ సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు. ఈ మేరకు ఆయన బుధవారం బండి సంజయ్‌ను కలిశారు. గురువారం ఆరెపల్లితో పాటు పలువురు మాజీ జెడ్పీటీసీలు,మాజీ ఎంపీటీసీలు పార్టీలో చేరుతారని బిజెపి ప్రకటించింది. 2009లో ఆరెపల్లి మోహన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మానకొండూర్ అసెంబ్లీ స్థానంలో పోటీకి నిలిచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో ఆయన ఓడిపోయారు. 2019 పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్‌లో చేరారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో సిట్టింగ్ స్థానాల్లో కొందరిని మారుస్తారని తెలిసి మోహన్ తనకు మానకొండూర్ నుంచి గానీ,చొప్పదండి నుంచి గానీ టికెట్ లభిస్తుందని ఆశించారు.

# వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..

### 16న లక్షమందితో జనగామలో సీఎం సభ

### పల్లాను గెలిపించి సీఎంకు కానుకగా ఇద్దాం

### మంత్రులు హరీష్‌రావు, దయాకర్‌రావు,సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. బుధవారం జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేట గ్రామ పరిధిలోగల వికాస్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్‌పార్టీ జనగామ నియోజకవర్గ కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించగా ఈ సమావేశానికి పార్టీ నాయ కులు, మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ప్రజలకు జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పరిచయం చేస్తూ జనగామలో చేయాల్సిన అభివృద్ధిపై వివరంగా తెలుపుతూ సీఎంకు జనగామ బీఆర్ఎస్ టికెట్ లక్ష మెజార్టీతో గెలిపించుకుని కానుకా ఇస్తామని ముత్తిరెడ్డి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మిఠాయి తినిపించి అభినందనలు తెలిపారు. మంత్రి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెసోల్లు ఇస్తున్న హామీలను వారు పరిపాలించే రాష్ట్రంలో ఎందుకు అమలు చేయడం లేదని, అట్లాంటి గాలిమాటల హామీలను ఇస్తు ప్రజలను మభ్యపెట్టడం తప్ప మరేమీ లేదని ప్రజలు గమనించాలని సూచిస్తూ గల్లీల్లో ప్రచారానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని అన్నారు. మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ కేసీఆర్‌కు జనగామ అంటే ప్రేమ ఎక్కువ అని, 2001లోనే ప్రతీ గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసిన గడ్డ ఉద్యమాల గడ్డజనగామ అన్నారు. పల్లారాజేశ్వర్‌రెడ్డితో 2010నుంచి అనుబంధం ఉందని, సూర్యపేట బిడ్డ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎమ్మెల్యే రాజీనామా చేయాలని సూర్యాపేట విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నారని, అప్పటినుంచి పల్లాతో పరిచయం ఏర్పడిందన్నారు. జనగామలో పల్లారాజేశ్వర్‌రెడ్డి ఎన్నిక భారీ మెజార్టీతో గెలిచినట్లేనని ఆశాభావం వ్యక్తంచేస్తూ జనగామలోని బీజేపీ, కాంగ్రెస్ నాయకుల తీరు ప్రస్తావించారు. కొందరు దొంగ సర్వేలను రిలీజ్‌చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని, ఎవరూ అధైర్యపడవద్దని సూచిస్తూ ఈనెల 16న జనగామలో జరిగే ముఖ్యమంత్రి సభకు లక్షమందిని తీసుకరావాల్సిన బాధ్యతలను కార్యకర్తలకు, నాయకులకు అప్పగించారు. అనంతరం నాయకులు పల్లా రాజేశ్వర్‌రెడ్డికి శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అలాగే జనగామను సిద్దిపేట స్థాయిలో అభివృద్ధి చేస్తానని, చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయడం కూడా తన బాధ్యతఅంటూ ప్రజల ఆశీర్వాదం కోరారు. అంతకుముందు కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శనంచేసుకుని కొమురవెల్లి నుంచి జనగామ వరకు బైక్ ర్యాలీతో జనగామ సభకు వచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, బస్వరాజ్‌సారయ్య, జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జల్లిసిద్దయ్య, నియోజకవర్గ, మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేష్‌కు 50 ప్రశ్నలు

### ఐఆర్ఆర్ కేసులో రెండోరోజు నిశిత విచారణ జరిపిన సిఐడి

### ఎ-14గా ఉన్న లోకేష్

### లింగమనేనితో గల సంబంధాలపై ఆరా

**విజయవాడ,అక్టోబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మాజీ మంత్రి నారా లోకేష్ బుధవారం రెండవ రోజున సిఐడి విచారణకు నిర్వహించింది.రెండవ రోజు విచారణలోను సిఐడి నారాలోకేష్‌ను దాదాపు 50 వరకు కీలక ప్రశ్నలు వేసింది.వీటిలో దాదాపు అన్ని నిన్నటి విచారణలోని అంశాలే!,లోకేష్‌నేడు కుడా సిఐడితో తమ కుటుంబానికి ఇన్నర్ రింగ్‌రోడ్డు వ్యవహారంలో ఎటువంటి సంబంధంలేదని స్పష్టం చేసారు.లోకేష్ న్యాయవాది సమక్షంలో జరిగిన ఈ విచారణలో ఆయన సిఐడి అధికారులతో నిన్నటితో పోల్చుకుంటే కొంచెం తడబడుతూ మాట్లాడారంటున్నారు, సిఐడి ఆయన ఎదుట ఉంచిన డాక్యు మెంట్లుకు సంబంధించి ఎటువంటి సమాధానం చెప్పకుండా దాట వేసారంటున్నారు.నేటి ఉదయం 10 గంటల నుంచి మధ్యలో లంచ్‌బ్రేక్‌తో సాయంత్రం ఆరుగంటల వరకు లోకేష్ సిఐడి కార్యాలయంలో లోకేష్‌ను అధికా రులు విచారించారు. ఐఆర్ఆర్ కేసులో లోకేష్ ఏ-14గా లోకేష్ ఉన్నారు. ఈ కేసులో ఆయన అలైన్‌మెంట్‌లో మార్పు అనే అంశంలో ముందస్తు సమాచారం కలిగి ఉన్నారనేది అభియోగాల్లో ఒక్కటి,అందుకే ఆయన వ్యక్తిగత ప్రయోజనాల కోసం హెరిటేజ్ పుడ్స్‌కు భూములు కొనుగోలు వ్యవహారం సాధించారని సిఐడి అభియోగిస్తుంది. నిన్నటి విచారణలో మొత్తం 49 ప్రశ్నలకు సిఐడి అధికారులకు నారా లోకేష్ నుంచి బదులు తెలుసు కునే ప్రయత్నం చేసారు.పెద కాకాని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్‌ల ఆధారంగా నారా లోకేష్‌ను సిఐడి అధికారులు ప్రశ్నించారు. ఏ-1 నిందితునిగా ఉన్న చంద్రబాబు ఉంచి రింగ్ రోడ్డు ఆలైన్మెంట్‌లో మార్పు సమాచారం మీకుందా అని సిఐడి లోకేష్‌ను ప్రశ్నించిన సందర్భంలో అధికారులపై మండిపడినట్లు చెబుతున్నారు.

## సబ్బండ వర్గాలకు మేలు చేసేలా కాంగ్రెస్ మేనిఫెస్టో: శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్11:** తెలంగాణలో అధికారంలోకి వస్తే సబ్బండ వర్గాలకు మేలు చేసే విధంగా తమ మేనిఫెస్టో ఉంటుందని కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. బుధవారం గాంధీభవన్‌లో సమావేశమైన మేనిఫెస్టో కమిటీ వివిధ వర్గాల నుంచి వినతలు స్వీకరించింది. ఓబీసీకి తగిన ప్రాధాన్యత ఇచ్చే విధంగా మేనిఫెస్టో రూపొందించాలని ఓబీసీకి చెందిన పలువురు నాయకులు శ్రీధర్‌బాబును కలిసి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో వీలైనంత త్వరగా మేనిఫెస్టో సిద్ధమవుతుందని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇప్పటికే అనేక వర్గాల నుంచి తమ కమిటీ వివరాలను సేకరించిందని,వాటన్నింటినీ క్రోడీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకుని హామీలు ఇవ్వడం జరుగుతుందని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

## రైతుబంధు పేరుతో వ్యవసాయ పథకాలు, సబ్సిడీలకు కోత పెట్టారు

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు బంధు పేరు చెప్పి రైతులకు ఇతర వ్యవసాయ పథకాలు, సబ్సిడీలకు కోత పెట్టిందని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం పార్టీ



కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉచిత ఎరువులు, ఉచిత విత్తనాలు, పంట భీమా, కనీస మద్దతు ధరకు బోనస్ అంటూ ప్రగల్భాలు పలికి రైతులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడి, జాతీయ అధ్యక్షులు నడ్డాలు, హోంమంత్రి అమిత్ షాలు బిఆర్ఎస్ కుటుంబ పాలన, అరాచకాలను ప్రజా కోర్టులో నిలదీస్తే కెటిఆర్ జీర్ణించుకోలేక కుసంస్కారంగా విమర్శలు చేస్తున్నాడంటూ మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కుమారుడు తప్ప కెటిఆర్‌కు ఉన్న అర్హత ఏమిటన్నారు. పారాచూట్‌లా ఉద్యమంలో దూరి వారసత్వ రాజకీయాలతో ఎదిగాడన్నారు. మోడి, అమిత్ షాలు బూత్ స్థాయి కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారన్నారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ప్రజల మెప్పుపొందారు. బిజెపిని అధికారంలోని తీసుకొచ్చారు.

# అమితాబ్‌కు బర్త్‌డే విషెస్ తెలిపిన 'కల్కి 2898 ఎడి 'టీం

ప్రభాస్, నాగ్ అశ్విన్, వైజయంతి మూవీస్ మ్యాసీవ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం కల్కి 2898 ఎడి' ఆసక్తికరమైన పోస్టర్ ద్వారా యూనిట్ బి.అమితాబ్ బచ్చన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.. పోస్టర్‌లో అమితాబ్ బచ్చన్ ఒక గుహలో తన తన ముఖాన్ని గుడ్డతో కప్పి, చేతిలో కర్రతో నిలబడి ఉన్న సాధువుగా కన్పించారు. ఆయన కళ్లను చూడగలిగినప్పటికీ ఫెరోషయస్‌గా కన్పిస్తున్నారు.. బిగ్‌బి కీలకపాత్ర పోషిస్తున్న ఈచిత్రంలోకమల్‌హాసన్, దీపికా



పదుకొనే, దిశా పటానీ కూడ ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. ఈచిత్రం ఫస్ట్‌గ్లింప్స్ 2023 శాన్ డియాగో కామిక్-కాన్‌లో లాంచ్ చేశారు. ఫస్ట్‌గ్లింప్స్‌కు ప్రపంచ వ్యాప్తంగా అద్భుత స్పందన వచ్చింది. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ నిర్మిస్తున్న ఈచిత్రాన్ని 2024 ప్రథమార్థంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# 'హే బుజ్జి బంగారం...



పంజా వైష్ణవ్‌తేజ్, శ్రీలీల తొలిసారిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న 'ఆదికేశవ' చిత్రంలో నటిస్తున్నారు. ఈచిత్రం పూర్తి ఫ్యామిలీ , యాక్షన్ ఎంటర్‌టైనర్.. తక్కువ సమయంలోనే వైవిధ్యమైన జోనర్‌లతో తనదైన ముద్ర వేసిన పంజా వైష్ణవ్ తేజ్ మొదటిసారి యాక్షన్ ఫిల్మ్‌లో నటిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కూడ విభిన్న చిత్రాలతో అలరిస్తోంది. .దీపావళితో ఆదికేశవ విజయవరంపరను కొనసాగించాలని చూస్తోంది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆదికేశవ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. శ్రీకాంత్ ఎన్.రెడ్డి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు..జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. ఈపాటలో శ్రీలీల, పంజా వైష్ణవ్ తేజ్ డ్యాన్స్ మూమెంట్‌లు కూ వైరల్‌గా మారి ప్రేక్షకుల మెప్పుపొందాయి.. ఇపుడు ఆదికేశవ చిత్రం యూనిట్ హేబుజ్జి.. బంగారం.. అనే మెలోడీ సాంగ్‌ను విడుదల చేసింది,. నవంబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# 'జిగర్ తండ డబుల్ ఎక్స్' సాంగ్ ఈవెంట్

రాఘవ లారెన్స్, ఎస్‌జె సూర్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న హై యాక్షన్ డ్రామా జిగర్ తండ డబుల్ ఎక్స్... దీపావళికి రిలీజ్ కాబోతోంది.. వెర్సటైల్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం లో స్టోన్‌బెంచ్ ఫిలింస్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని కార్తికేయన్ నిర్మించారు. ఈచిత్రాన్ని మేకర్స్ తమిళ, తెలుగు, హిందీ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు.. మంగళవారం ఈచిత్రం నుంచి కోరమీసం .అనే



పాటను హైదరాబాద్‌లో విడుదల చేశారు. లారెన్స్ మాట్లాడుతూ, మొదటి పార్ట్ తాను చేయాల్సిం ది. కానీ కుదరలేదన్నారు.. ఈచిత్రానికి కార్తీక్ సుబ్బరాజ్‌కు జాతీయ అవార్డు వచ్చిందన్నారు. కంటెంట్ ఉన్నపుడు సిఇమా అద్భుతంగా ఆడేస్తుందన్నారు. ఈ చిత్రానికి మేకప్ వాడలేదన్నారు. ఈ సినిమా కోసం ఓ ఊర్లో రోడ్డు, బ్రిడ్జి నిర్మించారు మా నిర్మాత.. ఆయన మంచి మనసు కోసమైనా ఈచిత్రం బాగా ఆడాలన్నారు. కార్యక్రమంలో నిర్మాత కార్తికేయన్, దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్, ఎస్‌జె సూర్య తదితరులు మాట్లాడారు.

# 'నీతోనే నేను' రెడీ



నీతోనే నేను చిత్రం చూసిన ప్రేక్షకులు మంచి సినిమా చూశామనే ఫీలింగ్‌తోహాలు నుంచి బయటకు వస్తారని నిర్మాత సుధాకర్‌రెడ్డిఅన్నారు. వికాస్ వశిష్ఠ హీరోగా మోక్ష కుషిత కళ్లపు హీరో యిన్లుగా శ్రీమామిడి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అంజిరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. నీతోనే నేను. అక్టోబర్ 13న రిలీజ్ అవుతున్న ప్రీలుక్ ఈవెంట్‌ను మెదక్‌లో నిర్వహించారు.. ఈ వేడుకలో యూనిట్ సభ్యులతోపాటు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. నిర్మాత మాట్లాడుతూ, కేవలం 33 రోజుల్లోనే సినిమా షూటింగ్‌నుపూర్తిచేశామన్నారు. టీచర్స్ మీద ఈ సినిమ చేస్తున్నారంటేని అని ఈ జర్నీలో నన్ను చాలా మంది అడిగారని, కానీ నా ఉపాధ్యాయులు మీద నా కథ మీద. నా టీమ్ మీద నా మీద నాకు ఉన్న నమ్మకంతో అడుగులు ముందుకు వేస్తూ వచ్చానని అన్నారు. అక్టోబర్ 13న రిలీజ్ అవుతుందన్నారు.

vaartha.com




# అందరికీ కనెక్ట్ అయ్యేలా..

శివ కంఠమనేని హీరోగా,మల్లి దర్శకత్వం వహించిన చిత్రం 'మధురపూడి గ్రామం అనే నేను'.. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. క్యాథలిన్ గౌడ హీరోయిన్... ముప్పా వెంకయ్య చౌదరి సారథనయంలో జి.రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కెఎస్ శంకరరావు, ఆర్ వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించారు. అక్టోబర్ 13న విడుదల కానుంది.. చిత్ర దర్శకుడు మల్లి మీడియాతోమాట్లాడారు. ఆయన మాటల్లోనే. .. ప్రతి మనిషికి ఒక ఆత్మ ఉంటుందఇ..అలాగే ఓ ఊరికి కూడ ఆత్మ ఉంటే ఎలా ఉంటుంది.. దాని కథ ఏంటి? అనేది సినిమాలో చూపించాం... తన కథను తాను చెప్పుకునే గ్రామం కనుకనే.. మధుర పూడిగ్రామం అనేనేను.. అని టైటిల్ పెట్టాం.. ఒక డిఫరెంట్ స్క్రీన్‌ప్లే బేస్డ్ సినిమా చేద్దాం అనే ఊహలోంచి పుట్టిన కథే ఇది.. చిన్న తనంలో ఒక స్టోరీ విన్నాను. ఓవ్యక్తి తలను పట్టుకెళ్లి పోలీసు స్టేషన్‌కు వెళ్లాడని విన్నాను. ఆ విజువల్ నాకు ఎపుడూ గుర్తుకొస్తుంటుంది.. దాన్ని అల్లుకుని ఈ కథను రాసుకున్నాను. కానీ ఆ ఘటనకు ఈసినిమా కథకు ఎలాంటి సబంధం ఉండదు. ఇది ఒక ఊరిలో జరిగిన కథ కాబట్టి స్నేహం, పొలిటిక్స్, యాక్షన్, ఎమోస్ చాలా ఒక ఊరిలో ఏమైతే ఎగ్జయిటింగ్ అంశాలు ఉంటా యో అన్నిరకాల ఎమోషన్స్ ఉంటాయి.. అలాగే హీరో, హీరోయిన్లమధ్య మంచి లవ్ స్టోరీ ఉంటుంది. కొత్తవాళ్లు అయితే నేను అనుకున్నది అనుకున్నట్టు తీయగలనని భావించాను.. రా అండ్ రస్టిక్‌గా ఉండే ఈ కథకు కొత్త వాళ్లయితేనే బాగుంటుందని అన్పించింది. హీరోయిన్ క్యాథలిన్ గౌడ పూర్తిగా డీ గ్లామరస్ రోల్‌లో కన్పించింది. నేను అనుకున్న దానికంటే కూడ చాలా చక్కగా నటిం చింది. ఇక నిర్మాతలు అడిగినవన్నీ ఇచ్చి వారు ఈ సినిమాకు ఓ గ్రాండియర్ లుక్ తీసుకొచ్చారు.



# నా శయశక్తులా ప్రయత్నించా...



బాలీవుడ్ లేడీ సూపర్‌స్టార్ కత్రినాకైఫ్, యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో తొలి లేడీ స్పై ఆఫీసర్‌గా నటించారు.. వైఆర్‌ఎఫ్ బ్యానర్‌లోరూపొందిన టైగర్ ఫ్రాంచైజీలో సల్మాన్‌ఖాన్ పోషించిన టైగర్ పాత్రకు ధీటుగా ఉండప జోయా పాత్రలో కత్రినా అద్భుతంగా నటించారు. ఈ ఫ్రాంచైజీలో ఇప్పటి వరకు ఏక్ దా టైగర్, టైగర్ జిందా హై చిత్రాలు రూపొందితే,అందులో జోయా పాత్రలో కత్రినా నటించిన తీరుకుయావత్ సినీప్రపంచం ఆమెపై ప్రశంసలు కురిపించాయి.. ఆమె ఎంతో కష్టమైన యాక్షన్ సన్నివేశాల్లో అద్భుతంగా నటిస్తుందని ఈ చిత్రాలు రుజువు చేశాయి. ఈ టైగర్ ఫ్రాంచైజీలో జోయా పాత్రకు కత్రినా కైఫ్ తప్ప మరొకరు చేయలేరనేలా యష్‌రాజ్ ఫిల్మ్స్ సంస్థ ఆమెను ప్రశంసిస్తూ టైగర్ 3 చిత్రం నుంచి జోయా పాత్రలో నటిస్తున్న కత్రినా పోస్టర్‌ను నిర్మాతలు విడుదలచేశారు. కత్రినా మాట్లాడుతూ, ఈ పాత్రను నేను పోషించటం అనేది ఎంతో గర్వంగా ఫీలవుతున్నానని చెప్పారు. భయానికి లోనుకాకుండా ధైర్యంగా ముందుకు సాగిపోయే జోయాక్యారెక్టర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఈ పాత్ర చాలెంజింగ్‌గా అన్పించిందని, ప్రతిసినిమా నాకొక పరీక్షగానే భావిస్తానని తెలిపింది... ఇప్పటి వరకు నేను చేసిన సినిమాల్లో శారీరకంగా, ఎక్కువ కష్టపడింది ఈసినిమాకే అన్నారు.. యాక్షన్ సన్నివేశాలు గొప్పగా ఉండాలని నా శాయశక్తులా కష్టపడ్డానని అన్నారు.కాగా టైగర్ 3 చిత్రాన్ని ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నారు. మనీష్ శర్మ దర్శకత్వం వహిస్తున్నారు. దీపావళి కానుకగా ఈచిత్రం విడుదలకానుంది.

# హైదరాబాద్ చరిత్రను చెప్పేలా..

బాబీ సింహా, వేదిక, అనుష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటీనటులుగా సమర్‌వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారా యణరెడ్డి నిర్మిస్తున్న చిత్రం రజాకార్.. ఈచిత్రం నుంచి భారతి భారతిఉయ్యాలో.. అనే పటను రిలీ చేశారు. రానున్న దసరా పండగ సందర్భంగా ఈపాటను చిత్ర యూనిట్ విడుదల చేసింది.. ఈ



క్రమంలో ఈవెంట్‌ను సీనియర్ పొలిటీషియన్, మాజీ మంత్రి డికెఅరుణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రజాకర్ టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. రజాకర్ చరిత్రనుచూపించేందుకు సినిమా తీశారని, ఈచిత్రంలో రజాకర్ గురించి అందరికీ తెలుస్తుందన్నారు. ఈచిత్రం పెద్దహిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, దర్శకుడు యాటా సత్యనారాయణ, అనసూయ భరద్వాజ్, అనుష్క త్రిపాఠి తదితరులు మాట్లాడారు.

**రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్‌ల క్రేజీ కాంబినేషన్‌లోరాబోతున్న పాన్‌ఇండియా మూవీ 'టైగర్ నాగేశ్వరరావు'.. తేజ్ నారాయణ్ అగర్వాల్ సమర్పణలో మయాంక్ సింఘానియా సహనిర్మాతగా ఉన్నారు. ఈచిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లు.. ఈనెల 20న ఈచిత్రం రాబోతున్న సందర్భంగా నూపుర్ సనన్‌తో ఇంటర్వ్యూ విశేషాలు**

# మంచి లాంచింగ్ ప్రాజెక్టు



**'టైగర్ నాగేశ్వరరావు'లో మీ పాత్ర గురించి చెప్పండి?**

ఇందులో నా పాత్ర పేరు సార.. తను మార్వాడీ అమ్మాయి.. తనది సోల్‌ఫుల్ క్యారెక్టర్,. తను ఎవరినైనా ప్రేమిస్తే వారి కోసం ఏదైనా చేసే అమ్మాయి.. ఇది నా మొదటి సినిమా.. నా పాత్ర కమర్షియల్‌గా ఉంటూనే పెర్ఫామెన్స్ కూడ స్కోప్ ఉన్న పాత్ర..మొదటి సినిమాకే ఇలాంటి ఛాలెంజింగ్ పాత్ర దొరకటం ఆనందంగా ఉంది..

**ఈసినిమాతో తెలుగు పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు.. ఈసినిమా చేయటానికి ఆకర్షించిన అంశా లేంటి?**

మొదటిది.. రవితేజగారు.. ఆయన సినిమాలో చేయటం అదృష్టంగా భావిస్తు న్నాను.. .రెండోది. అభిషేక్ అగర్వాల్ ప్రొడ క్షన్. ఇప్పటికే కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ2 లాంటి పాన్‌ఇండియా విజయాలు ఇచ్చారు.. ఇది నాకు మంచి లాంచింగ్ ప్రాజెక్టు అవుతుందని భావిం చాను.. అలాగే దర్శకుడు వంశీ గారు.. ఈ పాత్ర కోసం దాదాపు 200 మందిని ఆడిషన్స్ చేశారని తెలిసింది.. ఈ పాత్రకు నేను యాప్ట్‌గా ఉంటానని, ఆయన బిలీవ్ చేయటం నాకు చాలా నమ్మకాన్ని ఇచ్చింది..

**ఇది పీరియడ్ సినిమా కదా.. ఈ పాత్ర కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?**

దర్శకుడు వంశీగారు ఈ కథపై దాదాపు మూడేళ్లు రీసెర్చ్ చేశారు.. ఏ పాత్ర ఎలా ఉండాలో ఆయనకి చాలా క్లారిటీ ఉంది.. హీరోయిన్ హెయిర్ బ్యాండ్ ఎలా ఉండాలో కూడ క్లియర్‌గా రాసుకున్నారు. ఆయన చెప్పినట్టుగా నటించాను.

**రవితేజ సినిమాలు చూశారా? ఆయనతోవర్క్ చేయటం ఎలా అన్పించింది?**

దాదాపు అన్ని సినిమాలు చూశాను.. రవితేజగారు ఒరిజినల్ విక్రమ్ రాథోడ్.. ఆయన యాక్టింగ్ అమేజింగ్,,. ఆయన కామిక్ టైమింగ్ అద్భుతంగా ఉంటుంది.. మాస్ మహారాజా టైటిల్ ఆయనకు యాప్ట్.. ఆయనతో వర్క్ చాలా ఆనందంఆ ఉంది.. షూటింగ్‌లో చాలా సపోర్ట్‌చేశారు..

**కృతిసనన్ నుంచి ఎలాంటి సలహాలు తీసుకున్నారు?**

తన జర్నీ కూడ తెలుగు నుంచి స్టార్ట్ అయ్యింది. మా ఇద్దరి అభిరుచులు వేరుగా ఉంటాయి.. తను నాకు ఇచ్చిన ఒకే ఒక సలహా.. నువ్వు నీలా ఉండు.అని చెప్పింది.. నేనఉ కూడ అదే ఫాలో అవుతాను.

**మీకు ఇష్టమైన హీరోయిన్స్,హీరోలు ఎవరు?**

సాయిపల్లవి అంటే చాలా ఇష్టం.. ఫిదా చూసిఫిదా అయిపోయాను..అలాగే అనుష్క శెట్టి, కీర్తి సురేష్ కూడా ఇష్టం. టాలీవుడ్‌లో నానిగారంటే ఇష్టం... అలాగే రామ్ పోతినేని, విశ్వక్‌సేన్ కూడ ఇష్టం.

**భవిష్యత్‌లో ఎలాంటి పాత్రలు చేయాలని ఉంది?**

అన్ని రకాల పఆత్రలు చేయాలని ఉంది.. అలాగే ఒక బలమైన ఫీమేల్ ఓరియెంటెడ్ సినిమా చేయాలని ఉంది. ప్రస్తుతం నవాజుద్దీన్ సిద్ధిఖ్‌తో ఓసినిమా చేస్తున్నాను.

# 'లింగొచ్చా' ఫిదా సాంగ్‌కు స్పందన

టాలీవుడ్‌లో తక్కువ టైంలో నటుడిఆ చాలా మంచి పేరు సంపాదించిన కార్తీక్ రత్నం హీరోగా, స్టన్నింగ్ బ్యూటీ సుప్యర్థ సింగ్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్న చిత్రం లింగొచ్చా.. ఆనంద్ బడాని దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీకాల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో యాదగిరి రాజు నిర్మాతగా ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 27న విడులద కానుంది.. ఈచిత్రాన్ని జె.నీలిమ



సమర్పిస్తున్నారు. మల్లేష్ కంజర్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసందర్భంఆ సోహెల్ మాట్లాడుతూ, ఈచిత్రం మంచి విజయవంతం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, ఈచిత్రం అక్టోబర్ 28న రిలీజ్ కానుందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ ఈచిత్రం చాలా మంచిగా వచ్చిందన్నారు. నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా అన్నివిధాలుగా సహకరించారని అన్నారు. హీరో కార్తీక్ రత్నం మాట్లాడుతూ, ఈచిత్రం మంచి సక్సెస్ అవుతుం దన్నారు. ఇపుడు రిలీజైన సాంగ్ ఫిదా కూడ మంచి ఆదరణ పొందుతోందని తెలిపారు.

**నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్‌స్క్రీన్ బ్యానర్‌లోరూపొందుతున్న భారీ చిత్రం భగవంత్ కేసరి.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించింది. శ్రీలీల కీలక పాత్రలోకన్పించనుంది.. ఈచిత్రం దసరా కానుకగా ఈనెల 19న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈచిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ అందించిన ఫైట్‌మాస్టర్ వెంకట్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.**

# బాలయ్యగారి కష్టం కన్పిస్తుంది..



దర్శకుడు అనిల్‌గారు ఈ కథను రాయటం మొదలుపెట్టినపుడే బాలకృష్ణగారిని కొత్తగా చూపించాలని అనుకున్నారు.. నాకు చెప్పినపుడు కూడ ముందు సినిమాలకీ దీనఇకి తేడా ఉండాలని చెప్పారు.. ఆయన్ని కొత్తగా చూపించాలని ఆయన మనసులో బలంగా ఉంది.. భగవంత్ కేసరి ఫస్ట్‌హాఫ్‌లో ఒక స్టైల్ యాక్షన్, సెకండాఫ్‌లో మరోస్టైల్ యాక్షన్ ఉంటుంది. బాలయ్యగారి స్పీడ్‌ను పట్టుకుని హాలీ వుడ్ స్టైల్‌లో చాలా నేచురల్‌గా యాక్షన్‌ను డిజైన్ చేయటం జరిగింది. అనిల్ గారు ఈ నాచురల్ స్టైల్‌ని బలంగా నమ్మారు.. మేం కూడ దాన్ని అడాప్ట్ చేసు కుని బాలయ్యగారతో ఈసారి కొత్త స్టైల్ ఆఫ్ యాక్షన్‌కు ప్రయత్నించాం.. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకంఉంది. యాక్షన్ సీన్స్‌లో బాలయ్యగారి కష్టం కన్పిస్తుంది.. ఇందులో ఎక్కువ కట్స్‌ని ప్లాన్ చేసుకోలేదు. స్లో మోసన్ షాట్స్‌ను తగ్గించేశాం.. 23 ఫ్రేమ్స్‌లో ఆయన యాక్షన్ చేస్తే ఎలా ఉంటుందో దాన్నే చేశాం. దర్శకుడు అనిల్‌గారిదే కథ.. పాత్ర రాసుకున్నపుడే ఒక వెపన్ గురించి ఉంది.. తను ఫ్యాక్టరీలో పనిచేస్తారు. దీని కోనసం చాలా అద్భుతమైన సెట్ చేశారు. అక్కడ ఉన్న వాటితోనే ఒక ఆయుధం తయారు చేస్తారు. ఆ ఎపిసోడ్ టెర్రిఫిక్‌గా వచ్చింది. .. ఇందులో ఇంటర్వెల్‌కు ముందు వచ్చే సీక్వెన్సు నెక్స్ట్‌లెవల్‌లో ఉంటుంది. బాలయ్య గారితో గతంలో కొన్ని చిత్రాలను చేశాను. ఆయన బాడీ లాంగ్వేజ్ మీద పట్టు దొరికంది.. ఆయనకు ఎలాంటి యాక్షన్ సీక్వెన్సులు అయితే బావుంటుందో అవగాహన వచ్చింది. ఆయన వేగాన్ని అర్థం చేసుకోగలిగాం.. ఇవన్నీ ఈచిత్రానికి ప్లస్ అయ్యాయి.. నిర్మాతలు మాపై పూర్తి నమ్మకం ఉంచారు. ఎక్కడా రాజీపడలేదు. ప్రతి యాక్షన్‌కు సెట్ వేశాం..ఏడు అద్భుతమైన సెట్స్ ఉనానవయి..ఇందులోదాదాపు 8 యాక్షన్ సీక్వెన్సులు ఉంటాయి. అన్నీ అద్భుతంగా వచ్చాయి.. నిర్మాతలు కావాల్సింది సమకూర్చారు. సినిమాను చాలా గ్రాండ్‌గా నిర్మించారు.. కొత్తగా చేస్తున్న చిత్రాల విషయానికొస్తే.. నా సామిరంగా., గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి, అలాగే గోపీచంద్ గారు హర్ష గారి సినిమా చేస్తున్నా.

# రాళ్ల భూమిలో రతనాలు పండిస్తూ..

ఆసక్తిని జోడించారు. చెమట చిందించారు.. టెక్నాలజీని అంది పుచ్చుకొన్నారు.. వ్యవసాయ శాస్త్రవేత్తలు అబ్బురపడేలా.. మార్కెటింగ్ నిపుణులు ముక్కున వేలేసుకునేలా.. రాళ్ల భూమిలో రతనాలు పండిస్తున్నారీ మహిళా రైతులు. ఇప్పుడు వాళ్ల క్షేత్రాలు వ్యవసాయ శాస్త్రవేత్తలకు, విద్యార్థులకు సందర్శన స్థలాలుగా



మారిపోయాయి.

**దానిమ్మసాగుతో అద్భుతాలు...** ఉన్నత చదువులు చదివారు. మంచి ఉద్యోగాలు సాధించారు. అయినా నేలమ్మకు దూరం అయ్యామని అసంతృప్తి. ఉద్యోగాలు వదిలేసి దానిమ్మ సాగు మొదలు పెట్టారు. నాలుగేళ్లలోనే రూ. కోట్ల సంపదని సృష్టించారు. వారే ప్రకాశం జిల్లాకు చెందిన అక్కాచెల్లెళ్లు రామరాజు లక్ష్మీసుజాత, బద్దులూరి విజయలక్ష్మి. వ్యవసాయం పట్ల వాళ్ల నాన్నకు ఉన్న మక్కువే వీరికీ అబ్బింది. పెద్దమ్మాయి లక్ష్మీ సుజాత ఐదేళ్లక్రితం తాళ్లూరు మండలంలో 25 ఎకరాలు కొన్నారు. మహారాష్ట్ర నుంచి భగవాన్ రకం దానిమ్మ మొక్కలు తెచ్చి నాటారు. చెల్లెలు విజయలక్ష్మినీ భాగస్వామురాలిని చేశారు. ఇద్దరూ రేయింబవళ్లూ శ్రమపడ్డారు. ఆ కష్టం ఫలించి తొలుత 20 టన్నుల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది 120 నుంచి 150 టన్నుల వరకు దిగుబడి వస్తుందట. వీటితో కోటిన్నర వరకూ వ్యాపారం జరుగుతుందని అంటున్నారు. చెన్నై, హైదరాబాదులకు వీటిని ఎగుమతి చేస్తున్నారు. 30 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్నారు. 'ప్యాసెంట్ ఆగ్రో' సంస్థను ప్రారంభించి ఇతర రైతులకు దానిమ్మ సాగులో మెలకువలు అందిస్తున్నాం. త్వరలో కావ్య ఆగ్రో పేరుతో దానిమ్మ స్నాక్‌ప్యాక్, జ్యూస్, జామ్ లాంటి ఉత్పత్తులను తీసుకురానున్నాం' అంటున్నారీ సోదరీమణులు.



**500 ఎకరాల్లో సాగు....** చిన్నప్పుడు నాన్నతో పాటు పొలానికి వెళ్లిన అనుభవం ఆమెను పెద్దయ్యాక సాగు వైపు మళ్లేలా చేసింది. వరంగల్ జిల్లాకు చెందిన సీతామహాలక్ష్మి వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామ పరిధిలో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. భర్త సత్యనారాయణ పోలీస్ శాఖలో చేసేవారు. రెండేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందారు. భర్త ఉన్నప్పుడు ఆయన ప్రోత్సాహంతో సొంత భూమితో పాటు కొంత కౌలు తీసుకుని మొత్తం 500 ఎకరాల్లో సాగు చేసి 2000 మందికి ఉపాధి కల్పించారు. ప్రభుత్వం నుంచి ఉత్తమ రైతు అవార్డునూ అందుకున్నారు. ప్రస్తుతం 60 ఎకరాల్లో వ్యవసాయం చేస్తూ సువారు 150 మందికి ఉపాధి కల్పిస్తున్నారు వరి, పత్తి, వేరుసెనగ, కూరగాయలు, మునగ, మామిడి తోటలు లాంటివి పండిస్తున్నారు. కొవిడ్ సమయంలో అనాథలు, శరణార్థులకు అన్నదానం చేసేవారు. స్థానికంగా ఉచిత వైద్య సేవలూ అందిస్తు న్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహా మరెన్నో సంస్థల నుంచి పురస్కారాలనీ అందుకున్నారు. సీతమహాలక్ష్మి ఇద్దరు కుమారులూ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. 'అమ్మా నాన్న' సేవా సొసైటీ ప్రారంభించి వృద్ధులు, అనాథల కోసం సేవా కార్యక్రమాలూ చేపడుతున్నారు.

**సొంతగా నేర్చుకుని ..** సుజాత భర్త కోటేశ్వరరావు మెరైన్ ఇంజనీర్‌గా తమిళనాడులో పనిచేయడంతో ఆమె కుటుం బంతో చెన్నైలో నివాసముండే వారు. అక్కడ అన్నీబాగున్నా భోజనం బాగుండేది కాదు. పంట లోనే ఏదో తేడా ఉందని పించింది. చివరికి ఓ రోజు తానే సొంతంగా ఆహారం పండించాలని ఆలోచన చేశారు. సొంతూరు ఒంబోలుకు మకాం మార్చి.. పాలేకర్ విధానా లను అధ్యయనం చేశారు. బి.ఎ. చదివిన ఆమె పుస్తకాలు, యూట్యూబ్ వీడియోల తో సాగు గురించి తెలుసుకున్నారు. ప్రకాశం జిల్లా కొనమెట్ల మండలం పెదారకట్ల సమీపంలో 35 ఎకరాలు కొని, 15 ఎకరాలు కౌలు తీసుకొని మొత్తం 50 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయానికి శ్రీకారం చుట్టారు. మునగ, సీతాఫలం, బొప్పాయి, ఉసిరి, దానిమ్మ, జామ, నేరేడు వేసి అంతరపంట లుగా నువ్వులు బొబ్బర్లు, మినుము, పెసర సాగు చేశారు. అరికలు, సామలు, జొన్నలు, రాగులు వంటి 15 రకాల పంటలతో నిత్యం ఆదాయం ఉండేలా జాగ్రత్త పడ్డారు. మినీ వాతావరణ కేంద్రా ఏర్పాటు చేసుకుని, రిమోట్ సెన్సింగ్ ద్వారా మొక్క, మట్టి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుంటున్నారు. 'విశ్వమాత ఫామ్స్' పేరుతో వెబ్‌సైట్‌నూ వాట్సప్ గ్రూప్‌నీ ఏర్పాటు చేసుకున్నారు. వీటి ద్వారా నాణ్యమైన పసుపు, కారం, పప్పులు, చిరుధాన్యాలు, నూనెలు, పచ్చళ్లు వంటివి విక్రయిస్తున్నారు సుజాత. గత ఏడాది కేవలం చిరుధాన్యాలు, అంతరపంటల ద్వారా ఆమెకు వచ్చిన ఆదా యమే రూ. 23 లక్షలు!





**పరుగు మందులేని పంటతో...** హైమావతి భర్త బోసుతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక లో మొదట్లో రసాయన ఎరువులతోనే పంటలు పండించే వారు. వయసు కారణంగా వ్యవసాయాన్ని వదిలేద్దా మను కున్న తరుణంలో.. పూర్వీకుల మాదిరిగా రసాయ నాలు వాడకుండా, సహజ పద్ధతుల్లో నూనెగింజలు, పప్పు ధాన్యాలు, వరి పండించాలనే ఆలోచన చేశారు. అమెరికాలో ఉంటున్న కుమారుడు కిలారు రాజశేఖర్ కూడా ప్రోత్సహించ డంతో మంగళగూడెంలో 50 ఎకరాలు కొనుగోలు చేశారు. పినపాక నుంచి ఖమ్మం వచ్చి రాళ్లూరప్పలు, పెద్దపెద్ద చెట్లతో ఉన్న భూమిని సేంద్రియ పద్ధతిలో సాగు చేశారు. అందులో పెసర, మినుములు, కందులు, వేరుసెనగ, వరి వేశారు. పురుగు మందు లేకుండా జామ, ఆపిల్‌బేర్ పండ్లు సాగుచేశారు. ఆధునిక పద్ధతుల గురించి తెలుసుకోవ డానికి యూట్యూబ్ ని చక్కగా వినియెగించుకున్నారు హైమ. మెదక్, గుంటూరు, వైరాకృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల సూచ నలూ పాటించారు. మహారాష్ట్ర నుంచి సూపర్‌గోల్డ్ సీతాఫలం, బంగ్లాదేశ్ నుంచి కశ్మీర్ రెడ్‌యాపిల్ బేర్, గుంటూరు పెద్దలంక నుంచి అలహాబాద్ సఫేదా, తైవాన్ జామ(పింక్) పండ్ల మొక్కలు, ఆరు రకాల్లో మామిడి మొక్కలు తెచ్చి సాగు చేస్తున్నారు. 300 మేకలు, గొర్రెలను, ఆవులను ❑

# జుట్టు శుభ్రత కోసం..



షాంపూతో తలస్నానం చేసేసి, కండిషనర్ పెట్టేస్తే.. హమ్మయ్య..జుట్టు శుభ్రపడిపోయిందని భావిస్తుంటారు చాలామంది. కానీ వాటివల్ల ఉపయోగమేమీ ఉండదని నిపుణులు చెబుతున్నారు. మరెలా? ఏం చేయాలంటారు? అనేగా.. అయితే ఇవిగో మీ కోసమే ఈ చిట్కాలు...

**చుండ్రు మాయం...** గుడ్డులోని పచ్చసొనకు కొద్దిగా కొబ్బరి పాలు, విటమిన్ 'ఇ' నూనెను కలిపి తలంతా పట్టించండి. అలా గంటసేపు ఉంచుకుని, ఆరాక తలస్నానం చేయాలి. ఈ మిశ్రమం తలలోని చుండ్రును పోగొడుతుంది.

**జుటు రాలదు...** రెండు పెద్ద చెంచాల సెనగపిండిలో తేనె, తగినంత నీరు కలిపి.. మరీ చిక్కగా లేదా పల్చగా కాకుండా మధ్యస్థంగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకు పూర్తిగా పట్టించాలి. అరగంట తర్వాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేస్తే జుట్టు పట్టుకుచ్చులాగా మెరవడమే కాదు. పెరుగుతుంది. రాలదుకూడా.

**పెరుగుదల మొదలిలా....**

జుట్టు పోషణకు అరటి పండు చక్కటి పరిష్కారం. ఈ పండు గుజ్జుకు కొద్దిగా కొబ్బరి నూనె లేదా ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించాలి. దీన్ని 45 నిమిషాల వరకు ఉంచి, తలస్నానం చేయాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే చిట్లిన వెంట్రుకలు తిరిగి 'మామూలు స్థితిలోకి వస్తాయి. జుట్టు కూడా పెరుగుతుంది. ❑

# స్టఫ్‌డ్ గులాబ్ జామ్



**కావల్సి నవి :** బ్రెడ్ స్లైసులు - ఆరు, కోవా - మూడు టేబుల్ స్పూన్లు, అన్ని రకాల డ్రైఫ్రూట్స్ పలుకులు రెండు టేబుల్ స్పూన్లు, చక్కెర- టేబుల్ స్పూను, యాలకుల పొడి - పావుచెంచా, నెయ్యి - వేయించడానికి సరిపడా,

**పాకం కోసం :** చక్కెర - కప్పు నీళ్లు - అరకప్పు.

**తయారీ విధానం :** ముందుగా చక్కెర పాకం చేసి పెట్టుకోవాలి. ఇందుకోసం ఓ గిన్నెలో నీళ్లు, చక్కెర తీసుకుని పొయ్యిమీద పెట్టాలి. తీగపాకం వచ్చాక పోయిమీద నుంచి దింపేయాలి. ఇప్పుడు బ్రెడ్ స్లైసుల అంచుల్ని తీసేసి ఒక్కోదానిపై కొద్ది నీళ్లు చల్లి అప్పడాల కర్రత వత్తినట్లు చేసి ఓ పక్కన పెట్టుకోవాలి. మరో గిన్నెలో కోవా, డ్రైఫ్రైట్స్ పలుకులు, చక్కెర, యాలకులపొడి తీసుకుని చెంచా నీళ్ల చల్లి పిండిలా కలిపి చిన్నచిన్న ఉండల్లా చేసుకోవాలి. ఒక ఉండను తీసుకుని బ్రెడ్‌స్లైసు మధ్యలో ఉంచి అంచుల్ని మూసేయాలి. ఆ తరవాత ఉండ వచ్చేలా చేత్తో గట్టిగా నొక్కినట్లు చేసుకోవాలి. అప్పుడే డ్రైఫ్రూట్స్ మిశ్రమం ఇవతలకు రాకుండా ఉంటుంది ఇలా మిగిన స్లైసుల్నీ ఇలానే చేసుకోవాలి. ఇప్పుడు బాణలిలో నెయ్యి వేడిచేసి ఒక్కో ఉండను వేయించి తీసుకోవాలి. కొద్దిగా వేడి చల్లారాక చక్కె పాకంలో వేసి ఐదు నిమిషాలయ్యాక తీసేయాలి. నోట్లో వేసుకోగానే కరిగిపోయే స్టఫ్‌డ్ గులాబ్‌జామ్‌లు సిద్ధం.❑

**చెలి చిట్కా**

క్యాబేజీ ఉడికేట ప్పుడు వచ్చే వాసననచ్చక పోతే, దానిలో చిన్న అల్లం ముక్క వేస్తే సరి. ❑



# అందమైన వెలుగుల కుండీలు





మొక్కలు ప్రతి ఇంటిలోనూ అలంకరణలో భాగమవుతున్నాయి. దీనికి మరింత అందం ఎందుకు పెంచకూడదు? ఇదే ఆలోచన వచ్చినట్టుంది తయారీదారులకు! కుండీలకు లైట్లను జత చేశారు. మొక్కలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అమరుస్తున్నారు! సోలార్‌ని కొన్నయితే.. బ్యాటరీతో నడిచేవి కొన్ని. రాత్రియ్యేసరికి గార్డెన్, వసారా వెలుగులతో నిండి, ఆ ప్రాంతాన్ని మరింత అందంగా మార్చేస్తాయి. భిన్న ఆకారాలు, రంగుల వెలుగుల్లో దొరుకుతున్నాయి. నచ్చినవి ఎందుకోవడమే తరువాయి.













# పరీక్షలు చేయించుకుని మందులు వాడండి !



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** ఉదయం నిద్రలేవగానే నాకు తలనొప్పి ప్రారంభం అవుతుంది. వికారంగా ఉండటంతో పాటు వాంతికి వచ్చేలా అనిపిస్తుంది. నీరసం, నిస్సత్తువ ఆవహిస్తుంది. పలువురు స్నేహితుల సలహాలు తీసుకుని, వారు చెప్పిన చిట్కాలు పాటించాను అయినా ఎలాంటి మార్పురాలేదు. కొందరు నిద్రలేవగానే గోరువెచ్చటి నీటిలో తేనె, నిమ్మ రసం కలుపుకుని తాగమన్నారు. అది తాగిన తరువాత కొద్దిసేపు తగ్గినట్టు అనిపించినా షరా మామూలుగానే ఉంటుంది. సహజంగా గర్భం దాల్చిన రోజుల్లో ఇలాంటి లక్షణాలు కనిపిస్తాయి. నాకు ఇప్పుడు 45 ఏళ్లు. ఐదేళ్ళ క్రితమే గర్భసంచి తీసేశారు. కాబట్టి అలాంటి సమస్య లేదు. కొంతమంది రోజు ఉదయమే వాకింగ్ చేస్తే తగ్గి పోతుందని చెప్పారు. నాకు ఉదయం లేచి ఇంటి పనులు చేయడానికే సమయం సరిపోదు. భర్తను ఆఫీసుకు, ఇద్దరు పిల్లలను కాలేజికి పంపేవరకు తీరికే ఉండదు. సాయంత్రం వాకింగ్ వెళ్లాలన్నా వీలుపడటం లేదు. ఇటీవల ఒక వాస్తు నిపుణుని తీసుకొచ్చి చూపించాము. నైరుతిలో దోషం ఉందని చెప్పారు. ఇది అద్దె ఇల్లు కాబట్టి మరొక ఇంటిలోకి మారమని చెప్పారు. వాస్తు ఎలా ఉన్నా మా ఇంటికి గాలి, వెలుతురు సక్రమంగా రాదు. వంటగదిలో వెలువడే వాయువులు కూడ బయటికి పోయే అవకాశం లేదు ఈ మధ్యనే ఎగ్జార్ట్స్ ఫ్యాన్ బిగించాము. ఇదిలా ఉండగా మాకు కొన్ని ఇంటి సమస్యలు ఉన్నాయి. మా అత్తమామ సహకరించరు. కొద్ది ఆర్థిక ఇబ్బందులు కూడా ఉన్నాయి. మా వారు ఏదీ పట్టించుకోరు దీనివల్ల మనసుకు కొద్ది కష్టంగా ఉంటుంది. ఇటీవల ఒక డాక్టరును కలిస్తే ఒత్తిడి తగ్గించుకోమని సలహాఇచ్చారు. తలనొప్పి ఎక్కువగా ఉంటే వేసుకోవడానికి మాత్రలు ఇచ్చారు. అలాగే మల్టీవిటమిన్ మాత్రలు రోజు వేసుకోనున్నారు. పది రోజుల నుంచి మాత్రలు వాడుతున్నా ప్రయోజనం కనిపించడం లేదు. తలనొప్పికి మాత్రమే వేసుకుంటే ఆ పూట తగ్గుతుంది. మళ్లీ సాయంత్రం వస్తున్నది. హోమియో మందులు వేసుకుంటే మంచిదని నా స్నేహితురాలు ఒకామె చెప్పింది. అయితే అవి దీర్ఘకాలం వాడవలసి ఉంటుందని అంటున్నారు కొందరు. ఆయుర్వేధ వైద్యం మంచిదని సలహా ఇస్తున్నారు. రోజు యోగ ప్రాణాయామాలు చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని కొందరు చెప్పారు. అసలు నా సమస్య ఏమిటి సరైన పరిష్కారమార్గం ఏది అన్నది అర్థం కావడం లేదు. వ్యాధి వచ్చినవారు వెర్రివారు ఒకటే అన్నట్టు ఉంది నా పరిస్థితి. ఈ దశలో నాకు సరైన పరిష్కార మార్గం చెప్పండి. - ఒక సోదరి, కావలి



**జవాబు :** అమ్మా మీ సమస్య అర్థం అయ్యింది. సహజంగా మీరు చెప్పే లక్షణాలు గర్భం దాల్చిన కొత్తలో కనిపిస్తాయి. దీనినే వికారం అంటుంటారు. ఇది తగ్గడానికి పుల్లని పండ్లు తినమంటుంటారు. అలాగే తినాలి అనిపిస్తుంటుంది. పాతకాలం సినిమాలలో గర్భం దాల్చింది అని చెప్పడానికి వాంతులు అయినట్టు చూపేవారు. పుల్లమామిడి కాయ తింటున్నట్టు చూపించేవారు. ఒక్కోసారి వ్యంగ్యం పండించడానికి వాంతులను చూపించి అవి గర్భం దాల్చిన వాంతులుకావు అజీర్తి వాంతులు లేదా మరో రకం అంటూ ఉంటారు. ఇవి పైకి నటనలా కనిపించినప్పటికి అందులో కొంత శాస్త్రీయత కూడా ఉంది. గర్భం దాల్చిన సమయంలో హార్మోన్లలో మార్పులు వస్తాయి. బరువు, బిపిలో తేడాలు వస్తాయి. శరీరంలో చక్కెర స్థాయి హెచ్చుతగ్గులు ఏర్పడుతాయి. భయం, ఆందోళన, ఒత్తిడి తలెత్తుతుంది. నీరసం అలసట ఆవహిస్తాయి. దీనివల్ల తలనొప్పి, వికారం వాంతులు, అలసట, నీరసం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. గర్భం దాల్చక పోయినా హార్మోన్లలో మార్పులు లేదా అసమతుల్యత ఏర్పడే స్థితి వస్తుంది. మీరు గర్భసంచి తొలగించుకున్నా అని చెప్పారు. దీనివల్ల కూడ హార్మోన్ల అసమతుల్యత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి. తరువాత, రక్తపోటు మధుమేహం, లివర్ సమస్యలు, అజీర్తి, ఆహారలోపం లాంటి పలు సమస్యలవల్ల మీరు చెప్పిన కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అలాగే భయం, ఆందోళన, మానసిక ఒత్తిడి, దిగులువల్ల కూడ కొన్ని లక్షణాలు తలెత్తుతాయి. అలాగే శరీరంలో విటమిన్లు, ఐరన్, కాల్షియం, ఇతర మినరల్స్ తగ్గడం వల్ల కూడా శారీరక సమస్యలు, ఉత్పన్నమయే అవకాశాలు ఉన్నాయి. ఇంటివాస్తు దోషం వల్ల సమస్యలు వస్తాయని చెప్పడం అశాస్త్రీయం అయినప్పటికి గాలి, వెలుతురు లేని ఇంటిలో కాలుష్యం పెరుగుతుంది. కాబట్టి మీ సమస్యలు పలు అంశాలు కారణంకావచ్చు. కాబట్టి వెంటనే మీరు డాక్టరును కలిసి అన్ని పరీక్షలు చేసుకుని తగిన చికిత్స ప్రారంభించండి. వీలైనంతవరకు ఇంటిలోకి గాలి. వెలుతురు వచ్చేలా, కిటికీలు, తలుపులు తెరచి పెట్టండి. వాకింగ్ వెళ్లే అవకాశం లేకుంటే ఉదయం లేదా సాయంత్రం వీలును బట్టి యోగ, ప్రాణాయామాలు చేయండి. సమతుల ఆహారం తీసుకోవడం చాల అవసరం. అవసరం విషయాలు పట్టించుకోవడం మానేయండి. లేదా వాటికి పరిష్కార మార్గాలు ఆలోచిం చండి. నిద్రలేమి లేకుండా జాగ్రత్తపడటం చాలమంచిది. వీలైతే వారంలో ఒకటి, రెండు సార్లు అయినా బయటకు వెళ్లి సరదాగా గడపడానికి ప్రయత్నం చేయండి. చక్కని చికిత్స అన్ని వైద్య విధానాలోను ఉంటుంది. కాబట్టి పరీక్షలు చేసుకుని సమస్య నిర్ధారించుకుని వైద్యం తీసుకోండి. ❑

వ్యధ

# సాయి సర్వాంతర్యామి

**సాయిబాబా బోధనా** పద్ధతే వేరుగా ఉంటుంది. ఒక్కొక్క భక్తునిది లేదా సందర్శకునిది ఒకొక్క మనస్తత్వం. సాయిని దర్శించే ఆ భక్తులు, సందర్శకులు వివిధ కోరికలతో వస్తుంటారు. సాయివారికి మేలు చేసి పంపేవారు. విషయం ఏమిటంటే ఆ భక్తుల పుర్వాపరాలు సాయి అడగరు. అంటే రోగం తెలుసుకోకుండానే వైద్యం చేసినట్లు. ఆయా సందర్భాలలో సాయి మాటలు వేరుగా ఉంటాయి. గుప్తే అనే ఒక వ్యక్తి జనవరి 14న 1912లో షిరిడీకి వచ్చాడు. సాయిని దర్శించటా నికి. ఏదైనా కోరిక ఉన్నదో లేదో తెలియదు. జనవరి 15న సాయి బాబా ద్వారాకామాయిలో ఒక పెద్ద కథను చెప్పారు. అందులో అనేక సంఘటనలు ఉన్నాయి. తలా తోక తెలియలేదు. అక్కడే ఉన్న కలెక్టరుకు, తరువాత తెలిసింది. అవన్నీ గుప్తే జీవితంలో జరిగిన సంఘటనలే అని. యం.జి. ప్రధాన్ బొంబాయి నివాసి. ఆయన మొదటి సారిగా షిరిడీ వచ్చి సాయిని దర్శించుకుని ద్వారకామాయిలో కూర్చున్నాడు. అతని తోటలో పండిన రామా ఫలాలు, సీతా ఫలాలను సాయికి సమర్పించాడు. సాయి 'ఎవరీ తెలివి తక్కువ వాడు? కొడుకు పోయినందుకు బాధపడుతున్నాడు? చనిపోవటమంటే భూమిలో కలసి





పోవటమే కదా! శరీరము ఎప్పటికైనా మట్టిలో కలిసిపోవలసిందే! దానికి దుఃఖించటమెందుకు?' అన్నారు. సాయి అక్కడున్న భక్తులతో ప్రధాన్ తోటలో ఏ ప్రదేశంలో ఎన్ని సీతాఫలం, రామాఫలం చెట్లు ఉన్నాయి, ఆతని కుమారుని మరణం, ఆతని దుఃఖం గురించి చెప్పాడు. ఇన్ని వివరాలు తెలియ చెప్పటానికి సాయి బొంబాయి వెళ్లలేదు. లేదా ఆ వివరాలన్నీ ప్రధాన్ సాయికి చెప్పలేదు. అసలు మొదట సారిగా షిరిడీకి వచ్చిన ప్రధాన్ నోరే తెరవలేదు. ఇవన్నీ సాయికి ఎలా తెలిసాయి? ఇదీ సాయి బోధనా పద్ధతి. కథలన్నీ కంచికి చేరతాయి. ప్రతి సందర్శకుని విషయాలన్నీ సాయికి తెలుస్తాయి. ఎందుకంటే సాయి సర్వాంతర్యామి. వివరించి గాథలను, బాధలను సాయికి చెప్పనక్కరలేదు. అంటే, సాయి మనలను చూస్తూనే ఉన్నాడు, చూస్తూనే ఉంటాడు అది తెలుసుకోవాలి అందరూ..

- యం.పి.సాయినాథ్

ఆధ్యాత్మికం

# రోహిత్ సెన్సేషనల్ సెంచరీ




## టీం ఇండియా వరుసగా రెండోవిజయం

### అఫ్ఘానిస్థాన్‌పై 8వికెట్ల తేడాతో గెలుపు

ఢిల్లీ: వన్డేవరల్డ్‌కప్‌లో టీమ్‌ఇండియా వరుసగా రెండో మ్యాచ్‌లో విజయం సాధించింది. బుధవారం ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో 15ఓవర్లు మిగిలి ఉండగానే 8వికెట్ల తేడాతో గెలుపొందింది. 273 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారతజట్టు ..35ఓవర్లలోనే 2వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ రోహిత్ శర్మ (84బంతుల్లో 131 రన్స్) అద్భుతమైన సెంచరీ నమోదు చేసి సచిన్‌రికార్డు బ్రేక్ చేశాడు. ఇషాన్ కిషన్ 47బంతుల్లో 47పరుగులు చేసి హాఫ్ సెంచరీ చేరువగా వచ్చిఔట్ అయ్యాడు. ఆతర్వాత క్రీజ్‌లోకి వచ్చిన కోహ్లీ (55),శ్రేయస్సు అయ్యర్ (25), కూడా స్కోర్ బోర్డును పరిగెత్తించారు. అఫ్గాన్ బౌలర్లలో రషీద్‌ఖాన్ వికెట్లు తీశాడు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ఆఫ్గానిస్తాన్ నిర్ణీత 50ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 272 చేసింది. రెహ్మనుల్లా గుర్బాజ్ (21), ఇబ్రహీం జాద్రాన్ (22), రహమత్ షా (16), తక్కువ స్కోర్‌కే పెవిలియన్ చేరినా ..కెప్టెన్ హస్మతుల్లా షాహిదీ (80: 80బంతుల్లో 8ఫోర్లు ,1సిక్స్ ), మిడిల్ అర్డర్ బ్యాటర్ అజ్మతుల్లా ఓమర్జాయ్ (62: 69బంతుల్లో 2ఫోర్లు ,4సిక్స్‌లు )కీలక ఇన్నింగ్స్ ఆడి స్కోరుబోర్డునుపరిగెత్తించారు. వీరిద్దరు కలిసి నాలుగో వికెట్‌కు 121 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. మహ్మద్ నబీ (19), రషీద్‌ఖాన్ (16), ముజీబుర్ రెహ్మాన్ (10), నవీనుల్ హక్ (9), పరుగుల చేశారు. భారత్ బౌలర్లలో బుమ్రా 4వికెట్లు పడగొట్టగా ..హార్థిక్ పాండ్యా 2, శార్దూల్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్‌తలో వికెట్ దక్కించుకున్నారు.

**14న పాకిస్థాన్‌తో మ్యాచ్ ..**

కాగా వరల్డ్‌కప్‌లో తన తొలి మ్యాచ్‌ను అసీస్‌తో ఆడిన భారత్ ఆమ్యాచ్‌లో గెలిచిన సంగతి తెలిసిందే. ఆఫ్గాన్‌తోమ్యాచ్ తర్వాత భారత్ పాకిస్తాన్‌తో తలపడనుంది. ఈనెల 14న అహ్మదాబాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఈరసవత్తర పోరుకు వేదిక కానుంది.






## క్రీడాకుసుమాలు జ్యోతిరేఖ, కోనేరు హాంపికి

# ఘనస్వాగతం

**గన్నవరం:** ఆసియా క్రీడల్లో బంగారు పతకాలు సాధించచిన జ్యోతిసురేఖ, స్వదేశానికి చేరుకున్నారు. కోనేరు హంపితో కలిసి బుధవారం గన్నవరం విమానాశ్రయానికి ఆమె చేరుకున్నారు. ఈసందర్భంగా వారికి అభిమానులు వారికి ఘన స్వాగతం పలికారు. చైనాలోని హౌంగ్‌జౌలో జరిగిని ఆసియా క్రీడల్లో అర్చరీలో ఒకేసారి మూడు స్వర్ణాలు సాధించడం గర్వంగా ఉందని జ్యోతిసురేఖ తెలిపారు. చెస్‌లో రజతం సాధించడం ఆనందంగా ఉందని కోనేరు హంపి పేర్కొన్నారు. ఆసియా క్రీడలు రెగ్యూలర్‌గా జరిగేవి కావని ..2006,2010 తర్వాత ఈఏడాదే జరిగాయని వెల్లడించారు.



# బాడ్మింటన్ ప్రోస్ మెంటర్‌గా సైనా నెహ్వాల్




**హైదరాబాద్:** దక్షిణభారత దేశంలో ప్రీమియర్ బాడ్మింటన్ కోచింగ్ అకాడమీ ,బ్యాడ్మింటన్ ప్రోస్ ఇప్పుడు బ్యాడ్మింటన్ లెజెండ్ సైనా నెహ్వాల్‌ను మెంటర్‌గా ఎంచుకున్నట్లు వెల్లడిచింది. ఈమేరరకు బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో అకాడమీ సిఈఓ థామస్ కప్పర్, ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ విజయ్‌లాన్సీతోపాటు అర్జున అవార్డు గ్రహీత ఒలింపియన్ అనూప్ శ్రీధర్‌తో కలిసి ప్రకటించారు.
ఈ సందర్భంగా సైనా నెహ్వాల్ మాట్లాడుతూ నాకు చాలా అందించిన బ్యాడ్మిటన్ క్రీడకు తిరిగి ఇవ్వాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాని బ్యాడ్మింటన్ పట్ల లోతైన అవగాహాన ,ఒకే తరహా అభిరుచులు కలిగిన ,అత్యున్నత వృత్తిపరమైన ప్రమాణాలు నిలబెట్టడానికి కట్టుబడిన వ్యక్తులతో పనిచేయాలని కోరుకున్నాని ఆవకావశం తనుకు ఇప్పుడు లభించిందన్నారు. కాగా మెంటర్‌గా సైనా వర్ధమాన బ్యాడ్మింటన్ క్రీడాకారుల ప్రతిభను పెంపొందించడానికి, వారి శ్రేష్టతవైపు నడిపించడానికి తమ విజ్ఞానం, నైపుణ్యం, అనుభవం అదించనున్నారు. ఈఅకాడమీలు దక్షిణ భారతదేశంలో హైదరాబాద్,బెంగళూరుతోపాటు ముంబై వంటి ప్రముఖ ప్రదేశాల్లో ఉన్నాయి.

# వాణిజ్యం

# స్విస్ బ్యాంకుల నుంచి భారత్‌కు కొత్త లిస్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** గతంలో స్విస్ బ్యాంకులు పన్ను ఎగవేతదారులకు స్వర్గధామంగా ఉండేవి. పలువురు బడా రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు తమ సంపదను అక్కడికి తరలించి పన్నుపోటు నుంచి తప్పించుకునే వారు. అయితే వారి అకౌంట్స్ వివరాలను ఇండియాతో పంచుకోవడానికి స్విట్జర్లాండ్ ప్రభుత్వం అంగీకరించడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తాజాగా కొత్త లిస్ట్ భారత్ చేతికి వచ్చింది. స్విస్ బ్యాంకుల్లో నగదు దాచుకున్న భారతీయుల ఖాతా వివరాల కొత్త లిస్ట్ అందినట్లు కేంద్రం తెలిపింది. అయితే దీనిపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) చైర్మన్ నితిన్ గుప్తా స్పందించారు. ఆ వివరాలను ఆదాయపు పన్ను శాఖ విశ్లేషిస్తున్నట్లు చెప్పారు. ఏవైనా ఎగవేత, నల్లధనంకు సంబంధించిన మూలాలు దొరికితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అధికారులు తెర




‘వార్షిక ఆటోమేటిక్ ఇన్ఫర్మేషన్ ఎక్స్ఛేంజీలో భాగంగా స్విస్ బ్యాంకులోని భారతీయ పౌరుల, సంస్థల బ్యాంకు ఖాతాల సమాచారం అందింది. స్విట్జర్లాండ్ దాదాపు 36 లక్షల ఆర్థిక ఖాతాల వివరాలను 104 దేశాలతో పంచుకుంది’ అని నితిన్ గుప్తా తెలిపారు. తొలిసారిగా 2019లో భారత్‌తో ఈ సమాచార మార్పిడి జరిగ్గా ఇది ఐదోసారి. ‘నేను రెండేళ్లకు పైగా స్విస్ రాయబారిగా ఉన్నాను. నల్లధనం గురించి దాదాపు ఎటువంటి సమాచారం వినలేదు. స్విట్జర్లాండ్, భారత్ మధ్య బ్యాంకింగ్ సమాచార మార్పిడి గురించి 2018లో ద్వైపాక్షిక ఒప్పందం కుదిరింది. తద్వారా నల్లధనం సమస్య పరిష్కరించబడింది’ అనిస్విస్‌రాయబారి తెలిపారు.

# పారిశ్రామిక రుణాల్లో మందగమనం

**ముంబై, అక్టోబరు 11:** బ్యాంకులు ఎక్కువగా కార్పొరేట్ రుణాల ద్వారానే అధికంగా లాభాలు సంపాదిస్తుంటాయి. అయితే గత కొంతకాలంగా బ్యాంకు రుణాల సరళి మారుతోంది. కొన్నేళ్ల నుంచి ఇండస్ట్రీయల్ రంగానికి అధికంగా రుణాలు ఇస్తున్న బ్యాంకులు, ప్రసుత్తం వాటి వాటా తగ్గిస్తున్నాయి. అందుకు బదులుగా వ్యక్తిగత రుణాలు ఇవ్వడంతో మొగ్గుచూపుతున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించింది. అయితే ఆర్‌బిఐ మానిటరీ పాలసీ నివేదిక ప్రకారం, బ్యాంకులు ఇచ్చే మొత్తం రుణాల్లో దాదాపు 32.1శాతం వ్యక్తిగత రుణాలు, సర్వీస్‌సెక్టార్‌కు 28.4 శాతం, ఇండస్ట్రీ రంగానికి 26.2 శాతం, 13.3 శాతం వ్యవసాయ రంగానికి ఇస్తున్నట్లు వెల్లడించింది. హౌసింగ్, వెహికిల్, క్రెడిట్ కార్డు రుణాలు తగ్గిపోయాయి. గత పదేళ్లలో ఇండస్ట్రీ రంగానికి వచ్చే రుణాలు 46శాతం నుంచి 26శాతం మేర క్షీణించాయి. అదే వ్యక్తిగత రుణాలు మాత్రం 18 శాతం నుంచి 32 శాతానికి పెరిగాయి. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు, ఇతర హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీల సంఖ్య పెరగడంతో అవి సర్వీస్ రంగంలో ఉన్న కంపెనీలకు ఎక్కువగా రుణాలు కల్పిస్తున్నాయి. ఇండస్ట్రీయల్ రంగానికి బ్యాంకులు రుణాలు ఇవ్వడం తగ్గించడంతో కార్పొరేట్‌కంపెనీలు ఇతరప్రత్యామ్నాయ మార్గాల వైపు చూస్తున్నాయి. అయితే కంపెనీలు రుణ సమీకరణతో పాటు సంస్థ ఆర్థికవృద్ధిపై దృష్టిసారిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని బ్యాంకింగ్ రంగ నిపుణులు అభిప్రాయపడ్డారు.

## ఆరేళ్ల కనిష్టానికి నిరుద్యోగిత రేటు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** భారత్‌లో జులై 2022 -జూన్ 2023 మధ్యకాలంలో 15యేళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు గల వ్యక్తుల నిరుద్యోగిత రేటు ఆరేళ్ల కనిష్ట స్థాయిలో 3.2 శాతంగా నమోదయ్యింది. నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్ఒ) విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే 2022-23 వార్షిక నివేదిక ఈ విషయాన్ని తెలిపింది. ఎన్ఎస్ఎస్ఒ విడుదల చేసిన ఆరవ సర్వే నివేదిక ఇది. సర్వేకు ముందు 365 రోజుల కాలాన్ని ‘నిరుద్యోగ రేటు’కు ప్రామాణికంగా తీసుకోవడం జరుగుతుందని నివేదిక వివరించింది. నివేదికలో ముఖ్యాంశాలు చూస్తే ఒక్క గ్రామీణ ప్రాంతాన్ని తీసుకుంటే, 2017-18లో 5.3 శాతం ఉన్న నిరుద్యోగితా రేటు 2022-23లో 2.4శాతానికి దిగివచ్చింది. పట్టణ ప్రాంతాల్లో ఈ రేటు 7.7 శాతం నుంచి 5.4 శాతానికి తగ్గింది. పురుషుల విషయంలో ఇదే కాలంలో నిరుద్యోగితా రేటు 6.1 శాతం నుంచి 3.3 శాతానికి దిగివస్తే, మహిళల విషయంలో 5.6 శాతం నుంచి 2.9శాతానికి తగ్గింది.



## లాభాల్లో స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఇజ్రాయెల్ యుద్ధ భయాలనే మంగళవారమే వీడిన సూచీలు బుధవారం ఆ ధోరణిని కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. చివరికి సెన్సెక్స్ 393.69 పాయింట్లు పెరిగి 66,473.05 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 121.50 పాయింట్లు పెరిగి 19,811.35 పాయింట్ల వద్ద నిలిచింది. విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌యుఎల్, నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐటిసి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఎస్‌బిఐ, టిసిఎస్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## వివో మొబైల్స్‌కు ఇడి షాక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** అక్రమాస్తులు, మనీ లాండరింగ్ వంటి తీవ్ర ఆర్థిక నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరి అవలంభిస్తోంది. ముఖ్యంగా చైనాతో ఏర్పడిన ప్రతిష్ఠంభన నేపథ్యంలో చైనా దేశానికి సంబంధం ఉన్న ఏ సంస్థనూ వదలడం లేదు. మనీలాండరింగ్ ఆరోపణలపై చైనాకు చెందిన తయారీదారు వివో మొబైల్స్‌పై విచారణ కొనసాగుతోంది. ఇందులో భాగంగా వివో ఇండియాకు చెందిన నలుగురు ఎగ్జిక్యూటివ్స్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అరెస్టు చేసింది. వారిలో ఒక చైనా సిటిజన్ కూడా ఉన్నారు. లావా ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు హరి ఓం రాయ్ కూడా ఇడి చర్యల్లో భాగంగా అరెస్టు అయ్యారు. అయితే ఆయన ప్రమేయంపై వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. గ్రాండ్ ప్రాస్పెక్ట్ ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్స్ (జిపిఐసిపిఎల్) సహా ఇండియాలోని వివో మొబైల్స్‌కు చెందిన 23 అనుబంధ కంపెనీలపై గతేడాది దాడులు నిర్వహించిన అనంతరం ఇప్పుడు అరెస్టులకు ఈడీ




తీశారు. జిపిఐసిపిఎల్ మోసం మరియు నేరపూరిత కుట్రకు పాల్పడిందని ఆరోపిస్తూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చేసిన ఫిర్యాదు మేరకు గతేడాది ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదైంది. అక్రమంగా చైనాకు నిధులు బదిలీ చేయడమే లక్ష్యంగా పలు కంపెనీలను విలీనం చేశారని ఇడి ఆరోపించింది. వివో మొబైల్స్ అమ్మకాల ఆదాయంలో దాదాపు సగం 1.25 లక్షల కోట్లను చైనాకు తరలించి, ఇండియాలో పన్నులు ఎగవేసినట్లు భావిస్తున్నారు.


## 2050 నాటికి భారత్ వృద్ధి 30 లక్షల కోట్ల డాలర్లు !

**ముంబై, అక్టోబరు 11:** దేశంలో మెరుగైన వినియోగం, ఎగుమతుల ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 30 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు చైర్మన్, మాజీ ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అతాను చక్రవర్తి ఓ ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థ ఈ యేడాది భారత వృద్ధిని దాదాపు 6.3 శాతంగానూ, ద్రవ్యోల్బణం 6 శాతంగా అంచనా వేసిన నేపథ్యంలో నామమాత్రపు జిడిపి 10-12 శాతం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే ధోరణిలో వృద్ధి వేగం కొనసాగితే, 2045-50 నాటికి సుమారు రూ.17.50 లక్షల తలసరి ఆదాయంతో భారత్ 30 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారగలదని బుధవారం జరిగిన కెపిఎంజి కార్యక్రమంలో చక్రవర్తి చెప్పారు. ఇటీవలే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) సంస్థ ప్రపంచ వృద్ధిని 3 శాతానికి తగ్గించినప్పటికీ, భారత జిడిపిని 0.2 శాతం పెంచి 6.3శాతానికి చేర్చింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతికూల పరిణామాలు ఉన్నప్పటికీ దేశీయంగా బలమైన సేవా రంగ కార్యకలాపాలు భారత వృద్ధికి మద్దతిస్తున్నాయని అతాను చక్రవర్తి పేర్కొన్నారు.



## అశోక్ లేలాండ్ నుంచి ‘ఈకామెట్ స్టార్ 1915’ ట్రక్కు

**చెన్నై, అక్టోబరు 11:** ప్రముఖ వాహన తయారీ సంస్థ అశోక్ లేలాండ్ ‘ఇంటర్మీడియేట్ కమర్షియల్ వెహికల్’ విభాగంలో మరో కొత్త ట్రక్కును విడుదల చేసింది. ‘ఈకామెట్ స్టార్ 1915’ పేరిట వస్తున్న ఈ ట్రక్కు ‘గ్రాస్ వెహికల్ వెయిట్’ 18.49 టన్నులు. ఈ సెగ్మెంట్‌లో అత్యుత్తమ పేలోడ్ సామర్థ్యాన్ని అందించే ట్రక్కు ఇదేనని కంపెనీ తెలిపింది. మొత్తం నాలుగు లోడింగ్ కాన్ఫిగరేషన్లలో ఇది అందుబాటులో ఉంది. సుదూర ప్రయాణాలకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్లు కంపెనీ పేర్కొంది. ఈ ట్రక్కు ధరను కంపెనీ ఇంకా వెల్లడించ లేదు. ఈకామెట్ సిరీస్‌లో ఇప్పటికే అశోక్ లేలాండ్ 1615, 1815, 1815ప్లస్ ట్రక్కులను విడుదల చేసింది. తాజాగా విడుదల చేసిన



ఈకామెట్ స్టార్ 1915ను ఇ-కామర్స్, పార్సిల్ డెలివరీ, తాజా ఉత్పత్తుల రవాణా, వాహన విడిభాగాలు, ఎఫ్ఎంసిజి వంటి వస్తువులను సరఫరా చేసేందుకు అనుగుణంగా రూపొందించినట్లు తెలిసింది. 110కెడబ్ల్యూ హెచ్4 ఇంజిన్‌తో దీన్ని తీసుకొస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి సంజీవ్ కుమార్ తెలిపారు. 350 లీటర్లు, 185 లీటర్ల ట్యాంక్ కెపాసిటీతో ఈ ట్రక్కు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. ఇంధన సామర్థ్యం, వేగవంతమైన ‘టర్న్ ఎరౌండ్ టైమ్’, మన్నికైన టైర్లు, నిర్వహణ ఖర్చుల తగ్గింపు విషయంలో ఈ ట్రక్కు పరిశ్రమలోనే అత్యుత్తమైనదన్నారు.

## పిఎల్ఐ స్కీముతో రూ.2,419కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 11:** ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకం కింద టెల్కోలు రూ.2,419 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు కేంద్ర టెలికం శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. తద్వారా 17,753 మందికి ఉపాధి కల్పించినట్లు వివరించారు. ఇది దేశీయ టెలికం పరిశ్రమ చరిత్రలో కీలక మైలురాయిని తెలిపారు. అమెరికాకు చెందిన టెలిట్ సింటెరియోన్ కోసం దేశీయ సంస్థ వివిడిఎన్ 4జి, 5జి కనెక్టివిటీ మాడ్యూల్స్, డేటా కార్డులు తయారు చేయడానికి సంబంధించిన ప్రొడక్షన్ లైన్‌ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ విషయాలు వివరించారు. సంక్లిష్టమైన మెషిన్లను నిర్వహించడంలో అమ్మాయిలకు కూడా శిక్షణ లభిస్తుండడమనేది మేకిన్ ఇండియా లక్ష్య విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పిఎల్ఐ స్కీమ్ కింద ఎంపికైన కంపెనీల్లో వివిడిఎన్ కూడా ఒకటి. 2022 అక్టోబరులో ఈ పథకం కోసం కేంద్రం 42 కంపెనీలను షార్ట్‌లిస్ట్ చేసింది. ఆయా సంస్థలు రూ.4,115 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు, 44 వేల పైచిలుకు ఉద్యోగాలు కల్పించేందుకు ముందుకొచ్చాయి. మేకిన్ ఇండియా నినాదాన్ని విమర్శిస్తున్న వారు టెలికం, ఎలక్ట్రానిక్స్ తయారీలో భారత్ సాధిస్తున్న సామర్థ్యాల గురించి తెలుసుకునేందుకు వివిడిఎన్ ప్లాంట్లను సందర్శించాలంటూ ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్‌కు వైష్ణవ్ పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. నేడు భారత్‌లో తయారు చేస్తున్న టెలికం పరికరాలు అమెరికా, యూరప్, జపాన్ మొదలైన ప్రాంతాలకు ఎగుమతవుతున్నాయన్నారు. అత్యంత నాణ్యమైనవిగా భారతీయ ఉత్పత్తులు ఆయా దేశాల ఆమోదయోగ్యత పొందడం గర్వకారణమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్ తయారీ విషయంలో భారత్‌లో అదనంగా ఎంత విలువ జతవుతున్నది ప్రశ్నార్థకమేనంటూ రాజన్ కొన్నాళ్ల క్రితం సందేహాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో వైష్ణవ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.